# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

బుధవారం, మార్చి 18, 2015

**WEDNESDAY, THE 18th MARCH, 2015**

14వ శాసన సభ 4 వ  సమావేశం, వాల్యూం-7 నంబరు-3

**14TH L.A. IV – SESSION, VOL-7 NO.-3**

శక సంవత్సరం-1936, ఫాల్గుణ -28

**28- Phalguna, 1936 – S.E.**

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | ః | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | ః | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా.వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**
**( నాల్గవ సమావేశము : ఎనిమిదవ రోజు )**

**బుధవారం, మార్చి 18, 2015**
**సభ ఉ.గం.09.00.లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00.) | ..... | 5 |
| 2. | వాయిదా తీర్మానం–తిరస్కృతి<br>(పెట్రోల్, డీజిల్‌పై, నిత్యావసరాలపై వ్యాట్‌పెంపు గురించి) | ..... | 5 |
| 3. | నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు మరియు సమాధానాలు | ..... | 5–44 |
| 4. | సభాపతిచే ప్రకటన | ..... | 44 |
| 5. | సభా సమక్షములో పత్రములు ఉంచుట | ..... | 44 |
| 6. | 344 నిబంధన కింద నదుల అనుసంధానంపై చర్చ కొనసాగింపు | ..... | 44-104 |
| 7. | సభాపతిచే ప్రకటన | ..... | 105 |
| 8. | సభా వాయిదా(మ. గం.2.53కు) | .... | 105 |

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**
**హైదరాబాద్**
**బుధవారం 18వ తేది, మార్చి 2015**

* * *

**(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

* * *

మిస్టర్ స్పీకర్:

ఈనాటి వాయిదా తీర్మానం:

**పెట్రోల్, డీజిల్, నిత్యావసరాలపై వ్యాట్‌పెంపు గురించి శ్రీ బి. రాజేంద్రనాథ్‌రెడ్డి మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.**

**Now we will go to the Question Hour. Question No. 1046 (71)**

( ఈ సందర్భంలో వైఎస్‌ఆర్‌సీపీ సభ్యులు తమతమ స్థానాల నుండి లేచి " బాబు డాబులు సామాన్యులకు బాధలు " " బడ్జెట్ కోతలు సామాన్యులపై మోతలు " అని రాసిఉన్న ప్లకార్డులు ప్రదర్శించారు. )

That's why ఈరోజు బడ్జెట్ పై చర్చ మొదలౌతుంది. I know that it is an important subject. You have an opportunity to focus of that. దాంట్లో మీరు మాట్లాడండి. దయచేసి కూర్చోండి. ప్లీజ్... దయచేసి కూర్చోండి.

(ఈ సందర్భంలో వైఎస్‌ఆర్‌సీపీ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి అడ్డూ అదుపూ లేకుండా ధరలు పెరిగిపోతున్నాయి అధ్యక్షా అన్నారు. )

ప్రశ్నోత్తరాల సమయం పోతుంది దయచేసి కూర్చోండి. బడ్జెట్‌పై చర్చలో మీరూ, మీ లీడర్ మాట్లాడొచ్చు దయచేసి కూర్చోండి, ప్లీజ్ దయచేసి కూర్చోండి. ప్రతిరోజూ టైం వేస్ట్ చేయడం మీకే నష్టం. దయచేసి కూర్చోండి.

(ఈ దశలో వైఎస్‌ఆర్‌సీపీ సభ్యులు తమతమ స్థానాలలో కూర్చున్నారు. )

**MR. SPEAKER: Yes, now Question No. 1046, Minister for Labour and Employment.**

ప్రశ్న నెం.1046 (71) కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ

సర్వశ్రీ / శ్రీమతి

**డా.పెద్దిరెడ్డిగారి రామచంద్రారెడ్డి,**
**ఉప్పులేటి కల్పన,**
**రావు వెంకట సుజయ్ కృష్ణా రంగారావు,**
**కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి,**
**కోన రఘుపతి, ఎమ్మెల్యేలు.**

**గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;**

అ) విద్యుత్తు రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ) అయితే, ఎప్పటిలోగా వారి సర్వీసులను క్రమబద్ధీకరించడమవుతుంది, రాష్ట్రంలోని విద్యుత్ రంగంలో పనిచేస్తున్న జిల్లావారీ కాంట్రాక్టు వర్కర్ల సంఖ్య ఎంత;

ఇ) కార్పొరేషన్ నేరుగా చెల్లిస్తున్న జీతాలు కాకుండా వారికి మూలవేతనాలను చెల్లించడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

**గౌరవ ముఖ్యమంత్రి (శ్రీ నారా చంద్రబాబు నాయుడు) గారి తరఫున కార్మికశాఖా మంత్రి శ్రీ కె.అచ్చెన్నాయుడుః**

అ) విద్యుత్ రంగంలో కాంట్రాక్టు ఉద్యోగులు ఎవరూ పనిచేయడం లేదు.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్ ః రామచంద్రారెడ్డి గారు...

శ్రీ పెద్దిరెడ్డిగారి రామచంద్రారెడ్డి (పుంగనూరు)ః అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్నలపై ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారని అనుకున్నాం. ఆయన చెప్పలేదు. ఈప్రభుత్వం తీరు చూస్తే ఏరు దాటినాక తెప్పను తగలేసిన చందంగా ఉంది. ఎన్నికల ప్రణాళికలో కాంట్రాక్ట్ లేబర్స్‌ను పరిశీలించి తప్పకుండా క్రమబద్ధీకరిస్తామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళిక 30వ పేజీలో IKP, NREGS, RTC, విద్యుత్, వైద్య ఆరోగ్యం మొదలైన ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు outsourcing సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు తీసుకోవలసిన చర్యలను పరిశీలిస్తాం అని చెప్పారు. ఒకప్రక్క క్రమబద్ధీకరించాల్సిన వారు ఉన్నారంటూ ఎన్నికల ప్రణాళికలో చెప్పి, తీరా ఇప్పుడు చూస్తే మాకు కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ లేరు అని చెబుతున్నారు. ఇది చాలా అన్యాయం.

ఎందుకంటే కాంట్రాక్టర్స్‌కు third party - outsourcing కింద చూపించి దాదాపు 18-20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వారిని మీరు కాంట్రాక్టు ఉద్యోగులుగానే పనిచేయమని కోట్లాది రూపాయలు సూపర్‌వైజరీ ఛార్జెస్ కింద కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్నారు. పనిచేస్తున్న వారిని కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌గా అంగీకరించం అంటే ఎంతవరకు సమంజసం? మీరు ఎన్నికల ప్రణాళికలో ఏమి చెప్పారు? ఇప్పుడేమి చెబుతున్నారు? రెండింటికి సంబంధం ఏమన్నా ఉందా ? ఇంత అన్యాయంగా సమాధానం చెప్పడం అనేది చాలా దురదృష్టకరం. నేను ఒకటే అడుగుతున్నాను, మీరు third party contract వ్యవస్థను రద్దుచేసి, సంస్థే నేరుగా కార్మికులకు జీతాలు చెల్లించే విధంగా ప్రతిపాదనలు తీసుకుంటున్నారా లేదా? కాంట్రాక్ట్ వర్కర్స్ రాష్ట్రవ్యాప్తంగా 15రోజులపాటు సమ్మెలు కూడా చేసినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వాటన్నింటిపై స్పందించకుండా అన్నింటికీ లేదు, లేదు అనడం చాలా దురదృష్టకరం. అదేవిధంగా outsourcing ఉద్యోగుల నిమిత్తం Act 1994కు ఏదైనా సవరణలు చేస్తున్నారా? ఇంకా మాదృష్టికి వచ్చిన విషయమేమనగా 15శాతం జీతాలు పెంచుతున్నట్లుగా ప్రభుత్వానికి సిఫార్స్ చేసిన అంశం ఆర్థికశాఖలో పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. ఆ ప్రతిపాదనలు ఏమైనా మంజూరు అవుతున్నాయా లేదా అటువంటి ప్రతిపాదనలు వున్నాయా లేవా తెలపాల్సి ఉంది. మంత్రిగారు ఇలాంటి ప్రతిపాదనలు లేవంటే జవాబు కోరవల్సిన పనికూడా లేదు. ఇంత అన్యాయంగా మాట్లాడం అంటే ఎలా? ఎన్నికల్లో గెలుపొందేందుకు అందరినీ కలుపుకున్నారు. అడిగిన వారిని, అడగని వారందరితోనూ మీరు మాట్లాడుతూ మాకు మద్దతు పలకండి మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మిమ్మల్ని అందరినీ ప్రభుత్వ సర్వీసుల్లోకి తీసుకుంటామని చెప్పారు. ఇప్పుడేమో మాకు ట్రాన్స్‌కోలో గానీ, జన్‌కోలో గానీ కాంట్రాక్ట్ వ్యవస్థ అసలు లేనేలేదని

చెప్పడం చాలా దురదృష్టకరం. సరియైన సమాధానం చెప్పాల్సిందిగా మంత్రిగారిని తమరిద్వారా కోరుతున్నాను.

(ఈ దశలో కార్మికశాఖా మంత్రిగారు తమ స్థానం నుండి లేచి నిలుచున్నారు )

మిస్టర్ స్పీకర్ ః సునీల్‌కుమార్..

శ్రీ పి.సునీల్ కుమార్(గూడూరు)ః అధ్యక్షా ఈరోజు కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ విషయంపై ముఖ్యంగా ఆరోగ్యశాఖలో గత 12సంవత్సరాలుగా Lab Technicians, Health Assistants contract basis లోనే కొనసాగుతున్నారు. ఈరోజు ఆరోగ్యం విషయంలో చూస్తే గిరిజన ప్రాంతంలో గానీ, పట్టణ ప్రాంతంలో కానివ్వండి అన్ని రకాల సర్వీసెస్ అంటే ఏదైతే RN. TPC  మలేరియా, HIV services అన్నింటిలో కూడా కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసును మనం ఉపయోగించుకుంటున్నాం. ఈరోజుకీ వారికి ఉద్యోగ భద్రత లేదు. గత 12సంవత్సరాలుగా వారు పనిచేస్తున్నప్పటికీ ఉద్యోగభద్రత లేని కారణంగా వారు మనస్ఫూర్తిగా పనిచేయడం లేదన్నట్లు కనిపిస్తోంది. కాబట్టి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా Lab Technicians, Health Assistants, ANMs గా ఎవరైతే పనిచేస్తున్నారో వారందరినీ regularize చేయమని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః శ్రీధర్‌రెడ్డి గారు..

శ్రీ కె. శ్రీధర్‌రెడ్డి(నెల్లూరు) ః  అధ్యక్షా, AP. Genco, AP. Transco, AP. Discom ఈ మూడు ప్రభుత్వ రంగ సంస్థల్లో 15వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు దాదాపు 15-20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వీరందరు కూడా lift operatorsగా, watchmenగా, computer operators, driversగా అనేకమంది పనిచేస్తున్నారు. వీరిని క్రమబద్ధీకరించమని అనేక సంవత్సరాలుగా పోరాటాలు సాగుతున్నాయి. ఈ సభలో ఉన్నటువంటి 175మంది శాసనసభ్యులు ఏదో ఒక సందర్భంలో వారి శిబిరాలకు వెళ్లి మేము అధికారంలోకి వచ్చిన వెంటనే, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మిమ్మల్ని క్రమబద్ధీకరిస్తామని చెప్పడం జరిగింది. అంతేకాదు మన పొరుగునున్న తమిళనాడు రాష్ట్రంలో 18వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను విద్యుత్ రంగంలో మూడు దఫాలుగా క్రమబద్ధీకరించారు.  కొన్ని వేలమంది తల్లిదండ్రులు, అత్తమామలు తమ కొడుకో, కోడలో అయిన తమవారు తమ జీవిత కాలంలో పర్మినెంట్ ఉద్యోగులు కాగలరని ఎంతో ఆశగా ఎదురు  చూస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలోని పేజి నెంబరు 30 పేరా నెంబరు 11లో మేము అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్ట్ ఉద్యోగులను తప్పకుండా వారి సమస్యను పరిష్కరిస్తామని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.

అంతేకాదు కాంట్రాక్ట్ ఉద్యోగులకు మధ్యంతర భృతిక్రింద 15శాతం ఏదైతే చెల్లించాల్సి ఉందో అది తప్పకుండా చెల్లిస్తామని 2014డిసెంబర్ 16వ తేదీన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు స్వయంగా జేఏసీకి చెప్పారు. అంతేకాదు జనవరి 5వ తేదీన 2015 రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి, ట్రాన్స్‌కో సీఎండీ ఇద్దరూ కూడా కాంట్రాక్ట్ ఉద్యోగులకు మధ్యంతర భృతి 15శాతం చెల్లించే విధంగా ప్రభుత్వానికి లేఖ రాశామని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో ఈరోజు గౌరవ మంత్రిగారు అసలు రాష్ట్ర విద్యుత్ రంగ సంస్థలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగులు లేరు అని చెప్పడం నిజంగా బాధాకరం. ఈరాష్ట్రంలో ఉండే 15వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల పక్షాన విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు మరియు వారి కుటుంబాల పక్షాన రెండు చేతులు జోడించి ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను, దయచేసి వారి ఆశలమీద నీళ్లు చల్లొద్దు. కోటి ఆశలతో వారందరూ ఎదురుచూస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కంక్లూడ్...

శ్రీ కె.శ్రీధర్‌రెడ్డి(నెల్లూరు-రూరల్)ః కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయడం ప్రభుత్వానికి పెద్ద సమస్య కాదు. మన పొరుగున వున్న తమిళనాడు రాష్ట్రం 18వేలమందిని మూడు దఫాలుగా పర్మినెంట్ చేశారు. దయుంచి తక్షణమే కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః వెంకటరెడ్డి గారు..

శ్రీ జంకె వెంకటరెడ్డి(మార్కాపురం)ః అధ్యక్షా, ఈరోజు ప్రతిఒక్క డిపార్ట్‌మెంట్‌లో ఏరియా ఆసుపత్రులలో గానీ, విద్యుత్ సంస్థల్లో గానీ, ప్రతిచోటా outsourcing పద్ధతిన ఉద్యోగులను పనిలోకి తీసుకుంటున్నారు. వారి కుటుంబాలు కూడా మా అబ్బాయి ఉద్యోగం చేస్తున్నాడు ప్రభుత్వం వారిని పర్మినెంట్ చేస్తుంది, మా కుటుంబాన్ని కాపాడుతుందని అనుకుంటున్నారు. ఎంతోమంది నిరుద్యోగులు కాంట్రాక్ట్ బేసిస్‌పై పనిచేస్తున్నారు. వారందరినీ రెగ్యులర్ చేయాలనీ, వారి కుటుంబాలను ఆదుకోవల్సిందిగా తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మంత్రిగారు..

శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి) ః అధ్యక్షా, విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరణపై గౌరవ సభ్యులు ప్రశ్న వేశారు. విద్యుత్ రంగంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎవరూ లేరని సమాధానం చెప్పాను. అధ్యక్షా ఈ కాంట్రాక్ట్ ఉద్యోగుల విధానం అనేది రెండు పద్ధతుల్లో ఈ రాష్ట్రంలో నడపబడుతోంది. అదేదో

చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా వచ్చి ఈవిధానం పెట్టలేదు. గతంనుండి ఈ రాష్ట్రంలో జరుగుతోంది. మొదటిది గవర్నమెంట్ కాంట్రాక్ట్ వ్యవస్థ కాగా, రెండవది outsourcing వ్యవస్థ ఈరోజు ఎవరైతే విద్యుత్ రంగంలో పనిచేస్తున్నారో వారందరూ కూడా outsourcing వ్యవస్థలో పనిచేస్తున్నారు. outsourcing వ్యవస్థలో పనిచేసేటప్పుడు నియమ నిబంధనలు ఏమీ చూడలేదు.

...

ఒక ఉద్యోగానికి ఏయే అర్హతలు ఉండాలనేది ఎక్కడా పట్టించుకోలేదు. రిజర్వేషన్స్ గురించి కూడా ఎక్కడా పట్టించుకోలేదు. ఇటువంటి విధానంతో కాంట్రాక్ట్ ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు చాలామంది పనిచేస్తున్నారు. ఆ సమాధానమే చెప్పాను. అయితే మేనిఫెస్టో గురించి చెప్పాల్సివస్తే మా కంటే బాగా ఎక్కువగా మేనిఫెస్టోను చదవడం ప్రతిపక్ష సభ్యులకు అలవాటు అయిపోయింది. మీరు మాకు గుర్తు చేయవలసిన అవసరం లేదు. ఎవరైతే కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారో వాళ్లందరినీ రెగ్యులరైజ్ చేస్తామని మొట్టమొదటిసారిగా ఎన్నికల మేనిఫెస్టోలో మేమే పెట్టాము. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే కేబినెట్ సబ్ కమిటీని వేశాము. ఇప్పటికే రెండు, మూడు మీటింగ్స్ కూడా పెట్టడం జరిగింది. కాంట్రాక్టు ఉద్యోగులు ఎంతమంది ఉన్నారు, ఏరకంగా మనం చేయాలనే దాని గురించి అందరితో మాట్లాడుతున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కూడా మీరందరూ చూస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న బడ్జెట్‌లో 96 శాతం జీతాలకు, పెన్షన్లకే ఖర్చు పెడుతున్నాం. అయినా సరే, ఎవరైతే కాంట్రాక్టు ఉద్యోగులు ప్రభుత్వం తరపున నియమించబడ్డారో, వాళ్లందరి గురించీ కేబినెట్ సబ్ కమిటీతో చర్చించి వాళ్లందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వం ఒకవైపు ప్రయత్నం చేస్తుంది.

రెండవదేమంటే, ఉద్యోగులు ఎవరైతే అవుట్‌సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నారో, వాళ్లకి కూడా జీతాలు ప్రభుత్వం నిర్ణయించిన పద్ధతిలో ఇవ్వడంలేదని మా దృష్టికి వచ్చింది. దానిమీద కూడా సీరియస్‌గా ఉండి, జీతాల విషయంలో మినిమమ్ వేజెస్ అందేవిధంగా ఈ ప్రభుత్వం పూర్తి స్థాయిలో వ్యవహరిస్తుందని సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. మీరు ఈ విషయంలో ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఎవరైతే కాంట్రాక్టు ఉద్యోగులున్నారో వారందరికీ కూడా న్యాయబద్ధంగా ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలనే ఆలోచనతో ఉంది. మీద్వారా రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం పాజిటివ్ దృక్పథంతో ఉందని ప్రభుత్వం తరపున తెలియజేస్తున్నాను. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేని కారణంగా కొంత ఆలస్యమయితే జరగవచ్చు గానీ, తప్పనిసరిగా, న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా చేస్తామని వారికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః రామచంద్రారెడ్డిగారు

డా. పెద్దిరెడ్డిగారి రామచంద్రారెడ్డి(పుంగనూరు)ః అధ్యక్షా, మరి సభనే తప్పుదోవ పట్టించేవిధంగా అర్హతలు లేవని అంటున్నారు. మరి అవుట్‌సోర్సింగ్‌లో తీసుకున్నవారందరూ,

కాంట్రాక్టర్ల ద్వారా తీసుకొన్న వాళ్లందరూ కూడా 8 కేటగిరీలగా ఉన్నారు. వాళ్లందరికీ అర్హతలున్నాయి. వాళ్లల్లో ఇంజినీర్లు, ఆపరేటర్లు, ఐటిఐ చేసినవాళ్లున్నారు. క్వాలఫైడ్ డ్రైవర్లు కూడా ఉన్నారు. మరి వీళ్లందరికీ కూడా ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్స్ లేవని, కాంట్రాక్టు వ్యవస్థకి ఇచ్చామని అంటే... కాంట్రాక్ట్ వ్యవస్థకు ఎందుకు ఇవ్వాలి? ఆ డబ్బులు కాంట్రాక్టు వ్యవస్థకెందుకు ఇవ్వాలి? వీళ్లంతా పేదవారే కదా, వీళ్లు పని చేస్తున్నారు, ఆ డబ్బులను వీళ్లకే ఇవ్వవొచ్చు కదా? కోట్లాది రూపాయలు కాంట్రాక్టు వ్యవస్థకు ఇస్తున్నారు. వీళ్లనేమో కాంట్రాక్టు ఉద్యోగులు అని అంటున్నారు. కాంట్రాక్టరుకు డబ్బులిచ్చి, ఆ కాంట్రాక్టరు ఉద్యోగులకు ఎంత చెల్లిస్తున్నారన్న దానిమీద కూడా మీకు అజమాయిషీ లేదు. కాంట్రాక్టరు సగం ఉద్యోగులకిచ్చి మిగతా సగం కాంట్రాక్టు వ్యవస్థ మింగేస్తుంటే మరి మీరు ఏదో ఒకటి చెప్పాలి కదా? మేనిఫెస్టోలో చూస్తారు, చెబుతారూ అంటే.. మేనిఫెస్టోలో మీరే రాశారు. విద్యుత్ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల గురించి మీరు మీ మేనిఫెస్టోలో రాశారు కాబట్టే మేం అడిగాము తప్పితే వేరే కాదు.

ఎన్నికల ముందు పెద్ద ఎత్తున గోడల మీద "బాబు వస్తాడు – జాబు వస్తోందని" రాశారు. అచ్చెన్నాయుడిగారి నియోజకవర్గంలో కూడా అచ్చం అలానే గోడలమీద రాసి ఉంటారు. బాబు వచ్చాడు జాబులు పోయాయి. ఉండే జాబులు కూడా పోయేది కాకుండా, మీ సమాధానాలు చూస్తే... 15,000 మంది ఉద్యోగులు వెళ్లిపోయారు. అన్ని ఉద్యోగాలను కాంట్రాక్టు వ్యవస్థకు ఇచ్చి, ఎవరూ కూడా పని చేయడం లేదని అనడం చాలా అన్యాయం.

అదేవిధంగా ERO's Office లో కూడా అకౌంటెంట్లుగా పని చేస్తున్న వారు దాదాపు 7,000 నుంచి 8,000 మంది ఉన్నారు. వాళ్లకి రూ.2,500 లు ఇస్తున్నారు. మరి ఇంత అన్యాయంగా ఇస్తుంటే, మీరు అజమాయిషీ చేసి పేదలకు న్యాయం చేయకపోగా ఇంత అన్యాయంగా మాట్లాడటం అచ్చెన్నాయుడుగారికి తగదు అధ్యక్షా.

(ప్రతిపక్ష సభ్యురాలు శ్రీమతి ఉప్పులేటి కల్పన గారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః కల్పన గారు.

శ్రీమతి ఉప్పులేటి కల్పన(పామర్రు)ః అధ్యక్షా, గౌరవ మంత్రిగారి సమాధానంతో మేం చాలా నిరాశకు గురయ్యాం. మంత్రిగారు ఆశాజనకంగా ఏమైనా సమాధానం ఇస్తారేమోనని రాష్ట్రంలో ఉన్న మొత్తం కాంట్రాక్టు ఉద్యోగులందరూ చూస్తున్నారు. అయితే ఆయన అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను అసలు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించటం లేదన్నట్లుగా, వాళ్లకి ఏమీ నియమ నిబంధనలు లేకుండా ఎవరినిబడితే వాళ్లని తీసుకున్నారన్నట్లుగా చెబుతున్నారు. ఈ సమాధానం చూస్తే చాలా దురదృష్టకరం. ఈ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను హుద్‌హుద్

తుపానులో చాలా మంచిగా, చాలా ఎక్కువగా కష్టపడి విద్యుదీకరణ చేయటంలో చాలా కృషి చేశారని మంత్రివర్యులు, గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా వాళ్లని మెచ్చుకోవడం జరిగింది. మరి అలాంటి కాంట్రాక్టు ఉద్యోగులను, ఈరోజు అసలు వాళ్లు కాంట్రాక్టు ఉద్యోగులే కాదు అని చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉంది. 1994వ సంవత్సరంలో APSEBని Division చేసిన తర్వాత ఈ కాంట్రాక్టు ఉద్యోగుల పద్ధతిని ప్రవేశపెట్టినదే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం. అది డివిజన్ అయిన తర్వాతనే కాంట్రాక్టు ఉద్యోగులుగా రావడం జరిగింది. దాదాపు 20,000 మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పని చేస్తున్నారు. వీళ్లందరూ కూడా అడిగేది ఒక్కటే. డిసెంబరు 15వ తేదీ నుంచి దాదాపు 12 రోజులపాటు నిరాహారదీక్షలు చేశారు.

MR. SPEAKER: Please conclude. No speeches please. Put your question.

శ్రీమతి ఉప్పులేటి కల్పన(పామర్రు): అధ్యక్షా, నిరాహారదీక్ష చేసినప్పుడు పై అధికారులమీద ఒత్తిడి తీసుకొచ్చి, వాళ్లతో చర్చలు జరిపి, వాళ్ల కోర్కెలను, వాళ్ల డిమాండ్లను మేం నెరవేరుస్తామనేవిధంగా చెప్పి, హామీ ఇచ్చి, వాళ్లకి ఈరోజు ఈవిధంగా ఒట్టి చేతులు చూపించడం చాలా దురదృష్టకరం, దుర్మార్గం. వాళ్లందరినీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి, సమాన పనికి సమాన వేతనం అన్న రూల్‌ని తీసుకుని, వాళ్లందర్నీ కూడా రెగ్యులరైజ్ చేసి, వాళ్లందరికీ జీతాలు ఇవ్వాలి. బేసిక్ పే ఇచ్చి, డిపార్ట్‌మెంటే ఆ జీతాలను చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాం.

(ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, నేను ఒకటే అడుగుతున్నాను. ఎన్నికల మేనిఫెస్టోలో మీరు చెప్పిన మాట ఏంటి? అప్పట్లో మీరు కాంట్రాక్ట్ వేరే, అవుట్‌సోర్సింగ్ వేరే అని ఏమైనా చెప్పారా? అవుట్‌సోర్సింగ్‌లో కూడా అదే క్వాలిఫికేషన్ వాళ్లున్నారు. అవుట్‌సోర్సింగ్‌లో కూడా there is qualification set. ఇంజనీరింగ్‌లో ఈ పోస్టులకు ఈ క్వాలిఫికేషన్ ఉండాలని, డిప్లమాలో ఈ పోస్టుకి ఈ క్వాలిఫికేషన్ ఉండాలని, ఐటిఐ లో ఈ పోస్టుకు ఈ క్వాలిఫికేషన్ ఉండాలని సెట్ చేశారు. అవుట్‌సోర్సింగ్‌కు, కాంట్రాక్టుకు రెండింటి మధ్య చాలా చిన్న తేడా ఉంది. క్వాలిఫికేషన్లలో మాత్రం ఎటువంటి తేడా లేదు. మేనిఫెస్టోలో కాంట్రాక్టులో మరియు అవుట్‌సోర్సింగ్‌లో చేస్తున్న ఉద్యోగులందర్నీ కూడా మీరు పర్మినెంట్ చేస్తారన్న కల్పనను మీరు ఇచ్చారు. ఉద్యోగస్తులందరూ కూడా మీరు చెప్పిన మాటలను నమ్మారు. వాళ్లని ఇవాళ నట్టేట ముంచవద్దు అని గట్టిగా చెబుతున్నాం. ఇంకో విషయాన్ని కూడా చెబుతున్నాం. మీరు ఒకవేళ రెగ్యులరైజ్ చేయకపోతే మేం అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తామని వాళ్లందరికీ భరోసా ఇస్తున్నాను. కనీసం ఇప్పటికైనా కళ్లు తెరిచి, చేసే కార్యక్రమాన్ని చేయండి అని మీ అందరికీ చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిష్టరుగారు.

శ్రీ కె. అచ్చెన్నాయుడు(టెక్కలి): అధ్యక్షా, సభ్యులు కొద్దిగా తెలుసుకోవలసిన అవసరం ఉంది.

(శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడుగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక శాఖామంత్రి): అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు క్వశ్చన్‌నూ అర్థం చేసుకోలేదూ, మా మేనిఫెస్టోనూ అర్థం చేసుకోలేదు. ఈ రెండూ అర్థం కాకుండా అధికారంలోకి ఎలా వస్తారో నాకైతే అర్థం కావడం లేదు. ఎందుచేతనంటే, The question is pertaining to the power sector corporation. Power Sector కి సంబంధించింది. గవర్న్‌మెంట్‌లో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగస్తుల గురించి అని మా మానిఫెస్టోలో ఉన్నది. There is a difference between the two. మంత్రిగారు ఏమని సమాధానం చెప్పారంటే పవర్ సెక్టారులో కాంట్రాక్టు ఉద్యోగస్తులు లేరని చెప్పారు తప్పితే, గవర్న్‌మెంట్‌లో లేరని చెప్పలేదు. గవర్న్‌మెంట్‌లో ఉన్నారు. కేబినెట్ సబ్‌కమిటీ నడుస్తుంది. అన్నీ ఆలోచిస్తున్నాం. మేం పరిశీలిస్తామని చాలా కేటగారికల్‌గా మా మేనిఫెస్టోలో చెప్పాం. ఆ పరిశీలన మొదలైంది. ఈలోపు కర్ణాటక హైకోర్టులో ఒక జడ్జిమెంట్‘ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఒక జడ్జ్‌మెంట్ వచ్చింది. దీనిమీద సుప్రీం కోర్టుకు కూడా వెళ్లారు. మీరు రెగ్యులర్ ప్రాసెస్ మొదలిపెట్టాలి తప్ప, ఇలా అడ్డుదారుల్లో వచ్చిన వారిని రెగ్యులరైజేషన్ చేయడం కరెక్ట్ కాదన్నది సుప్రీం కోర్టు కానిస్టిట్యూషన్ బెంచ్ చాలా స్పష్టంగా జడ్జిమెంట్ ఇచ్చింది. దానిని పరిశీలిస్తున్నాం. అయినప్పటికీ కూడా వీళ్లకు ఏవిధంగా న్యాయం చేయాలన్నదానిమీద ప్రభుత్వం పరిశీలిస్తుంది. న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే ఉన్నాం. అయినప్పటికీ కూడా సుప్రీం కోర్టు జడ్జిమెంట్‌ను డీటెయిల్డ్‌గా పరిశీలిస్తున్నాం. అవసరమైతే We will approach the Supreme court for necessary instructions అని చాలాసార్లు చెప్పడం జరిగింది. అంతేగానీ రెండూ అర్థం చేసుకోకుండా మేం వచ్చాక చేస్తామని చెప్పడం చూస్తుంటే. ఇదే అర్థం కాకపోతే, రేపు అధికారంలోకి ఎలా వస్తారో నాకైతే అర్థం కావడం లేదు. (అధికార పార్టీ సభ్యులు చప్పట్లు)

(ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

...

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, (తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టో జిరాక్స్ కాపీ పుస్తకం గౌరవ సభాపతికీ, సభకూ చూపిస్తూ, తెలుగుదేశం పార్టీని ఉద్దేశిస్తూ ) మీ మేనిఫెస్టో ఇది. (అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు స్వల్ప అంతరాయం) (తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలోని వాక్యాలను చదువుతూ) ‘ఐ.కె.పి., ఎన్.ఆర్.ఐ.జి.ఎస్.,

ఆర్టీసీ, విద్యుత్, విద్య, ఆరోగ్య మొదలైన ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించడానికి తీసుకోవలసిన చర్యలను పరిశీలిస్తాము' అన్నారు. (అధికారపక్ష సభ్యులు 'పరిశీలిస్తాము' అని మాత్రమే అన్నాము అంటూ సభకు అంతరాయం కలుగజేశారు) ఎస్... ఎస్... 'పరిశీలిస్తాము' అని మీరన్నమాట ఉద్దేశము 'చెయ్యము' అనా అని నేనడుగుతున్నాను. (అధికారపక్ష సభ్యులచే అభ్యంతరం కొనసాగింపు) పరిశీలిస్తామని మీరన్న మాటకు చెయ్యము అని అర్థమా అని మిమ్మల్ని అడుగుతున్నాను. 'పరిశీలిస్తాము' అనే మాటను మీరు ఏవిధంగా చూపించారంటే, 'చేస్తాము, ఎలా చేయాలి అన్న విషయం పరిశీలిస్తాము' అని చెప్పి మీరు ఎన్నికలప్పుడు వాళ్ళందరి దగ్గరకీ వెళ్ళి ఓట్లకోసం అడిగినప్పుడు వాళ్ళతో చెప్పిన మాట. ఇవాళేమి చెప్తున్నారు? మేము పరిశీలిస్తామని అన్నాము తప్ప, ఇస్తాము అని మేము అనడం లేదని ప్లేటు మారుస్తున్నారు. ఆరోజుకీ, ఈరోజుకీ తేడా ఇదే. మీరు చెప్పిన డిపార్టుమెంట్‌ల అన్ని పేర్లు నేను ఇవాళ చెప్పాను. ఇవన్నీ కార్పొరేషన్లు కావచ్చు, ఇంకొకటి కావచ్చు... ఇంకొకటి కావచ్చు. అవి ఏవైనా అన్నీ గవర్నమెంటువే అన్న విషయం మర్చిపోకండి మంత్రిగారు.

(కార్మిక శాఖామాత్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారూ, ఆర్థిక శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారూ, ఇరువురూ తమకు మైకు ఇవ్వవలసిందిగా కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ ః ఓ.కే. రామకృష్ణుడు గారూ.

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక శాఖామంత్రి)ః అధ్యక్షా, నాకు తెలియక అడుగుతాను. ప్రపంచంలో గానీ, ఇండియాలో గానీ, ఆంధ్రప్రదేశ్‌లో గానీ పరిశీలించకుండా ఏ ప్రభుత్వమైనా ఏమైనా చేస్తుందా? పరిశీలించిన తరువాత చేస్తారు. లీగల్‌గా ఎగ్జామిన్ చేస్తారు. అన్ని యాస్పెక్ట్స్ ఎగ్జామిన్ చేసిన తరువాత ఏమిచేయాలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. అధ్యక్షా, మా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోని ఆయన (శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి) రాయలేదు, నేనే రాశాను. నా ఆధ్వర్యంలోనే మేనిఫెస్టోని రాశాము. అందుచేత దానిలో ఏమున్నాయో ఆ సారాంశం నాకు తెలుసు. ప్రతీదీ కూడా లీగల్‌గా పరిశీలిస్తాము. అందుకనే ఇందాక నేను చాలా స్పష్టంగా చెప్పడంజరిగింది. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ గురించి, అదేవిధంగా ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ గురించి మేము పరిశీలిస్తామని అన్నాము. అందుకనే మా పార్టీ అధికారంలోకి రాగానే, వెంటనే ఒక కేబినెట్ సబ్‌కమిటీని నియమించాం. ఆ కేబినెట్ సబ్‌కమిటీలో నేనూ, అచ్చెన్నాయుడు గారూ, ఇంకా ఒకరిద్దరు మంత్రులున్నారు. మేము డీటెయిల్డ్‌గా అవన్నీ కూడా ఎగ్జామిన్ చేస్తున్నాం. ఈ లోపల సుప్రీం కోర్టు కాన్‌స్టిట్యూట్ బెంచ్ ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. ఆ జడ్జిమెంట్‌ను కూడా పరిశీలిస్తున్నాం. ఆ జడ్జిమెంట్‌లో ఏమంటారంటే, రిక్రూట్‌మెంట్ ఎప్పుడూ కూడా రాజ్యాంగబద్ధంగా జరగాలే తప్ప, ఇటువంటి కాంట్రాక్ట్ బేసిస్ మీదో, లేదా మరోలా రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ జరగడానికి వీలు లేదు అని స్పష్టంగా చెప్పారు. సుప్రీం కోర్టు

చెప్పింది మీరు (వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి) కాదంటారా? మీకు కోర్టులంటే లెక్కలేక పోవచ్చు. (ప్రతిపక్ష సభ్యులచే సభకు అభ్యంతరం వ్యక్తం చేయబడింది) మాకు కోర్టులంటే లెక్కలున్నాయి. కోర్టులను మేము పరిధిలోకి తీసుకుంటాం. అందుచేత మేము ఎగ్జామిన్ చేస్తున్నాం. సుప్రీంకోర్టు జడ్జ్‌మెంట్‌ను పరిశీలించిన తరువాత, మాకు ఒక్క శాతం అవకాశమున్నా కూడా వాళ్ళకు మేము సహాయం చేస్తాం.

మిస్టర్ స్పీకర్ః ఓ.కే. మంత్రి గారూ. (కార్మిక శాఖామంత్రి నుద్దేశించి) మీరేమైనా యాడ్ చేస్తారా?

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(టెక్కలి)ః అధ్యక్షా, ఈ కాంట్రాక్టు విషయంలో రెండు పద్ధతులున్నాయని చెప్పాను.

మిస్టర్ స్పీకర్ః చెప్పారు.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(టెక్కలి)ః ప్రభుత్వమే కాంట్రాక్టు పద్ధతిలో తీసుకోవడం ఒక వ్యవహారమైతే, ఔట్‌సోర్సింగ్ విధానంలో కాంట్రాక్టరు ద్వారా నియమించబడతారు. ఇప్పుడే ఫైనాన్స్ మినిస్టర్ గారు చెప్పినట్లుగా సుప్రీంకోర్టు ఏమి డైరెక్షన్ ఇచ్చిందంటే, ఇష్టానుసారంగా, గత ప్రభుత్వ హయాములో, గతంలో రెండు మూడు పర్యాయములు కూడా చెప్పాను. ఆదర్శ రైతులు అని తీసుకువచ్చారు. ఆదర్శరైతు అంటే, ఎవరికైతే 5 ఎకరాల పొలం ఉంటుందో, ఎవరైతే రైతుగా ఉంటాడో, అతనిని ఆదర్శరైతుగా పేర్కొనాలి. కానీ, ఆటో డ్రైవర్‌ను ఆదర్శ రైతుగా పేర్కొన్నారు. ఎక్కడో బెంగళూరులో ఏదో పనిచేసుకునేటువంటి వాడికి ఆదర్శరైతు అని పేర్కొన్నారు. అటువంటి వాళ్ళందరినీ ఇప్పుడు రెగ్యులరైజ్ చేయమని కోరుతున్నారు. గత పది సంవత్సరాల నుంచి మొత్తం వ్యవస్థలన్నింటినీ కూడా భ్రష్టు పట్టించారు. (ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం) ఐ.కే.పీ.లో చాలా మంది ఉన్నారు. వాళ్ళని రెగ్యులరైజ్ చేయమని ఇప్పుడే చెప్పారు. గతంలో ఎవరైతే కాంగ్రెస్‌లో సర్పంచ్‌లుగా ఉన్నారో, వారి భార్యలే ఐ.కే.పీ.లో ఉన్నారు. వారి ద్వారానే మొత్తం పెన్షన్‌లు పంచారు. వారిని రెగ్యులరైజ్ చేయమని మీరు అడుగుతున్నారా?

ఈ ప్రభుత్వం స్పష్టంగా చెబుతుంది. ఎవరైతే ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్నటువంటి వ్యక్తులకు కూడా మినిమమ్ 20 శాతం బేస్‌గా పెట్టుకుని, లేబర్ యాక్ట్ ప్రకారం రావలసిన మినిమమ్ వేజ్‌ను ఇచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. మీరు ఈరోజు సభను తప్పుదోవ పట్టించాల్సిన అవసరం లేదు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా, ఈరోజు మళ్లీ చెబుతున్నాను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులందరూ కూడా "బాబుగారు వస్తే జాబు వస్తుందని'' ఏదైతే నినాదం పెట్టామో, ఆ నినాదానికి కట్టుబడి ఉన్నాము. ఇప్పటికే ఆ ప్రయత్నాలన్నీ

ప్రారంభించాము. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏదో అనుకొంటుంది. ప్రభుత్వ ఉద్యోగమే జాబు అని అనుకొంటుంది. ఈ రాష్ట్రంలో ఉన్న తెలుగువారిలో చాలా తెలివితేటలున్నాయి. వారి తెలివితేటలకు పదును పెట్టి, వారు ప్రభుత్వ ఉద్యోగంలో సంపాదించిన జీతం కంటే, ఎక్కువ జీతం సంపాదించే విధంగా వారికి అన్ని రకాల తర్ఫీదిచ్చి ఈ ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నం చేస్తుంది. ఎవరైతే కాంట్రాక్టు ఉద్యోగులున్నారో, వీళ్లందరికోసం కేబినెట్ సబ్ కమిటీతో చర్చిస్తున్నాం. వీలైనంత తొందరగా పాజిటివ్ డెసిషన్ తీసుకుంటామని మీద్వారా తెలియజేస్తున్నాను.

చివరిగా అధ్యక్షా, మీరు చేయకపోతే నేను వస్తే రెగ్యులరైజ్ చేస్తామని జగన్మోహన్‌రెడ్డిగారు అంటున్నారు. ఈ సభ ద్వారా చెబుతున్నాను, ఇప్పుడే కాదు, వంద తరాలైనా సరే నీకు ఆ స్థానం రాదు. చెబుతున్నాను గదా, ఈరోజు కాదు వంద తరాలైనా సరే. నేను మొన్న కూడా చెప్పాను. నువ్వు చేసిన పాపాలు ఇన్నీ అన్నీ కావు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక చెడ్డ పేరు తెచ్చిన వ్యక్తివి నీవు. నువ్వు ముఖ్యమంత్రి పదవిని ఆశించడం చాలా దౌర్భాగ్యం. ఈరోజు Indian Democracy చాలా పెద్దది. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఎవరైనా పోటీ చేయవచ్చు, ఈ శాసనసభలోకి రావొచ్చు. కానీ, ఇటువంటి వ్యక్తి దగ్గర మేం కూర్చోవడం చాలా బాధ అనిపిస్తుంది. ఆయన అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడం కూడా చాలా బాధ అనిపిస్తుంది. అయినా సరే, ప్రజాస్వామ్యంలో తప్పదు కాబట్టి ఆయన అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతున్నాం. కానీ నీ ఇష్టమొచ్చినట్టుగా, నీ నోటికి వచ్చినట్టుగా ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకొనే ప్రశ్న లేదూ, లేదూ, లేదూ అని చెప్పి గౌరవ ప్రతిపక్ష నాయకుడికి తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

**MR. SPEAKER: QUESTION NO. 640 (77), Minister for Finance will answer. Please cooperate.**

**ప్రశ్న నెం.640 (77)** **రాష్ట్రంలో కొత్త ఆటోనగర్లు**

**డా. దేశాయ్ తిప్పారెడ్డి ఎం.ఎస్., ఎం.ఎల్. ఎ.**

**గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచార తెలియజేస్తారా?**

అ) కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుంటూ, రాష్ట్రంలో ఎక్కడా లేనట్టి ప్రదేశాలలో ఆటోనగర్‌లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

ఆ) చాలా కాలం నుండి పెండింగ్‌లో ఉన్న ఆటోనగర్‌లను ఎప్పటిలోగా ఏర్పాటుచేసి వినియోగంలోకి తెస్తారు?

ఇ) మదనపల్లిలో పెండింగులో ఉన్న ఆటోనగర్‌ను ఎప్పటిలోగా పూర్తి చేసి ప్రారంభిస్తారు?

**గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి తరపున(ఆర్థిక శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు):**

అ) అవునండీ, ఆటోనగర్‌లను ఏర్పాటుచేయడం కోసం మూడు అంటే, (1) కర్నూలు జిల్లా, ఆదోని (2) కర్నూలు జిల్లా, కర్నూలు (3) చిత్తూరు జిల్లా, మదనపల్లిలలో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు ప్రక్రియలో ఉన్నాయి.

ఆ) మరియు ఇ) మూడు ఆటోనగర్‌లను ఏర్పాటుచేయడం కోసం భూసేకరణ ప్రతిపాదనలు ప్రక్రియలో ఉన్నాయి.

చిత్తూరు జిల్లా, మదనపల్లి మండలం, మొలకలదిన్నె గ్రామంలో ఆటోనగర్‌ను ఏర్పాటుచేయడం కోసం 24.13 ఎకరాల ప్రభుత్వ / డి.కె.టి భూమి 2.18 ఎకరాల పట్టాభూమి, అభ్యర్థన / కేటాయింపు ప్రక్రియలో ఉన్నాయి. భూమిని స్వాధీనం చేసుకున్న తరువాత ఆటోనగర్‌ను అభివృద్ధి చేయడమవుతుంది.

మిస్టర్ స్పీకర్: తిప్పారెడ్డిగారు.

డా. దేశాయ్ తిప్పారెడ్డి (మదనపల్లి).: అధ్యక్షా, Land acquisition 2009 లోనే జరిగిపోయింది. 6 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటివరకూ ఎందుకు పెండింగ్‌లో ఉందో నాకు అర్థం కావడం లేదు. అసలు మదనపల్లి టౌన్‌లో చాలా Crowded population. vehicle pollution, ఆటోనగర్ నుంచి వచ్చే pollution వల్ల విషపూరితమైపోతోంది. చాలామంది చాలా ఎక్కువ బాడుగలు కట్టుకుంటున్నారు. ఈ విషయాలన్నీ కూడా దృష్టిలో ఉంచుకుని, త్వరలో మార్పిస్తే బాగుంటుంది. More than 500 families would be benefited with that. APIIC కి Land alienate చేశారు. Even CM's assurances -2012 లో కూడా చెప్పారు. అయినప్పటికీ మీనమేషాలు లెక్కించడం భావ్యం కాదు. చాలా రోజులుగా ఉన్న పెండింగ్ వర్క్‌ని ఎందుకు కంప్లీట్ చేయలేకపోతున్నారో, ఎప్పటిలోగా కంప్లీట్ చేస్తారో చెప్పమనండి. ఎందుకంటే డి.కె.టి. ల్యాండ్ అలీనియేట్ చేసి, already they paid compensation.

MR. SPEAKER: Please complete. ... No speeches please.. put your supplementaries...

Dr. Desai TIPPA REDDY(Madanapalle): Sir, let me complete. When are you going to complete? APIIC కి ఎప్పుడిచ్చి, beneficiary కి ఎప్పుడిస్తారు అని అడుగుతున్నాను. I am asking a very straight question. దానికి answer చెప్పండి. Land Acquisition has taken back long time. I am asking when it is going to come in to functioning.

మిస్టర్ స్పీకర్: అంజాద్ గారూ.

శ్రీ బి. అంజాద్ బాషా షేక్(కడప): అధ్యక్షా, నేను కడప నియోజకవర్గానికి చెందిన వాడిని. కడప నగరంలో 2004లో ఒక ఆటోనగర్ నిర్మించాలని 13 ఎకరాల 33 సెంట్లు ఆటోనగర్‌కు కేటాయించడం జరిగింది. దాదాపు వెయ్యిమంది మెకానిక్స్ కడప టౌన్‌లో ఆటో మెకానిక్ అసోసియేషన్ అనే అసోసియేషన్ ఏర్పాటు చేసి, గవర్నమెంట్‌లో రెప్రజెంట్ చేయడం జరిగింది.

...

దాని తరువాత కడప ఆటో మెకానిక్ అసోసియేషన్ 13 ఎకరాల 33 సెంట్స్‌లో 1 ఎకరా 69 సెంట్లు రింగ్ రోడ్డుకు కేటాయించారు. దానికి నష్టపరిహారంగా వేరే చోట స్థలం కేటాయించాలని ప్రభుత్వానికి అడిగారు. అందులో భాగంగా 2008వ సంవత్సరంలో ఒక ఎకరా 34 సెంట్లు ఆ రింగ్ రోడ్డు ప్రక్కనే కేటాయించారు. అప్పట్లో ప్రభుత్వం రూ.50,000 లకు ఒక ఎకరం ప్రకారం. . . . .

మిస్టర్ స్పీకర్ : దయచేసి ప్రశ్నను మాత్రమే అడగండి.

శ్రీ బి. అంజాద్ బాషా షేక్(కడప): రూ.6,66,500 డబ్బు కడితే ల్యాండ్ కేటాయించడం జరిగింది. ఇప్పటివరకు వారికి మౌలిక సదుపాయాలు కల్పించలేదు. ఆ ప్రాంతంలో వెయ్యిమంది మెకానిక్‌లు నివసిస్తున్నారు. మౌలిక సదుపాయాలు కల్పించగలిగితే ఖచ్చితంగా ఆటో నగర్ అక్కడికి వెళ్లే అవకాశాలున్నాయి. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి మౌలిక సదుపాయాల క్రింద యాభై లక్షల రూపాయలు కేటాయించి, తగు చర్యలు తీసుకోవల్సిందిగా నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి(రాయచోటి) : అధ్యక్షా, పారిశ్రామికంగా ఎదుగుతున్న నగరాలలో, జిల్లాలలో, నియోజకవర్గాల హెడ్‌క్వార్టర్స్‌లలో ఆటో నగర్‌లకు ప్రభుత్వం స్థలం కేటాయిస్తే బాగుంటుంది. రాయచోటిలో కూడా ఇటువంటి సమస్య ఉంది. ఆటో నగర్‌లు నేషనల్ హైవేకు, స్టేట్ హైవేకు దగ్గరగా ఉంటే వారికి సరైన వ్యాపారం ఉంటుంది. ఈ ఆటో నగర్‌ల విషయంలో ప్రతి ప్రాంతానికీ సమస్య ఉంది కనుక దానిపై అధ్యయనం చేసి సరైన స్థలం కేటాయిస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Minister Garu.

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థికశాఖామంత్రి) : అధ్యక్షా, మదనపల్లిలో ఇంతవరకు భూమిని ప్రభుత్వానికి అప్పగించలేదు. ప్రభుత్వానికి అప్పగించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అక్కడ ఆటో నగర్ ఏర్పాటు చేయడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటాం.

కడపలో ఆటో నగర్‌కు సంబంధించిన విషయం ప్రభుత్వం వద్ద ఎటువంటి వివరాలు లేవు. డిపార్ట్‌మెంట్ ఇచ్చిన వివరాల ప్రకారం.. గౌరవసభ్యులు మాట్లాడింది బహుశా ప్రయివేటు ఆటో నగర్‌కు సంబంధించినదై ఉంటుంది. మరొక సభ్యులు రాయచోటిలో ఆటో నగర్ గురించి మాట్లాడారు. ఏదిఏమైనప్పటికీ టౌన్స్ అభివృద్ధి చెందుతున్నప్పుడు అవి కాలుష్యానికి గురిఅవుతున్నాయి. టౌన్స్‌కు దూరంగా ఆటో నగర్లు పెట్టాల్సిన అవసరం ఉంది. దీని గురించి ప్రత్యేకంగా ఆలోచించి, డిపార్ట్‌మెంట్‌కు కూడా సూచనలు ఇచ్చి టౌన్స్‌కు దూరంగా ఆటో నగర్లను నిర్మించడానికి ప్రయత్నాలు చేస్తాం.

MR.SPEAKER: Question No.785 Minister Garu.

ప్రశ్న నెం.785 (78) **రాష్ట్రంలోని మునిసిపల్ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం**

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి, ఎమ్మెల్యే;

**గౌరవనీయులైన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;**

అ) మునిసిపల్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం యొక్క అమలును సమర్థవంతంగా నిర్వహించడానికి స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే విషయాన్ని పరిశీలించడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి (డా.పి. నారాయణ) :**

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి(అనంతపురం-అర్బన్)ః అధ్యక్షా, మునిసిపల్ పాఠశాలలలో చదువుతున్న బాలబాలికలు మురికివాడలకు, నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు. డబ్బు ఉన్న కుటుంబాల పిల్లలు ప్రయివేటు పాఠశాలలలో, ఇతర నగరాలకు వెళ్ళి చదువుకుంటున్నారు. మునిసిపల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికాహారం అందివ్వాలని, విద్యాప్రమాణాలు పెంచాలనే సంకల్పంతో గతంలో తెలుగుదేశం ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టింది. ఇటీవల ఒక పాఠశాలను నేను సందర్శించాను. అక్కడ విద్యార్థినీ విద్యార్థులకు అన్నం, సాంబారు పెడితే, అందులో కూరగాయలు లేవు. దానికి గాను సంబంధిత ప్రధానోపాధ్యాయుడిని అడిగితే 'ఇది ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన వ్యక్తులది, వారు మమ్ములను కూడా శాసిస్తున్నారు.' అని హెడ్‌మాస్టర్ చెప్పారు. ఆ కాంట్రాక్ట్‌ను మార్చి ఒక స్వచ్ఛంద సంస్థకు ఇచ్చాం. వారు మెరుగైన మంచి ఆహారాన్ని అందిస్తున్నారు.

గతంలో కేవలం ఒక రాజకీయ పార్టీకి చెందిన అనుచరులు, కార్యకర్తలకు మాత్రమే మధ్యాహ్న భోజన పథకం కాంట్రాక్టులు ఇచ్చారు. రాజకీయ పార్టీల నేతృత్వంలో వారి అనుచరులులకు ఉపాధి, ఆశ్రయం కల్పించడానికి మధ్యాహ్న భోజన పథకం అన్న రీతిలో కాకుండా ఆ ప్రాంతంలో ఉండే స్వచ్ఛంద సంస్థకు అప్పచెప్పి, పౌష్టిక ఆహారాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మీ ద్వారా మంత్రి గారిని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి-రూరల్)ః అధ్యక్షా, రాజమండ్రిలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఇస్కాన్ సంస్థ నిర్వహిస్తున్నది. సెంట్రలైజ్డ్ కిచెన్‌ను పెట్టి వాహనాల ద్వారా, శుభ్రత పాటిస్తూ వేడి వేడి భోజనం అందిస్తున్నారు. అదే విధానాన్ని రాష్ట్రంలోనున్న సంస్థలు చారిటీతో చేస్తామంటే వారికి అవకాశం ఇస్తారా? అనేక చోట్ల మధ్యాహ్న భోజన పథకంలో లోపాలు ఉన్నాయి. పిల్లలకు పౌష్టికాహారం అందడం లేదు. ఈ సంస్థతో కూడా కొన్ని సమస్యలు వచ్చాయి. కోడిగుడ్లు పెట్టడం కుదరదంటే వేరే విధంగా చేసి ఆ సమస్యను పరిష్కరించాం. అదే విధానాన్ని రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో అమలు చేస్తారా అని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ అత్తర్ చాంద్ బాష(కదిరి) ః అధ్యక్షా, ఏ మునిసిపల్ పరిధిలో మధ్యాహ్న భోజన పథకాలు అమలు చేస్తున్నారో, కాంట్రాక్టులకు ఇచ్చిన తరువాత 'మెను' ప్రకారం కాకుండా వారికి ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. దాదాపు 40, 50 పాఠశాలలను ఒకరే కాంట్రాక్టు తీసుకొని, ఒకచోట వండి, ఆటోలలో తీసుకొని సప్లై చేస్తున్నారు. 100 మంది విద్యార్థులు ఉంటే 50 మందికి సరిపోయే భోజనం పెడుతున్నారు. విద్యార్థులకు కావలసిన మోతాదులో వండించకుండా, కొద్దిపాటి వండించి కాంట్రాక్టర్లు లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారు. కాంట్రాక్టర్లపై ప్రభుత్వ అజమాయిషి లేనందున కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా చేస్తున్నారు.

విద్యాశాఖ మంత్రి సభలో ఉన్నారు కనుక ఒక చిన్న విషయాన్ని చెప్పదలచుకున్నాను. కదిరి కస్తూర్బా కళాశాలలో మైనారిటీ పాఠశాల ఉంది. అందులో దాదాపు 250 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇది కస్తూర్బా మైనారిటీ పాఠశాల. అనంతపురం జిల్లాలో మైనారిటీలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గం కదిరి. ఈ పాఠశాల మూడు సంవత్సరాల క్రితం ప్రారంభమయింది.

(అధికారపక్షం నుంచి అభ్యంతరాలు)

విద్యార్థులను అడ్మిషన్ చేసుకున్న తరువాత గత నెల ఫిబ్రవరి నెలలో ఉర్దూకు సంబంధించిన విద్యార్థులు లేరు కనుక 50 మంది విద్యార్థులను ఆగమేఘాలపై టీసీలు ఇవ్వడానికి డిఈఓ, ప్రిన్సిపాల్ గార్లు ప్రయత్నం చేశారు. (మైక్ కట్ చేయబడింది).

MR.SPEAKER: Is it concerned with Mid-day meal. మధ్యాహ్న భోజన పథకానికి, అడ్మిషన్స్‌కు సంబంధం ఉందా!

డా.పి. నారాయణ(పురపాలక శాఖామంత్రి) : అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడిన వాటిని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటాము.

**MR.SPEAKER: Question No.689. Minister for Municipal Administration.**

**ప్రశ్న నెం.689 (79)** **కృష్ణపట్నం పోర్టులో ఫిషింగ్ హార్బరు**

శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే;

**గౌరవనీయులైన ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;**

అ) చేపలుపట్టే ఓడరేవును నిర్మించడమవుతుందని హామీ ఇస్తూ కృష్ణపట్నం ఓడరేవు నిర్మాణానికి వీలు కల్పించేందుకు మత్స్యకారులను ఖాళీ చేయించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, కృష్ణపట్నం ఓడరేవులో ఫిషింగ్ హార్బర్‌ను నిర్మించడం కోసం చేసిన ప్రతిపాదనలు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి.

ఇ) ఎప్పటిలోగా ఆ పనులను ప్రారంభించి, పూర్తి చేయడమవుతుంది?

**(ముఖ్యమంత్రి తరపున) పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి (డా.పి. నారాయణ) :**

అ) అవునండి.

ఆ) జువ్వలదిన్నెలో చేపలు పట్టే ఓడరేవు నిర్మాణానికి సంబంధించిన సాధ్యాసాధ్యతల నివేదికను కేంద్ర అటవీ తీరప్రాంత ఇంజనీరింగ్ సంస్థ (సిఇసిఇఎఫ్) రూపొందిస్తున్నది.

ఇ) సిఇసిఇఎఫ్ నుంచి సాధ్యాసాధ్యతల నివేదిక అందిన తరువాత పనులను చేపట్టడమవుతుంది.

కృష్ణపట్నం పోర్టు మేజర్ పోర్ట్ కావడం వల్ల అక్కడి నుంచి ఫిషర్‌మెన్స్‌కు హార్బర్ కావాలని జువ్వలదిన్నెను ప్రతిపాదించాం. 28-05-2011న రూ.25 లక్షలతో సాధ్యాసాధ్యాలను సిఇసిఇఎఫ్ వారిని పరిశీలించమన్నాం. వారు 26-11-2013న రూ.133 కోట్లతో ప్రాథమిక సాధ్యాసాధ్యాల రిపోర్ట్ ఇచ్చారు. ఇంకా ఫైనల్ రిపోర్ట్ రాలేదు. ఫైనల్ రిపోర్ట్ నాలుగు నుంచి ఆరు నెలలలోపు వస్తుందని భావిస్తున్నాం. ఫైనల్ రిపోర్ట్ రాగానే ఫారెస్ట్ క్లియరెన్స్, ల్యాండ్ అక్విజిషన్, కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్ తీసుకొని పనులు ప్రారంభిస్తాం. బోట్ రిపేరింగ్ సెక్షన్, వర్క్ షాప్, నెట్‌మెండింగ్, వాటర్ అండ్ పవర్, కాంపౌండ్ హాస్ చేపట్టేవిధంగా చర్యలు తీసుకోబడుతున్నాయి.

.....

శ్రీ కాకాని గోవర్ధనరెడ్డి (సర్వేపల్లి): అధ్యక్షా, కృష్ణపట్నం పోర్టు నిర్మాణంలో అక్కడ ఉన్నటువంటి మత్స్య కారులకు ప్రభుత్వం హామి ఇచ్చిన మాట వాస్తవమేనా అని అడిగితే మంత్రిగారు వాస్తవమని చెప్పారు, చాలా సంతోషం. అయితే సి.ఇ.సి.ఇ.ఎఫ్ సంస్థ సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తుందని చెప్పడం జరిగింది. నేను మంత్రిగారిని కోరేది దాదాపు 169కి.మీ తీరప్రాంతం ఉండి, 12 మండలాలలో 114 మత్స్య కార గ్రామాలు, 1,17,000 మంది మత్స్యకారులలో 48,000 మంది వేటాడే పరిస్థితి ఉంది. కాబట్టి ఈ రోజు ప్రాంతాన్ని ఎంపిక చేసేటప్పుడు అందరికీ ఆమోదయోగ్యంగా ఉండాలని మా ఆలోచన. అయితే ఇప్పటికే 3,220 ఫైబర్ బోట్లు, 3,547 తెప్పలు, మరపడవలు 50 ఉంటే వలసవెళ్లిపోయి కేవలం 21 మాత్రమే ఉన్నాయి. బ్రిటీషు కాలం నుంచి కృష్ణపట్నంలో ఒక హార్బర్ ఉంటే ఆ హార్బర్‌ని తరువాత మత్స్యకారులు ఉపయోగించుకునే పరిస్థితి ఉండేది. తరువాత కృష్ణపట్నం పోర్టు నిర్మించేటపుడు అక్కడ ఉన్న మత్స్యకారులకు నచ్చజెప్పి ఈ హార్బర్‌ను తొలగించి వేరే ప్రాంతంలో మీకు అనువైనటువంటి ప్రాంతంలో దగ్గరగానే ఇక్కడే హార్బర్‌ను నిర్మిస్తామని హామీ ఇచ్చి ఆ తరువాత ఆ గ్రామాలను ఖాళీ చేయించి ఈ రోజు అక్కడున్నటువంటి

యాజమాన్యానికి దగ్గర్లో నిర్మించడం ఇష్టం లేదు కాబట్టి ఒక దగ్గర పెట్టాలని ఆలోచన చేయడం, అది వాళ్ల కుటుంబాల మధ్య చిచ్చుపెట్టే విధంగా చేసినట్టుగా నాకు అనిపిస్తోంది. కాబట్టి ఇప్పటికైనా సరే గతంలో కృష్ణపట్నం పోర్టు నిర్మించేటప్పుడు ఏదైతే హామి ఇచ్చారో సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి దాదాపు 24 మత్స్యకారుల గ్రామాలున్నాయి. ఇప్పటికే వలసలు ప్రారంభమయ్యాయి, వెళ్లిపోతున్నారు. గతంలో హార్బర్‌ను అక్కడ ఉన్నటువంటి మత్స్యకారులందరూ ఉపయోగించుకున్నారు కాబట్టి ఆరోజు ప్రభుత్వం ప్రాథమికంగా ఎంపిక చేసిందో, అక్కడ ఉన్న మత్స్యకారులు కోరుకున్నారో ఆ ప్రాంతాన్ని ఎంపిక చేసి త్వరితగతిన పూర్తి చేసి ఇవ్వవలసిందిగా మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ

(ఈ సమయంలో పి.శ్రీనివాసుల రెడ్డి తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరారు.)

శ్రీ పి.శ్రీనివాసుల రెడ్డి(కోవూరు) ః అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో ప్రపంచస్థాయి శ్రేణిలో కృష్ణపట్నం పోర్టు నిర్మాణం జరిగింది. చాలా సంతోషం, చాలా మంచి కార్యక్రమం చేశారు. ప్రపంచదేశాలలో కూడా కృష్ణపట్నం పోర్టు వల్ల ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు వచ్చింది. కానీ ఈ పోర్టువల్ల మత్స్యకారులకు సంబంధించిన అనేక గ్రామాలు నా నియోజకవర్గంలో ఉన్నాయి. మత్స్యకారులకు సంబంధించి ఈ పోర్టునిర్మాణం వల్ల సముద్ర తీర ప్రాంతంలో ఇసుక మెట్టంతా వచ్చేసి అక్కడ పోర్టులోపలికి తీసుకువెళ్లడానికి చాలా కష్టంగా ఉంది. కాబట్టి తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి మనవి చేసేది ఆ పోర్టు యాజమాన్యంతో మాట్లాడి అక్కడ కావలసిన చిన్నచిన్న మరమ్మతులు చేస్తే అక్కడ ఉన్నటువంటి మత్స్యకారులు కేవలం వాటిమీద ఆధారపడి జీవిస్తారు. వారికి ఇతర వృత్తులేమి చేతకావు. కాబట్టి మంత్రిగారికి మనవి చేసేదేమంటే కృష్ణపట్నం యాజమాన్యంతో మాట్లాడి అక్కడ ఉన్నటువంటి ఇసుకమేట్లను తొలగించే ప్రయత్నం చేసి మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలని సవినయంగా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ.

శ్రీ పి.నారాయణ(పురపాలక శాఖామంత్రి)ః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం.

MR.SPEAKER: Question No.926, Minister for Backward Classes Welfare.

**ప్రశ్న నెం.926(72)** **గజపతినగరంలో బాలికల వసతి గృహాల కోసం భవనం**

శ్రీ డా.అప్పలనాయుడు కొండపల్లి, ఎం.ఎల్.ఏ.,

**గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

అ) గజపతినగరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమానికి సంబంధించిన నిధులతో బాలికల హాస్టలు భవనాన్ని నిర్మించడానికి ప్రతిపాదన ఏదైనా ఉందా ;

ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి;

ఇ) సదరు భవనాన్ని పూర్తి చేయడానికి ఎంత సమయం పడుతుంది?

**గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత మరియు చేనేత ఆబ్కారి శాఖ మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర)**

అ) అవునండీ,

ఆ) విజయనగరం జిల్లాలో వివిధ ప్రదేశాలలో ఇతర హాస్టలు భవనాలతోపాటు రూ.139.00లక్షల అంచనావ్యయంతో గజపతినగరం వద్ద బి.సి కళాశాల బాలికల హాస్టలు భవనాన్ని నిర్మించడానికి విజయనగరం జిల్లా కలెక్టరు నుండి ఒక ప్రతిపాదన ఉంది. జిల్లా కలెక్టరు ప్రతిపాదనను పరిశీలించి 19-12-2014 తేదీన వెనుకబడిన తరగతుల సంక్షేమ కమీషనరు భూమి లభ్యతకు సంబంధించిన వివరాలను కోరారు. వివరాలు అందాల్సి ఉంది.

ఇ) విజయనగరం జిల్లా కలెక్టరు నుండి భూమి సమాచారంతో సవివర ప్రతిపాదన అందిన వెంటనే, దానిని పరిశీలించడమవుతుంది.

మిస్టర్ స్పీకర్ః అప్పలనాయుడు గారూ.

డా. అప్పలనాయుడు కొండపల్లి(గజపతినగరం)ః అధ్యక్షా, మా జిల్లాలో అత్యధికంగా వెనుకబడిన తరగతులకు చెందిన వారున్నారు. జిల్లాలో చూస్తే ముఖ్యంగా గతంలో మన ప్రభుత్వం ఉన్నప్పుడు ఇంజినీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు గ్రామీణ ప్రాంతంలో పెట్టి వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు చదువుకోడానికి అవకాశాలు కల్పించారు,

అప్పుడు ఉన్న మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు. ఆయన తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో కనీసం వాళ్లకి స్కాలర్‌షిప్‌లు ఇవ్వకుండా, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు చదువులను మధ్యలోనే డిస్‌కంటిన్యూ చేసి వాళ్లు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. నా నియోజకవర్గంలో బాలికల వసతి గృహాలను చూస్తే మొత్తం 127 మంది విద్యార్థినీలున్నారు. వాళ్లు ఉండడానికి 17 గదులే ఉన్నాయి. అంటే సుమారు ఒక గదిలో 7 నుంచి 8 మంది విద్యార్థినీలు ఉండి, వాళ్లు చదువుకోడానికి వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. మీ ద్వారా మంత్రిగారిని ఒకటే విన్నవించుకుంటున్నాం. మన ప్రభుత్వం వెనుకబడిన తరగతులవారికి ఎన్నో సంక్షేమ పథకాలు ఇస్తుంది. దాంట్లో భాగంగానే మా జిల్లాలో, మా నియోజక వర్గంలో కూడా వెనుకబడిన తరగతులకు చెందిన బాలికలకు ఒక వసతి గృహాన్ని కల్పించాలని మీ ద్వారా మంత్రిగారిని విన్నవించుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్‌గారూ.

(ఈ సందర్భంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ మంత్రి కొల్లు రవీంద్ర తన సీటు నుంచి లేవగా)

MR.SPEAKER: Minister Garu, please wait a minute.

శ్రీమతి మీసాల గీత(విజయనగరం)ః అధ్యక్షా, విజయనగరం జిల్లాలోని బి.సి.హాస్టల్‌కి సంబంధించి ముఖ్యంగా మా నియోజకవర్గంలోని విజయనగరం హెడ్‌క్వార్టర్స్‌లో స్థలాలను పరిశీలన చేయడం జరిగింది. అలాగే కలెక్టర్‌గారికి రిప్రజెంట్ చెయ్యడం కూడా జరిగింది. బాల, బాలికల బి.సి. హాస్టల్ నిర్మాణం కోసం ప్రపోజల్స్ పంపించామని చెప్పారు. అవి ఎంతవరకు వచ్చాయి, ఎప్పటిలోగా వాటి నిర్మాణం మొదలు పెడతారో తెలియపరచమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ.

శ్రీ కొల్లు రవీంద్ర(మచిలీపట్నం)ః అధ్యక్షా, విజయనగరం జిల్లాలో మొత్తం 27 బాలుర హాస్టల్‌లు, 8 బాలికల హాస్టల్‌లు ఓన్ బిల్డింగ్‌లలో ఉన్నాయి. ఇంకా 23 హాస్టల్స్ ప్రయివేట్ బిల్డింగ్లలో నడుస్తున్నాయి. తప్పకుండా వాటిని త్వరలోనే పరిశీలన చేసి పూర్తి చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నాం. అలాగే గజపతినగరంలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ గర్ల్స్ ఒకటి, బాయ్స్ ఒకటి ఉంది. అలాగే ప్రీ మెట్రిక్ హాస్టల్ బాయ్స్ ఒకటి ఉంది. అది కూడా కొత్త హాస్టల్ భవన నిర్మాణం పూర్తికావస్తోంది. రూ.1,22,000లతో ఆ భవనం పూర్తి అయ్యింది. త్వరలోనే దాంట్లోకి షిఫ్ట్ అవ్వడం జరుగుతుంది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 897 హాస్టల్స్ ఉన్నాయి. ఈరోజు

అత్యధిక బి.సీల కోసం ఈ ప్రభుత్వం అన్ని రకాల ప్రాధాన్యతలను కల్పిస్తోంది. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు కూడా అన్ని వసతులు కల్పిస్తున్నారు. గత పదిసంవత్సరాలలో ఆ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఎక్కడా కూడా సరైనటువంటి మౌలిక వసతులు లేవు. టాయిలెట్స్ కూడా సరైన విధంగా లేనటువంటి పరిస్థితి ఉంది. దాని మీద పూర్తి దృష్టిపెట్టి ప్రతి హాస్టల్‌కి దాదాపు రూ.30,000 చొప్పున రిపేర్లకు, వైట్ వాష్ చెయ్యడానికి రూ.1,64,000 రిలీజ్ చేశాం. ఇంకా రాష్ట్రంలో 350 హాస్టల్స్ నిర్మాణం చెయ్యవలసి ఉంది. దాంట్లో 73 హాస్టల్స్ ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్నాయి. దశలవారీగా అన్నీ హాస్టల్స్‌కు పూర్తి స్థాయిలో ఓన్ బిల్డింగ్స్ నిర్మాణం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఇదొకటే కాకుండా భవిష్యత్తులో మంచి విద్యా విధానాలను, మంచి పౌష్టికాహారాన్ని అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి ఆలోచన. తప్పకుండా ఇవన్నీ కూడా అమలు చేసి బి.సీలకు న్యాయం జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.

MR.SPEAKER: Question No.713, Minister for Irrigation.

ప్రశ్న నెం. 713(73) వెంగళరాయ ప్రాజెక్టు

శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు, ఎం.ఎల్.ఏ.,

**గౌరవనీయులైన సాగునీరు, ఆయకట్టు ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

అ) వెంగళరాయ ఆయకట్టు క్రింద ఉద్దేశించిన మొత్తం ఆయకట్టు ఎంత;

ఆ) ప్రస్తుతం సాగుచేస్తున్న వాస్తవ ప్రాంత విస్తీర్ణం ఎంత;

ఇ) ప్రాజెక్టు నిర్వహణకు రైతులు సొంతంగా ఖర్చు చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఈ)వెంగళరాయ సాగరం ప్రాజెక్టు అదనపు ఆయకట్టు పనులను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

**సాగునీరు, ఆయకట్టు ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు)**ః

అ) వెంగళరాయ ప్రాజెక్టు కింద ఉద్దేశించిన మొత్తం ఆయకట్టు 24,700 ఎకరాలు.

ఆ) 22,700 ఎకరాలు.

ఇ) లేదండీ,

ఈ) 2016, మార్చి నాటికి పనులను పూర్తి చేయాలని కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమయింది.

.....

మిస్టర్ స్పీకర్ః సుజయ్ కృష్ణ రంగారావు గారూ.

శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు(బొబ్బిలి) ః అధ్యక్షా, 1989వ సంవత్సరంలో వెంగళరాయ ఆయకట్టుకు నీరు ఇవ్వడం జరిగింది. బొబ్బిలి, సాలూరు, పార్వతీపురం నియోజకవర్గాలకు ఈ ప్రాజెక్టు వల్ల నీరు అందుతుంది. టేల్ ఎండ్ ఏరియాలో బొబ్బిలి ఉండటం వల్ల రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఆయకట్టుకు మరమ్మతులు చేయకపోవడం వల్ల చివరన ఉన్న భూముల ఆయకట్టుకు నీరు అందడం లేదు. 24,700 ఎకరాలకు 22,700 ఎకరాలకు నీరు అందుతుందని మంత్రి గారు తన సమాధానంలో చెప్పారు. వాస్తవంగా 5,000 ఎకరాలకు పైగా నీరు అందని పరిస్థితి ఉంది. హెడ్‌రెగ్యులేటరీ దగ్గర షట్టర్స్ కంట్రోల్‌లో లేకపోవడం వల్ల, పనిచేయకపోవడం వల్ల, నీటిపారుదల శాఖ వారు ఒక బ్రీచ్‌ను త్రవ్వడం వల్ల సుమారు 100 క్యూసెక్కుల నీరు ఎప్పుడూ కూడా వృథా అవుతోంది. కావాలని త్రవ్విన బ్రీచ్‌ను మూయడానికి ఎస్టిమేషన్ వేసి ఖర్చుచేయడం, అవసరమైనపుడు మళ్ళీ బ్రీచ్ త్రవ్వడం ఇదొక పరిపాటిగా అయ్యింది. ఇది చాలా దురదృష్టకరం. అదేవిధంగా సబ్‌చానల్స్‌లో కూడా షట్టర్స్‌లేని పరిస్థితి ఉంది. షట్టర్స్‌లేనపుడు ఏ విధంగా నీటిని రెగ్యులేట్ చేస్తాం? హుద్‌హుద్ తుపాను నీటితోపాటు, కాలువలోనున్న 100 క్యూసెక్కుల నీరు బొబ్బిలి, పార్వతీపురం నుంచి ఒడిశా వెళ్ళే హైవే రోడ్డును కొట్టేసి మూడు రోజులపాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిన విషయం స్వయంగా మంత్రి గారు వచ్చి చూశారు. **(బెల్)**

రైట్‌మెయిన్ చానల్ ద్వారా చివరి ఆయకట్టు భూములకు నీరు వచ్చే పరిస్థితి ఉంది. రైట్‌మెయిన్ చానల్ 300 క్యూసెక్కులకు డిజైన్ చేసినప్పటికీ కూడా ప్రస్తుతం 150 క్యూసెక్కులకన్నా ఎక్కువ నీరు వెళ్ళే పరిస్థితి లేదు. దానికి సంబంధించిన మరమ్మతులు వెంటనే చేపట్టవలసిన అవసరం ఉంది.

మూడవ ప్రశ్నకు అక్కడ రైతులే స్వయంగా పనులకు ఖర్చు చేసుకుంటున్నారు. దానికి సమాధానంగా మంత్రి గారు 'కాదు' అని చెప్పారు. రైతులు ఖర్చుపెట్టుకోలేకపోతే నేను నా సొంత డబ్బు ఇచ్చాను. ఎందుకంటే పనులు పూర్తి కాకపోతే నీరు వచ్చే పరిస్థితి ఉండదు. మంత్రి గారు వాస్తవాలు తెలుసుకోవలసిన అవసరం ఉంది. వాస్తవాలు అధికారులకు తెలుసు.

సొంత డబ్బులు ఖర్చుపెట్టిన రైతులకు ఆ డబ్బు తిరిగి ఇచ్చే విధంగా ఏదో ఒక రకంగా చెల్లిస్తే బాగుంటుందని కోరుతున్నాను.

ముఖ్యంగా అదనపు ఆయకట్టు పనుల కోసం 2006లో దివంగతనేత రాజశేఖర్ రెడ్డి గారు మంజూరు చేసినప్పటికి కూడా టెండర్లలో పాల్గొనడానికి ఎవరూ ముందుకు రాలేదు. 2009వ సంవత్సరంలో రూ.11 కోట్లకు టెండర్లను ఖరారుచేయడం అయ్యింది. అయితే కొంత పని చేసి కాంట్రాక్టర్ పని పూర్తి చేయలేదు.**(బెల్)**

తదుపరి 2013వ సంవత్సరంలో రూ.13 కోట్లకు టెండర్లను పిలిచారు. కాంట్రక్టర్లు తప్పు చేస్తే మనం వారి వెంటపడి పనులు చేయించుకోవచ్చు. కాంట్రాక్టర్‌కు నీటిపారుదల శాఖ అధికారులు సహకరించకపోవడం వల్ల ఆలస్యం అయ్యే పరిస్థితి ఉందన్న విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. లెవెల్స్ ఇవ్వడం లేదని, ల్యాండ్ అక్విజీషన్ కొంత ఉన్నా దానిని కూడా పూర్తి చేయడానికి ముందుకురావడం లేదని ఎస్ఈ గారికి కాంట్రాక్టరు లేఖ రాయడం జరిగింది. అధికారులు స్పందించడం లేదు కనుక మంత్రి గారు స్పందించాలని కోరుతున్నాను.

బొబ్బిలి ప్రాంతానికి ఆనుకొని బవిరిసాగరం అనే ట్యాంక్ ఉంది. దాని ప్రక్కన మూడు వార్డులు ఉన్నాయి. హుద్ హుద్ తుపాను జరిగిన తరువాత మంత్రి గారు ఆ ట్యాంక్‌ను కూడా పరిశీలించారు. ట్యాంక్‌బండ్ చాలా బలహీనంగా ఉండటం వల్ల, మరమ్మతులు చేసుకోకపోవడం వల్ల ఆ మూడు వార్డులకు ప్రమాదం పొంచి ఉంది. ఇది అదనపు ఆయకట్టులో భాగం కనుక త్వరితగతిన పూర్తి చేస్తే బాగుంటుంది. ఈ పనులు 2015వ సంవత్సరంలో పూర్తి కావల్సిఉంది. మంత్రి గారు ప్రత్యేకంగా చొరవ తీసుకొని, టేల్ ఎండ్ ఆయకట్టు కూడా స్టెబిలైజ్ చేయాలని, ట్యాంక్‌బండ్ మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాను. **(బెల్)**

2012వ సంవత్సరంలో రైతులు కోర్టులో కేసు కూడా వేశారు. ఈ పనులు కావడం లేదని, నీటిపారుదల శాఖా అధికారులు పట్టించుకోవడం లేదని కోర్టు కేసు వేయాల్సిన పరిస్థితి రైతులకు వచ్చింది. మంత్రి గారు స్పందించి ఈ పనులను పూర్తి అయ్యేట్లు చూడాలని కోరుతున్నాను. (మైక్ కట్ చేయబడింది).

(ఈ సందర్భంలో నీటిపారుదల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు తన సీటు నుంచి లేచి సమాధానం ఇవ్వసాగారు)

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా.

MR.SPEAKER: Minister Garu, please wait a minute.

(ఈ సమయంలో రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు గారు తాను ఇంకా మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరసాగారు)

మంత్రి గారి సమాధానం కంటే మీ ప్రశ్న ఎక్కువగా ఉంది. Please conclude.

శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు(బొబ్బిలి) : అధ్యక్షా, అలాగే ఇటీవల హుద్ హుద్ తుపానులో జరిగిన నష్టానికి కొన్ని పనులు మంజూరు అయ్యాయి. నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ కూడా ఆ పనులు చేయడానికి రైతులకు నీరు ఇవ్వలేదు. పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

(ఈ సందర్భంలో శ్రీ కూన రవికుమార్ తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరసాగారు)

శ్రీ కూన రవికుమార్(ఆముదాలవలస): అధ్యక్షా, ప్రభుత్వానికి ఒక సూచన. మా దగ్గర మెకానికల్ డివిజన్ అనేది వుంది. ఈ షట్టర్స్ ప్రాబ్లెమ్ అనేది చాలా ఎక్కువగా అన్ని ప్రాజెక్టులలో ఉంటోంది. ఈ మధ్య ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా అనేక రకమైన కొత్త ప్రాజెక్టులు వచ్చాయి. వంశధార కావచ్చు, నాగావళి నది మీద కావచ్చు అట్లానే విజయనగరం జిల్లా, విశాఖపట్నం జిల్లా కావచ్చు. మాకు ధవళేశ్వరంలో మెకానికల్ డివిజన్ ఉంది. ఈ షట్టర్స్ అనేది నియమిత సంఖ్యలో ఎరెక్ట్ చెయ్యకపోవడం వలన రైతాంగానికి నీరు పోవడం లేదు. చాలా ఇబ్బంది అవుతోంది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి తప్పనిసరిగా ఒక కొత్త మెకానికల్ డివిజన్ పెట్టి ఇద్దరు క్యాడర్ ఆఫీసర్స్ని పెట్టాల్సిన అవసరముంది. ఎందుకంటే ప్రాజెక్టులు పెరిగాయి, ప్రాంతం పెరిగింది, ఆయకట్టు ఎక్కువగా విస్తీర్ణంలోకి వచ్చింది కాబట్టి ప్రభుత్వం తక్షణమే తప్పనిసరిగా మెకానికల్ డివిజన్ని ఒకటి ఏర్పాటు చెయ్యాలనేది ప్రభుత్వానికి నా సూచన.

మినిస్టర్ స్పీకర్: రాజన్నదొరగారూ,

శ్రీ పి.రాజన్నదొర(సాలూరు): అధ్యక్షా, ఇప్పుడు మా శాసనసభ్యులు సుజయ్ కృష్ణరంగారావుగారు చెప్పింది వాస్తవం. దాని గురించి నేను మాట్లాడడం లేదు. మీ ద్వారా గౌరవ మంత్రిగారికి మనవి చేస్తున్నాను. మొన్న హుద్ హుద్ తుపానులో బ్రీచ్గాని కొట్టి ఉండకపోతే 10,000 మంది జనాభా చనిపోయి ఉండేవారు. అదృష్టం, ఈ రోజు ప్రభుత్వం బ్రీచ్ కొట్టిందని మేము బాధపడడంలేదు. బ్రీచ్ కొట్టి ఉండకపోతే 10,000 మంది జనాభా ఒక మండల హెడ్ క్వార్టర్ కొట్టుకుపోయేది. 10 గిరిజన గ్రామాలు కొట్టుకుపోయేవి. దానికి కారణం షట్టర్స్. ఇప్పుడే రవికుమార్గారు చెప్పారు. షట్టర్స్ అనేవి రిప్లేస్మెంట్ చెయ్యాలి. గత 15 సంవత్సరాలనుంచి చెబుతున్నాం. రిప్లేస్మెంట్ చేస్తాం, కొత్తవి వేస్తాం అంటున్నారు కానీ

సమయం వచ్చినపుడు రిప్లేస్‌మెంట్ చెయ్యకపోతే ఇటు రైతులకు నీరు ఇచ్చేటప్పుడు పాడవుతుంది. అట్లాగే తమద్వారా గౌరవ మంత్రిగారికి మనవిచేస్తున్నాను. 3 సంవత్సరాల కిందట వెంగళరాయ ప్రాజెక్టు ద్వారా గోముఖీ నది మీద అక్విడక్ట్ నిర్మాణం కోసం సుమారు రూ.7 కోట్లు మంజూరు అయ్యాయి. ఆ పనులు ఇంకా ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా ఆ పనులను ప్రారంభించాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. **(బెల్)** అదేవిధంగా మాకు హుద్ హుద్ తుపాను వచ్చినటువంటి ప్రాంతంలో వర్క్‌లన్నీ తొందరగా పూర్తి చేస్తే నీరు వస్తుంది. లేదంటే రైతులందరూ ఇబ్బంది పడతారని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం)ః అధ్యక్షా, 10 సంవత్సరాలు వారు అధికారంలో ఉండి పనులు పూర్తి చెయ్యలేదని మా మీద నిందలు వేస్తున్నారు. హుద్‌హుద్ తుపాను వచ్చిన తరువాత వారం రోజులు ఉత్తరాంధ్రలో తిరిగిన తరువాత తెలిసిందేమంటే జరిగిన అన్యాయాలు కానీ, నష్టాలు కానీ ఆ ప్రాంతంలో చాలా ఎక్కువగా ఉన్నాయి. జలయజ్ఞంలో ఖర్చు పెట్టిన లక్ష కోట్లలో పాపం ఉత్తరాంధ్రకి షేర్ కూడా చాలా తక్కువగా ఉంది. అవన్నీ కూడా సరిదిద్దాల్సిన అవసరం ఉంది. ఖచ్చితంగా 5 వేల ఎకరాల ఆయకట్టు సాగు చేసుకోవాలి. ఏజెన్సీలంతా కూడా గత 4 సంవత్సరాలలో చేతులెత్తేసి కూర్చున్నారు. దోచుకున్న వాళ్లు వారి దారిన వారు వెళ్లిపోయారు. 4 సంవత్సరాలు పనులు పక్కన పడేసి జీ.వో నెం.13ను అబెయన్స్‌లో పెట్టటం జరిగింది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత వీరయ్య చౌదరిగారు, బషీర్‌గారు, సుబ్బ బి.ఎస్.ఎన్ రెడ్డిగారు, రెహమాన్ గారు, ఇట్లా ఒక 9 మంది ఎక్స్‌పర్ట్స్‌తో కూడిన ఒక కమిటీని ఆ ప్రాంతానికి పంపించి ఏవిధంగా పనులను మళ్లీ గాడి ఎక్కించాలన్నది ఆలోచించటం జరిగింది. శాసనసభ్యుల బాధ, ఆవేదన, రైతులు చెప్పే కష్టాలు, కడగండ్లు తెలుసుకొని ఆ చెరువులను బ్రీచ్ చేసి మొన్న వేలాది మంది ప్రజలను కాపాడుకున్న పరిస్థితులు మీరు చూశారు. జలయజ్ఞంలో రూ.1,90,000 కోట్లకి టెండర్లు పిలిచిన విషయం పత్రికలో మీరందరూ చూశారు. తప్పకుండా శాసనసభ్యులు ఏదైతే హుద్ హుద్ తుపాను గురించి నా దృష్టికి తీసుకువచ్చారో వాటికి సంబంధించి ఏజెన్సీలు అంతా కూడా వెంటనే పనులు ప్రారంభించమని జీ.వో.నెం.22 కూడా ఇవ్వడం జరిగింది. వెంటనే పనులు ప్రారంభించమని ఆదేశాలు ఇచ్చాం. ల్యాండ్ అక్విజిషన్‌కి సంబంధించిన పనులు కూడా వేగవంతం చేస్తున్నాం. ఖచ్చితంగా 2016 మార్చినాటికి లేదా అ తరువాత వచ్చే జూన్ నాటికి ఏ ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. గౌరవశాసనసభ్యులు చెప్పినటువంటి ధవళేశ్వరం మెకానికల్ డివిజన్‌కి సంబంధించిన పనులు కూడా పరిశీలిస్తాం. ఉత్తరాంధ్ర ప్రాంతంలో చాలా బ్రహ్మాండమైన రిజర్వాయర్లు ఉన్నప్పటికీ కూడా ఐ.డి విషయంలో కానీ, గేట్ల విషయంలో కానీ అక్కడ జరుగుతున్న లోపాలన్నీ కూడా సరిదిద్దే చర్యలు చేపడతాం. మొన్న హుద్ హుద్ తుపాను వచ్చినపుడు వారంరోజులు తిరిగి అవన్నీ పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన చర్యలు కూడా తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చాం. బరివి చెరువు ఏదైతే ఉందో నేను కూడా ఆ చెరువును చూశాను. ఖచ్చితంగా దానికి సంబంధించిన పనులను కూడా వేగవంతం చేస్తాను. ఉత్తరాంధ్రలో

మూడు జిల్లాలలో హుద్ హుద్ తుపాను వల్ల జరిగిన నష్టాన్ని కానీ, వచ్చిన పనులు కూడా వేగవంతంగా, పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటాం.

MR.SPEAKER: Question No. 904, Minister for Irrigation.

**ప్రశ్న నెం. 904 (74)** **డంబాపూర్ ప్రాజెక్టు**

శ్రీ రమణ మూర్తి బగ్గు,
ఎం,ఎల్.ఏ.,

**గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

అ) మహేంద్ర తనయ నదిపై ఒడిశా ప్రభుత్వం దంబాపూర్ ప్రాజెక్టును అక్రమంగా నిర్మిస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా; అయితే అందుకు సంబంధించిన వివరాలేమిటి ;

ఆ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారులు ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారా ; అయితే, అందుకు సంబంధించిన వివరాలేమిటి ;

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమిటి?

**గౌరవనీయులైన సాగునీటి పారుదల శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు)**

అ) దంబాపూర్ (గ్రామం)వద్ద మహేంద్ర తనయ నదిపై ఒడిశా రాష్ట్రం తన వాటాలోనే మళ్లింపు మార్గాన్ని చేపట్టింది.

ఆ) అవునండీ, టెక్కలిలోని బి.ఆర్.ఆర్.వంశధార ప్రాజెక్టు, ప్రధాన కాలువ విభాగం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు 27.01.2015 తేదీన ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్: రమణమూర్తిగారు.

శ్రీ రమణ మూర్తి బగ్గు(నర్సన్నపేట): అధ్యక్షా, వంశధార నదికి మహేంద్రతనయ అనే నది ఉపనది. ఒడిశాలో దంబాపూర్‌లో అక్రమ నిర్మాణం జరిగితే శ్రీకాకుళం ప్రజలు నష్టపోతారు.

గత ప్రభుత్వాల అలసత్వం వల్లనే ఈ అక్రమ నిర్మాణాలు ఒడిశాలో జరిగాయి. ఈ ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెట్టి, న్యాయపరమైన చర్యలు తీసుకొని, ఇది అంతర్‌రాష్ట్ర సమస్య కాబట్టి, దీంట్లో అశ్రద్ధ వహించకుండా ఒక కమిటీని వేసి, కోర్టులో వాదనలు చేసి, స్టే తీసుకురావలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, దంబాపూర్ ప్రాజెక్టు ఏదైతే ఉందో అది ఒడిశాలో మన భూభాగానికి రావలసిన నీటిని రాకుండా అడ్డుకోబోయే ప్రక్రియ. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో టెక్కలి నుంచి ఇంజనీర్ వచ్చి చూశారని చెప్పారు తప్పితే అక్కడ ఏమి జరిగిందనేది కూడా మనకు విశదీకరించలేదు. 2014 డిసంబర్ 14వ తేదీన నేను అక్కడకు మొట్టమొదటగా వెళ్లి చూశాను, అక్కడ జరిగిన విషయాన్ని క్లియర్‌గా, ఆ ప్రాజెక్టు దగ్గరకు వెళ్లి ఆ ప్రాజెక్టు మొత్తాన్ని వీడియో తీసి జిల్లా కలెక్టరుగారికి కూడా చూపించాను. అప్పటివరకు మన ప్రభుత్వానికి కూడా తెలియదు. నేను జిల్లా కలెక్టరు గారికి విషయమంతా వివరించాను. దీని వలన మా పాతపట్నం నియోజకవర్గం లోని మిలియపుట్టి, హిరమండలం తదితర మండలాల్లో పూర్తిగా నీరు రాదు. సాగునీటి కొరత వలన పలాస, నందిగామ మండలాలకు కూడా చాలా ఇబ్బంది వస్తున్నది. దీని వలన మనకు ఆ ప్రాజెక్టు కింద రావలసిన నీటిని నష్టపోతామని తెలియజేయడం జరిగింది. వెంటనే జిల్లా కలెక్టర్‌గారి దగ్గరకు పంపించి ప్రాజెక్టు రిపోర్టు తెప్పించాము. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో మూడవ ప్రశ్నకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏంటి అంటే ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని అన్నారు. మన మీద ఒడిశా ప్రభుత్వం కట్టిస్తున్న నిర్మాణాలకి మనం పూర్తిగా పట్టించుకోకపోతే ఎలా అధ్యక్ష? మా నియోజకవర్గంలో సుమారుగా 50 నుంచి 60 గ్రామాలలో సాగునీరు, తాగునీరు అందకుండా ఉండే పరిస్థితి ఉంది. గౌరవ మంత్రిగారు మా గ్రామాలకు వచ్చినప్పుడు స్వయంగా ఫొటోలుతో సహా ఇచ్చాను. ఇప్పుడు ప్రశ్న అడిగినప్పుడు చాలా బాధ్యతారహితంగా చెప్పారు. గౌరవ మంత్రిగారికి నేను మీ ద్వారా కోరేది ఏమిటంటే అసెంబ్లీ సమావేశాలు అయిన వెంటనే, ఒడిశా మంత్రులతో, ఒడిశా ముఖ్యమంత్రితో మన ముఖ్యమంత్రికి చాలా సంబంధాలు ఉన్నాయి. కాబట్టి నేను మీ ద్వారా కోరేదేమంటే **(బెల్)** ఒడిశా గవర్నమెంట్‌తో మాట్లాడి ఏదైతే పనులు జరుగుతున్నాయో, ఆ పనులను వెంటనే ఆపించాలని, మన వాటా మనం తెచ్చుకోవడానికి కావలసిన ప్రక్రియ ప్రారంభించాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం)ః అధ్యక్షా, జిల్లా అధికారులు ఈ విషయాన్ని మా దృష్టికి తీసుకురాగానే సంబంధిత అధికారులను కూడా ఆ ప్రాంతానికి పంపించి వాస్తవాలు తెలుసుకోవడం జరిగింది. తప్పకుండా మా టెక్నికల్ కమిటీని పంపించి మన రాష్ట్ర రైతాంగ

ప్రయోజనాలు ఏమాత్రం దెబ్బతినకుండా అక్కడ జరుగుతున్న కట్టడాలను మరోసారి పరిశీలించి తప్పకుండా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Question No. 697, Minister for Forest and Environment

**ప్రశ్ననెం.697(75) ఎచ్చెర్ల నియోజకవర్గంలో భూగర్భ జలాలు కలుషితమగుట**

శ్రీ కలమట వెంకట రమణ మూర్తి,
ఎం.ఎల్.ఏ.,

**గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర & సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

అ) ఎచ్చెర్ల నియోజకవర్గంలోని ఎచ్చెర్ల మరియు రణస్థల మండలాలలోని భూగర్భ జలాలు అక్కడ ఉన్న రసాయన పరిశ్రమల కారణంగా పూర్తిగా కలుషితమైన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ;

ఆ) వాయుకాలుష్యం మరియు కలుషిత నీటి వినియోగం కారణంగా ప్రజలు ఊపిరితిత్తులు, చర్మ మరియు స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు గురవుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందా;

ఇ) అయితే, కాలుష్యాన్ని మరియు వ్యాధులను నివారించడానకి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి;

ఈ) ఈ ప్రాంతాలకు నాగావళి నది నుండి రక్షిత నీటిని సరఫరా చేయడానికి ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా?

**గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర & సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి, (బొజ్జల గోపాలకృష్ణారెడ్డి) :**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) అవునండీ.

శ్రీ కె. వెంకట రమణమూర్తి(పాతపట్నం) : అధ్యక్షా, ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఎచ్చెర్ల మరియు రణస్థలం మండలాలలో పరిశ్రమల వలన పూర్తిగా వాయు కాలుష్యం, జల కాలుష్యం ఉంది. భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయాయి. ఎందుకంటే పరిశ్రమలకు కావలసిన ఉత్పత్తులను ప్రాసెస్ చేయడానికి 500 అడుగుల లోపలకు వెళ్లి వాటర్ తీసుకుని, పూర్తిగా అక్కడ సాగునీరు, తాగునీరు లేకుండా అయిపోయే పరిస్థితి వచ్చింది. అరబిందో, రెడ్డీస్, ఆంధ్రా అర్గానిక్స్, చెరాకో, పిస్టర్, నాగార్జున అగ్రి కాం, యునైటెడ్ బెవరేజస్ తదితర కంపెనీల వలన ఈ మూడు మండలాల్లోని ప్రజలు పూర్తిగా వాయు కాలుష్యం వల్ల నష్టపోయారు. ఈ వ్యర్థాలను నిర్మూలన చేయకపోవడం వలనే భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమయ్యాయి.

అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఇప్పుడు ఈ ఫార్మా కంపెనీలన్ని తెచ్చి మా శ్రీకాకుళం జిల్లాలో పెడతారు. అక్కడ ఏమీ పొల్యూషన్ లేదని మంత్రిగారు సమాధానం ఇచ్చారు. అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా తప్ప, రాష్ట్రంలో ఇంకా జిల్లాలు లేవా?

అధ్యక్షా, ఏదైతే ఫార్మా కంపెనీల వల్ల అనారోగ్యం వస్తుందో, అలాంటివన్నీ తీసుకువచ్చి మా శ్రీకాకుళం జిల్లాలో పెట్టారు. మంత్రి గారు అన్ని ప్రశ్నలకీ లేదండి, లేదండి, ఉత్పన్నం కాదండి అన్నారు. అంటే మా ప్రాంతంలో వాయు కాలుష్యం, వ్యాధులు, నివారణ చర్యలు ఏమిటంటే ఈ పశ్నలకి ఉత్పన్నం కాదండి అన్నారు. ఆ ప్రాంతంలో పొల్యుషన్ లేదని కదా మీ ఉద్దేశం. అక్కడకు హౌస్ కమిటీని కూడా తీసుకువెళ్లండి. అక్కడ ప్రాంతాన్ని పరిశిలింపచేయండి. అక్కడ పొల్యుషన్ ఉందా లేదా అని మీరే హౌస్ కమిటీ ద్వారా నిర్ధారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని నేను కోరుతున్నాను.

ఇక్కడకు నాగావళి నుంచి నీరు తెచ్చే ప్రతిపాదన ఉందా అంటే అవునండి అన్నారు. ఒకవేళ తెస్తే ఎన్ని రోజులకు తెస్తారు? ఎప్పుడు తెస్తారు? ఎప్పుడు ఆ ప్రాంతాన్ని నీరు తెచ్చే ప్రతిపాదన చేస్తారని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి(శ్రీకాళహస్తి) : అధ్యక్షా, అక్కడ దాదాపు 9 పరిశ్రమలు ఉన్న మాట వాస్తవం. అయితే అవి ఎక్కడా వాయు కాలుష్యం గాని, నీటి కాలుష్యం కాని చేసే పరిస్థితి లేదు. వాస్తవంగా నీరు అడుగంటి పోతున్నాయి. నీళ్ళు లేవు అంటే, అది రాష్ట్రమంతటికీ సంబంధించిన విషయం. అయితే వచ్చిన రిపోర్ట్సు ప్రకారం Ambient air quality monitoring system at Pidi Bhimavaram ఎక్కడా మీరు చెప్పినట్టు లేదు. మీకు ఏదైనా పర్టిక్యులర్

ఇన్‌ఫర్మేషన్ ఉంటే చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. అదేవిధంగా రెండు మండలాలలో ఈ నాగావళి రివర్ నుంచి నీరు తీసుకువచ్చే Rural water supply scheme లో...అది మాకు సంబంధం లేనప్పటికీ... (ఈ సందర్భంల్లో వైఎస్సార్ పార్టీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు.) కానీ వాళ్లు వాటికి నీరు ఇచ్చేటటువంటి కార్యక్రమం చేపడుతున్నారు. ఎచ్చెర్ల మండలంలో Detailed project report has been prepared for 26 Crores అదేవిధంగా రణస్థలం మండలంలో రూ.90కోట్లు Detailed project report తయారు చేశారు. ఆవిధంగా safety కి 171 quality affected scarcity habitations covering 62 habitations of laberu and 109 habitations of Ranasthala Mandal with Nagavali river at source. అది వాళ్లు prepare చేశారు. వాళ్లు పంపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది. లేకపోతే కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉంటే కేంద్ర ప్రభుత్వానికి పంపించి తగిన చర్యలు తీసుకుంటాము. వాళ్లతో కూడా మానిటర్ చేస్తాము. పొల్యూషన్ కావడం లేదు. అయితే తాగునీరు ఇవ్వాల్సిన అవసరం ఉంది. అన్ని చోట్ల ఇచ్చినట్లు అక్కడ కూడా ఇవ్వవలసిన అవసరం ఉంది. నీరు తప్పకుండా ఇస్తాము.

మిస్టర్ స్పీకర్‌: ఓ.కే. రమణమూర్తిగారూ, ఎస్..

శ్రీ కలమట వెంకట రమణమూర్తి(పాతపట్నం): అధ్యక్షా, మాకు సంబంధం లేదు అని తేల్చేశారు. మొదట 200, 250 అడుగుల వరకూ నీరు ఉంటుంది. ఇవాళ ఈ కంపెనీల వల్ల 500 అడుగుల లోనికి నీరు దిగిపోయింది.

......

ఇంకో మాట అధ్యక్షా, అదేవిధంగా కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఆ యాజమాన్యాలకు కనీసం తాగునీరు ఇవ్వాల్సిన బాధ్యత లేదా? ఇంకొక ముఖ్యమైన విషయమేమంటే ఈ పరిశ్రమల ప్రధాన కేంద్రాలన్నీ హైదరాబాదులో వున్నందున వాళ్లు ట్యాక్సులు కూడా హైదరాబాదులోనే కడుతున్నారు. అంటే వాళ్లు కట్టే ట్యాక్సులు మాత్రం తెలంగాణ ప్రభుత్వానికి వెళ్లిపోతున్నాయి. కాని ఆ పరిశ్రమలకు సంబంధించిన పొల్యూషన్‌ను మాత్రం గౌరవ మంత్రి గారు మా శ్రీకాకుళం జిల్లాలో పెడుతున్నారు. అదీ మా ప్రాబ్లం. కానీ మంత్రిగారు పొల్యూషన్ లేదంటున్నారు. అందువల్ల దానికి సంబంధించిన వాస్తవాలు అందరికీ తెలియాలంటే ఒక సభా సంఘాన్ని వేయమని, తద్వారా అక్కడి ప్రజల కష్టనష్టాలను, ఇబ్బందులను తెలుసుకోమని నేను ఈ సందర్భంగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బగ్గు రమణమూర్తి(నర్సన్నపేట): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన మాటలు కొంతవరకు వాస్తవం. అక్కడి రెండు మండలాలలోని పరిశ్రమల వారు విచక్షణారహితంగా భూగర్భజలాలను వాడుకుంటున్నందువలన ఆ రెండు మండలాలలోని ప్రజలకు తాగునీరు

లభించక అనేక యిబ్బందులనెదుర్కొంటున్నారన్నది వాస్తవం. ఆ పరిశ్రమలను మూసెయ్యాలని మేం చెప్పం కాని కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి కింద తాగు నీరు, సాగునీరు అందించాల్సిన బాధ్యత ఆయా పరిశ్రమల యాజమాన్యాలకు, అలా ఇప్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. అట్లాగే శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటైన పరిశ్రమల వల్ల అక్కడి ప్రజలు పొల్యూషన్ బారిన పడుతున్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం లేదు. కాబట్టి అక్కడి పరిశ్రమల యాజమాన్యాలు అక్కడి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి(శ్రీకాళహస్తి): అధ్యక్షా, సభా సంఘం అవసరం లేదు. నేను సంబంధం లేదని అంటే.. అక్కడ పొల్యూట్ కావడం లేదని చెప్పాను. అయినా మానవతా దృక్పథంతో ఆయా పరిశ్రమల వాళ్లు అక్కడ నీళ్లివ్వాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను.

అయినా రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ భూగర్భజలాల పరిస్థితి ఎలా వుందో అందరికీ తెలిసిందే. వాళ్ల జిల్లాలో 500 అడుగులకు పోయిందన్నారు. మా జిల్లాలోని తంబళ్లపల్లి తదితర ప్రాంతాలలో వెయ్యి అడుగులకు పోతే కాని నీరు రావడం లేదు. ఇవాళ మన రాష్ట్రంలో వున్న పరిస్థితి గురించి వాళ్ల జిల్లాకు పక్కనే వున్న ఆర్‌డబ్ల్యుఎస్ మంత్రి గారికి కూడా తెలుసు. కాబట్టి అక్కడ తాగునీటికి కొరత లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**ప్రశ్న నెంబరు 964(76)　　　　రాష్ట్రంలో ఎ.పి.ఎస్.డబ్ల్యు.ఆర్. పాఠశాలల నిర్వహణ**

శ్రీ అయితాబత్తుల ఆనంద రావు ఎమ్ఎల్ఎ.,

**గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ & సాధికారత మరియు గిరిజన సంక్షేమ & సాధికారత శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;**

అ. రాష్ట్రంలోని ఎపిఎస్‌డబ్ల్యుఆర్ పాఠశాలలన్నింటిలో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా మరియు ఇతరత్రా అంశాలను ఒకే ఒక కాంట్రాక్టరుకు అప్పగించిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, కనీస సౌకర్యాల కొరత, సదరు కాంట్రాక్టరు నిర్లక్ష్యం మరియు గత ప్రభుత్వాల తప్పుడు నిర్ణయాల వలన కూడా ఎపిఎస్‌డబ్ల్యుఆర్ పాఠశాలలోని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవమేనా?

ఇ. సదరు ప్రభుత్వం చేసిన దోషపూరిత పనులను సరిదిద్దడం ద్వారా సదరు ఎస్‌సి విద్యార్థుల ఇబ్బందులను పరిష్కరించే అవకాశం ఉందా?

**సాంఘిక సంక్షేమ & సాధికారత మరియు గిరిజన సంక్షేమ &సాధికారత శాఖ మంత్రి (శ్రీ రావెల కిశోర్ బాబు) ః**

అ. లేదండీ.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ అయితాబత్తుల ఆనంద రావు (అమలాపురం)ః నమస్కారం అధ్యక్షా, ఇది ఎస్సీ విద్యార్థులకు సంబంధించిన చాలా ముఖ్యమైన ప్రశ్న. రాష్ట్రంలోని 13 జిల్లాలలో సమారుగా 77 గురుకుల పాఠశాలలో ఒక లక్షా 24 వేల మంది విద్యార్థినీ విద్యార్థులు నైవాసిక విద్యను అభ్యసిస్తున్నారు. ఈ గురుకుల విద్యా విధానాన్ని మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన స్వర్గీయ అన్న గారు ఎన్‌టి రామారావు గారికి, దానిని మరింత బలోపేతం చేసి అంకితభావంతో కొనసాగిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి దళిత ఎమ్మెల్యేల తరఫున నేను ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దళిత విద్యార్థులు వారిని ఎప్పటికీ మరచిపోరు. నా నియోజకవర్గంలోని గోడి గ్రామంలో బాలుర మరియు బాలికలకు చెందిన రెండు రెసిడెన్సియల్ పాఠశాలున్నాయి. అందులో చెరొక ఆరు వందల మంది చొప్పున పక్కపక్కనే వున్న రెండు క్యాంపస్‌లలో మొత్తం 1200 మంది విద్యార్థినీ విద్యార్థులు చదువుకుంటున్నారు. వాటికి సంబంధించిన భవనాల నిర్మాణ బాధ్యతను గతంలో వైద్య, ఆరోగ్య మౌలిక సదుపాయాల సంస్థగా వుండి ప్రస్తుతం ఎపిఈడబ్ల్యుఐడిసిగా మారిపోయిన సదరు సంస్థకు అప్పచెప్పడం జరిగింది. అయితే ఆ భవనంలో డ్రెయినేజీకి సంబంధించిన ఔట్‌లెట్ లేనందువల్ల ఆ డ్రెయినేజ్ వాటర్ అంతా ఒక చోట చేరిపోయి ఒక చెరువులాగా మారిపోయి దానివల్ల అక్కడ దుర్వాసనతో పాటు దోమలు కూడా విపరీతంగా ముసురుకోవడం వల్ల విద్యార్థులు చాలా అసౌకర్యానికి గురవుతున్నారు. ఇటీవల నేను ఆ క్యాంపస్‌ను నాలుగైదు సార్లు సందర్శించడం జరిగింది. ఒకేసారి సుమారుగా 50/60 మంది దళిత విద్యార్థినీ విద్యార్థులు అస్వస్థతకు గురైతే మేం వెళ్లి వాళ్లను, వాళ్ల తలిదండ్రులను ఓదార్చటం జరిగింది. అక్కడ అలా జరగడానికి కారణమేమంటే అక్కడి శానిటేషన్ మెయింటెనెన్స్, తదితర మౌలిక సదుపాయాలను గతంలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటుకు సంబంధించిన ఇంజనీరింగ్ విభాగం వారు చూసేవారు. కాని ప్రస్తుతం ఆ బాధ్యతను ఎపిఈడబ్ల్యుఐడిసికి అప్పగించటం జరిగింది. ఈ సందర్భంగా నేను గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకొచ్చే విషయమేమంటే భవన నిర్మాణాల బాధ్యతను వాళ్లకు అప్పగించి మెయింటెనెన్స్, మరమ్మతులు, శానిటేషన్ లాంటి పనులను మాత్రం సోషల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారికి

తెలియజేస్తున్నాను. ఈ వ్యవస్థ చాలా మంచిది. దీనిని ఇలాగే కొనసాగించాలని నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఎందుకంటే కార్పోరేట్ విద్యా విధానం మన రాష్ట్రంలో ప్రారంభం కాకముందే ఎన్టీ రామారావుగారు తీసుకొచ్చిన ఈ విద్యావ్యవస్థను మన ముఖ్యమంత్రి గారు మరింత బలోపేతం చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కొరముట్ల శ్రీనివాసులు(కోడూరు): అధ్యక్షా, రాష్ట్రంలోని రెసిడెన్సియల్ స్కూళ్లలో చదువుకునేది పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులే. అయితే ఆ స్కూళ్లలో శానిటేషన్ కాని, త్రాగు నీరు కాని చాలా దారుణంగా వున్నాయి. మొన్న మా జిల్లాకు సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి గారు సందర్శనకు వచ్చినపుడు మేం చాలా సంతోషపడ్డాము. ఆ తరువాత మళ్లీ నేను అక్కడికి వెళ్లినప్పుడు తాగునీటి పరిస్థితి దారుణంగా వుంది. నేను అధికారులతో మాట్లాడినప్పుడు పరిస్థితిని చక్కబరుస్తామని చెప్పినప్పటికీ అది ఆచరణలో అలాగే వుంది. అందువల్ల నేను బైటి వ్యక్తుల ద్వారా అక్కడ ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేయించడం ద్వారా తాగునీరు అందించడం జరుగుతున్నది. అట్లాగే భవన మరమ్మతులకు సంబంధించి గవర్నమెంటు నుండి బిల్లులు చెల్లించడం లేదన్న సాకుతో సంబంధిత కాంట్రాక్టర్లు ఆ పనులు చేపట్టడానికి ముందుకు రాని పరిస్థితులున్నాయి. ఇంతకు ముందు మిత్రులు చెప్పినట్లు సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ఇంజనీరింగ్ విభాగం ద్వారా ఆ పనులు చేయిస్తే బాగుంటుంది. అట్లాగే మెస్ ఛార్జీల విషయానికొస్తే మూడవ తరగతి నుండి ఏడవ తరగతి విద్యార్థులకు రూ.750 చొప్పున, ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు రూ.850 చొప్పున చెల్లిస్తున్నారు. అయితే ఈరోజు పెరిగిపోయిన నిత్యావసర వస్తువుల ధరల కారణంగా విద్యార్థులకు చెల్లిస్తున్న మెస్ ఛార్జీలను కూడా పెంచాల్సిన అవసరమున్నది. అట్లాగే వాళ్లకిస్తున్న రూ. 75 కాస్మెటిక్ ఛార్జీలను కూడా పెంచాల్సిన అవసరముంది. అదేవిధంగా రెసిడెన్సియల్ స్కూళ్లలో ప్రస్తుతమున్న శానిటేషన్‌ను కాని, తాగు నీటి సౌకర్యాన్ని కాని మరింతగా మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అట్లాగే హాస్టళ్లపైన, రెసిడెన్సియల్ స్కూళ్లపైన సరియైన పర్యవేక్షణ వుండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దివంగత నేత రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు సంబంధిత అధికారులను, మంత్రులను, ఎమ్మెల్యేలను సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఒక రోజు నిద్రించి అక్కడి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించటం జరిగింది. అదే పద్ధతిలో సంబంధిత మంత్రులు అక్కడ నిద్రించి సమస్యల పరిష్కారంపై తగు చర్యలు తీసుకోవాలని నేను మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్(తెనాలి): అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలు కాని, రెసిడెన్సియల్ పాఠశాలలు కాని బ్రహ్మాండంగా నడుస్తున్నాయని మనందరం అనుకుంటున్నాం. కాని ఈ మధ్య అధ్యాపకులు లేకుండా కొన్ని పాఠశాలలున్నాయన్న విషయం మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. బిల్డింగ్స్ కూడా

బ్రహ్మాండంగా కడుతున్నారు. అయితే అవి లో లైయింగ్ ఏరియాలో కడుతున్నందువల్ల లెవెలింగ్ లేకపోవడం వల్ల అక్కడ శానిటేషన్ పరిస్థితులు సక్రమంగా లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి వుంది. మూడవది ఏమంటే ఆ స్కూళ్లలో ఓపెన్ ప్లేస్ చాలా వుంటుంది కాబట్టి అక్కడ పిల్లలు ఆడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసిన అవసరముందని తెలియజేస్తున్నాను.

.....

శ్రీ రావెల కిశోర్‌బాబు(ప్రత్తిపాడు): అధ్యక్షా, గౌరవసభ్యులు హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరు గురించి లేవనెత్తిన అన్ని అంశాలను గమనించాను. గౌరవసభ్యులు ఆనందరావుగారు అమలాపురం నియోజకవర్గంలోని గోడి గ్రామంలోని బాలురు, బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో మెయింటెనెన్స్, శానిటేషన్, డ్రైనేజి సరిగా లేదనే విషయాన్ని సభ దృష్టికి తీసుకొచ్చారు. వైసీపీ శాసనసభ్యులు శ్రీ శ్రీనివాసులుగారు వారి నియోజకవర్గంలోని హాస్టల్ గురించి మా దృష్టికి తీసుకొచ్చారు. మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీల గురించి చెప్పారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్‌గారు హాస్టళ్ల భవనాలు బాగున్నాయి కానీ అధ్యాపకులు లేరని, క్రీడా సౌకర్యాలు కల్పిస్తే మంచిదని చెప్పినందుకు వారికి ధన్యవాదాలు. హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరు గురించి చెప్పిన విషయాలు ఐసోలేటెడ్ ఇన్సిడెంట్స్ కాదు. గత ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ బలహీనపరచింది. అవినీతి, అసమర్థతవలన, చిత్తశుద్ధి లేకపోవడం వలన దురదృదష్టవశాత్తు పేద, బడుగు బలహీనవర్గాలకు చెందిన హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల వ్యవస్థను కూడా బలహీనపరచారు. అక్కడ కూడా అవినీతి వేళ్లూనుకొని పిల్లల భవిష్యత్తును అంధకారంలో పడవేశారు. ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారి పరిపాలనా కాలంలో జరిగింది....

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నుంచి అంతరాయం)

వాటినన్నింటినీ సరిచేసి గాడిలో పెట్టి, వ్యవస్థలను కూడా గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నాం. నేను స్వయంగా చాలా హాస్టళ్లకు, రెసిడెన్షియల్ పాఠశాలలకు వెళ్లాను, అక్కడి విద్యార్థులతో కలిసి భోజనం చేశాను. నేను కూడా విద్యార్థి దశలో హాస్టల్‌లో చదువుకొన్నాను. ఆ రోజులలో ఇలాంటి సౌకర్యాలు కూడా లేని పరిస్థితి. నేను 1987లో ఐఏఎస్‌గా ఎంపికై 25 సంవత్సరాలు పనిచేశాను. ఇప్పుడు వ్యవస్థలన్నింటినీ గాడిలో పెడుతున్నాం. కడప జిల్లాలో గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లుగా పరిస్థితి చాలా దారుణంగా ఉంది. పది మంది విద్యార్థులకు, ఆరుగురు విద్యార్థులకు ఒక హాస్టల్... రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారి పార్టీకి చెందిన శాసనసభ్యులు ఎక్కడ హాస్టల్ కావాలంటే అక్కడ హాస్టల్, ఒక వ్యక్తికి ఉద్యోగం కల్పించాలంటే ఆ వ్యక్తి ఇంట్లో ఒక హాస్టల్ పెట్టి ఆ కుటుంబమంతా ఆ హాస్టల్ మీద బతకడానికి

ఏర్పాటుచేశారు. అటువంటి హాస్టళ్లన్నింటినీ మూసివేస్తున్నాం. హాస్టళ్లన్నింటినీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని చరిత్రాత్మక నిర్ణయాన్ని ముఖ్యమంత్రిగారు తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని మేం అమలుచేసి హాస్టల్ విద్యార్థులకు కార్పోరేట్ విద్యను పేద, బడుగు బలహీన విద్యార్థులకు అందించి వారిని ప్రయోజకులుగా చేయాలని మా ప్రభుత్వ ఉద్దేశం. ధరలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఇచ్చే మెయింటెనెన్స్ ఛార్జీలు, మెస్ ఛార్జీలు సరిపోవడంలేదని గౌరవసభ్యులు చెప్పారు. అందుకు ప్రస్తుతం మేం కొత్త ప్రతిపాదన తీసుకొచ్చాం. ధరల పెరుగుదల సూచీకి అనుగుణంగా ధరలు పెరిగినపుడు ఆటోమేటిక్‌గా మెయింటెనెన్స్ ఛార్జీలు, డైట్ చార్జీలు కూడా పెరగాలనే ప్రతిపాదనను మొట్టమొదటిసారిగా ఆర్థికశాఖకు పంపించాం. ఆ విధంగా మేం చరిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకొన్నాం. మన టీవీ ద్వారా నేను లక్ష మంది విద్యార్థులతో నెలకొకసారి మాట్లాడుతున్నాను. నిన్న గుంటూరులో దాదాపు 3000 మంది పదవ తరగతి విద్యార్థులకు ప్రముఖ సైకాలజిస్టు డా. పట్టాభిరాం గారితో కౌన్సెలింగ్ ఇప్పించాం. పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నందున వారిలో ధైర్యం, స్ఫూర్తిని నింపాలని, వారిలో నమ్మకం, విశ్వాసం పెంచాలని చేపట్టడం జరిగింది. గాడి తప్పిన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం. గతంలో ఉన్న అసమర్థ పరిపాలనను సరిచేసి సమర్థవంతంగా పాలన చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. అవినీతిని ఉక్కుపాదంతో అణచివేసి గత ప్రభుత్వంలో ముఖ్యంగా రాజశేఖరరెడ్డిగారి పరిపాలనా కాలంలో జరిగిన అవినీతిని నిర్మూలిస్తున్నాం. రాజశేఖరరెడ్డిగారిని "దివగంత మహానేత" అంటున్నారు, వారు "మహా మేత" మాత్రమే. గాడితప్పిన వ్యవస్థలన్నింటినీ సరిచేసి పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఇవ్వడానికి కార్పోరేట్ స్థాయి విద్యను అందించడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు చేస్తున్న ప్రయత్నాలు విజయవంతం చేసి భారతదేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలుపుతామని, నాగరికమైన రాష్ట్రంగా దారి చూపిస్తామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**ప్రశ్న నెంబరు.945(80)** **సముద్రతీర ప్రాంతంలో తాగునీటి కొరత**

శ్రీ గొల్లపల్లి సూర్యారావు, ఎమ్మెల్యే

**గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా శాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా;**

అ) రాష్ట్రంలో సముద్రతీర ప్రాంతంలోని ప్రజలు సంవత్సరం పొడవునా తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

ఆ) రక్షిత తాగునీటిని అందించడానికి ప్రారంభించిన ఎన్‌టిఆర్ సుజల స్రవంతి పథకాన్ని తీరప్రాంతంలోని గ్రామాలన్నింటికి వర్తింపచేయడమయిందా;

ఇ) అయితే, రాజోలు నియోజకవర్గంలో ఏర్పాటుచేసి ఎన్‌టిఆర్ సుజల స్రవంతి యూనిట్ల సంఖ్య ఎంత?

ఈ) రాబోయే వేసవి కాలంలో తాగునీటి కొరతను అధిగమించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా శాఖ మంత్రి (శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు):**

అ) లేదండీ, కోస్తా తీర ప్రాంతంలో భూగర్భ జలాలు క్షీణించినందున వేసవి కాలంలో ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. శాశ్వత చర్యగా 13వ ఆర్థిక సంఘం గ్రాంట్ల కింద సిపిడబ్ల్యుఎస్ పథకాలను చేపట్టడమవుతున్నది.

ఆ) మొదటి దశలో రాష్ట్రంలోని నీటి నాణ్యత లోపించిన జనావాసాలన్నింటికి వర్తింపజేయడానికి “ఎన్‌టిఆర్ సుజల పథకం“ ప్రతిపాదించడమయింది. అందువలన ఉప్పునీరు కారణంగా తాగదగు నీరు లేనట్టి తీరప్రాంత గ్రామాలకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయడమవుతుంది.

ఇ) రాజోలు నియోజకవర్గంలో ఇప్పటివరకు 5 ప్లాంట్లను స్థాపించడమయింది. 2015-16 సంవత్సరంలో మరో 15 జనావాసాలకు వర్తింపజేయడానికి ప్రణాళికను రూపొందించడమయింది.

ఈ) రాబోయే వేసవికాలం కోసం రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్యను ఎదుర్కోవడానికి 10,196 సమస్యాత్మక జనావాసాలను తగురీతిగా గుర్తిస్తూ రవాణా, ప్రైవేట్ వనరులను అద్దెకు తీసుకోవడం, బోరుబావులు/బహిరంగ బావుల ఫ్లషింగ్/లోతుగా తవ్వడం మరియు వేసవి నిల్వ ట్యాంకులలో నీటిని నింపడం వంటి సత్వర తాత్కాలిక చర్యలను చేపట్టడానికి రూ.123.54 కోట్ల మొత్తంతో 2015 ఆగంతుక ప్రణాళికను రూపొందించడమయింది. అంతేగాక, ఆగంతుక ప్రణాళిక అమలుకోసం 2015 మార్చి వరకు 13 జిల్లాలకు రూ.40.00కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమైంది.

శ్రీ జి.సూర్యారావు(రాజోలు): అధ్యక్షా, మన రాష్ట్రంలో నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకు బంగాళాఖాతం వెంబడి చాలా నియోజకవర్గాలున్నాయి. వాటిలో తూర్పు గోదావరి జిల్లాలోని రాజోలు నియోజకవర్గం కూడా ఉంది. మా నియోజకవర్గానికి ఒక పక్కన బంగాళాఖాతం, ఇంకొకపక్కన వశిష్ట నది, మరొకపక్కన గోదావరి ఉపనది అయిన వైనతేయ నది ఉంది. 20

కి.మీ.ల తీరప్రాంతం ఉన్న మా నియోజకవర్గంలో సముద్రతీరం వెంబడి 30 గ్రామాలున్నాయి. మా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఉప్పునీటి కయ్యలు మాత్రమే బయటపడుతుంటాయి. సాధారణంగా చప్పనీరు గానీ, తియ్యటి నీరు గానీ లభ్యమయ్యే గ్రామం ఒక్కటి కూడా లేదు. ఈ మధ్య గౌరవ ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తే సుమారు రూ.12 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్రాంతంలోని సుమారు 30 గ్రామాలు సముద్రతీరం వెంబడి ఉన్నాయి. తీరప్రాంతంలో ఉన్న నీటి ఎద్దడి గురించి ఆయా గ్రామాల ప్రజలు నాకు రోజూ ఫోన్లు చేస్తుంటారు. సమస్య తీవ్రతను బట్టి అధికారులను ఆయా గ్రామాలకు పంపించాను. రాజోలులాంటి భయానకమైన పరిస్థితులున్నటువంటి నియోజకవర్గం బహుశా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో నియోజకవర్గం లేదు. తూర్పు గోదావరి జిల్లాలోని 19 నియోజకవర్గాలలో నీటిఎద్దడి కలిగినది ఒక్క రాజోలు నియోజకవర్గం మాత్రమే.

.....

అందుచేత ఈ చిన్న ప్రాంతాన్ని వారు తలుచుకుంటే యుద్ధప్రాతిపదికన సంవత్సరం, సంవత్సరంనర లోపు వారు ఆదుకోగలరు. మరీ ముఖ్యంగా కిలోమీటర్ల తరబడి నడిచి వెళ్లినా మంచినీళ్లు దొరికే పరిస్థితి లేని ప్రాంతం. అక్కడ ఏ గ్రామంలోనైనా కాస్త త్రవ్వుదామని ప్రయత్నం చేస్తే ఉప్పు నీరే పడుతుంది. అందుచేత మంచి నీటి ఎద్దడి నుంచి నివారించడానికి ప్రత్యేకమైన పరిస్థితుల్లో మంత్రి గారు ఈ గ్రామాలను దత్తత తీసుకొని ఈ ప్రాంతాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం దగ్గర ఏదైనా ప్రతిపాదనలు ఉన్నాయా అని ప్రశ్న వేస్తే ఉన్నాయని వారు సమాధానం చెప్పారు. కాబట్టి దయచేసి ఆ ప్రతిపాదనలను వెంటనే అమలు చేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ తోట త్రిమూర్తులు(రామచంద్రాపురం) ః అధ్యక్షా రక్షిత మంచినీటి పథకం అనేది గౌరవ సభ్యులు సూర్యారావు గారు చెప్పినట్లు, తీర ప్రాంతంలో ఉన్న గ్రామాలన్నీ ఉప్పు నీటితో చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఉన్నాయి. మా నియోజకవర్గానికి సంబంధించి కూడా సిపిడబ్ల్యుఎస్ స్కీమ్స్‌ను గతంలో కొన్ని గ్రామాల నుండి, గంగవరం మండలం మల్లవరం, కోటిపల్లి, రామచంద్రాపురం మండలం తాటిపల్లి, హసనబాద, కాజులూరు మండలం కాజులూరు తదితర గ్రామాల నుంచి సిపిడబ్ల్యుఎస్ స్కీములను అయిదారు గ్రామాలను కలుపుకొని ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలను గతంలో పంపించడం జరిగింది. గత ప్రభుత్వంలోనే వీటిని శాంక్షన్ చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఏ విధమైన శాంక్షన్స్ రాలేదు. తప్పనిసరిగా ఆ స్కీములన్నింటినీ మంజూరు చేసి, ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల యొక్క మంచినీటి ఇబ్బందులను తొలగించాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను. మరొక విషయమేమంటే అక్కడ రొయ్యల చెరువులను త్రవ్వడం వలన భూగర్భ జలాలు పాడైపోయి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీని మీద తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పులపర్తి రామాంజనేయులు(భీమవరం) : అధ్యక్షా మా భీమవరం నియోజకవర్గం కూడా సముద్ర తీర ప్రాంతంలో ఉంది. మా ప్రాంతంలో త్రాగునీటి చెరువులు వేసవి కాలం వచ్చేసరికి ఉప్పునీరుగా మారిపోయే ప్రమాదం ఉంది. రక్షిత మంచి నీటి పథకాలనేవి ఆ గ్రామాల్లో పని చేయదు, వేరే గ్రామం నుంచి పంప్‌చేసి సిపిడబ్ల్యుఎస్ స్కీము ద్వారా పంపిస్తేనే గానీ ఆ గ్రామాలకు మంచినీళ్లను ఇచ్చే పరిస్థితి లేదు. కొన్ని గ్రామాల్లో అయితే చెరువులను త్రవ్వుతారు. ఎంతో కష్టపడి మంచినీళ్లతో నింపుతారు. మార్చి నెల వచ్చేటప్పటికీ ఆ చెరువులో నీళ్ల ఉప్పు నీళ్లుగా మారిపోతాయి. మరి ఇటువంటి ప్రాంతాలకు సిపిడబ్ల్యుఎస్ స్కీములను తప్పకుండా ఏర్పాటు చేయాలి. మరొక ముఖ్యమైన విషయమేమంటే, గ్రామ ప్రాంతాల్లో ఈ స్కీములను అమలు చేస్తున్న చోట స్లోశాన్డ్ ఫిల్టర్లను పెడుతున్నారు. స్లోశాన్డ్ ఫిల్టర్లు గోదావరి నీరు ప్రవహించే మా ప్రాంతంలో పని చేయడం లేదు. వాటికి ఆర్ఎస్ఆర్ ఫిల్టర్లను పెట్టి ప్రతి గ్రామానికి కూడా నాణ్యమైన మంచినీటిని అందించే విధంగా ఏర్పాటు చేయాలి. అయితే మైక్రో ఫిల్టర్లను పెడుతున్నారు. ఆ మైక్రో ఫిల్టర్లు గోదావరిలో ఎక్కడా పని చేయవు. అదొక పెద్ద బూస్టు, మోసం, ఆ ఫిల్టర్లను ప్రభుత్వం వెంటనే బ్యాన్ చేయాలి. ప్రతి చోట కూడా ఆర్ఎస్ఆర్ ఫిల్టర్లను ఏర్పాటు చేసి మా తీర ప్రాంతంలో ఉన్న మంచినీటి ఇబ్బందిని శాశ్వతంగా పరిష్కరించడానికి సిపిడబ్ల్యుఎస్ స్కీములను ఏర్పాటు చేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చింతకాయల అయ్యన్న పాత్రుడు(నర్సీపట్నం) : అధ్యక్షా మన రాష్ట్రంలో సముద్ర తీర ప్రాంతంలో తొమ్మిది జిల్లాలు ఉన్నాయి. ఈ తొమ్మిది జిల్లాల్లో మాకు ఉన్న సర్వే ప్రకారం 1406 హ్యాబిటేషన్స్‌లో ఉప్పునీటి ప్రభావం ఉంది. ఈ 1406 హ్యాబిటేషన్స్‌కి సంబంధించి ప్రభుత్వం ఒక మాస్టర్ ప్లాన్‌ను తయారు చేయడం జరిగింది. దాని కోసం 13వ ఆర్థిక సంఘం నిధులను కూడా మంజూరు చేయడం జరిగింది. మొత్తం ఈ 1406 గ్రామాల్లో 63 పనులను చేపట్టడం జరిగింది. దీని కోసం రూ.425 కోట్లను మంజూరు చేయడం జరిగింది. ఇప్పటివరకు 19 పనులను పూర్తి చేశాము, మిగిలిన పనులను ఈ జూన్‌లో పూర్తి చేసి సాధ్యమైనంత వరకు అన్ని గ్రామాలకు మంచి నీటిని అందించాలని ప్రయత్నం చేస్తున్నాం. అదే కాకుండా ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఎన్‌టిఆర్ సుజల స్రవంతి పథకం క్రింద వెయ్యి హాబిటేషన్స్‌లో ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ హాబిటేషన్స్‌లో కూడా ముఖ్యంగా ఉప్పునీటి ప్రభావం ఉన్న ప్రాంతాలకు మొదటి ప్రాధాన్యతనివ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. దాంట్లో భాగంగా ఈ సంవత్సరం రాజోలు ప్రాంతంలో 15 హ్యాబిటేషన్స్‌లో ఎన్‌టిఆర్ సుజల స్రవంతి పథకాన్ని ఏర్పాటు చేస్తామని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. అదేవిధంగా గౌరవ సభ్యులు శ్రీ తోట త్రిమూర్తులు గారు, భీమవరం ఎమ్మెల్యే గారు కూడా కొన్ని సూచనలు చేయడం జరిగింది. ఈ సంవత్సరం క్రొత్తగా సిపిడబ్ల్యుఎస్ స్కీములను తీసుకుంటున్నాము. దానికి బడ్జెట్‌ను కూడా కేటాయిస్తున్నాము. త్వరలోనే స్లాక్

మీటింగ్ ఉంది, స్లాక్ మిటింగ్‌లో ఈ స్కీమ్స్ అన్నీ మంజూరు చేసి రాబోయే సంవత్సరంలో సిడబ్ల్యుఎస్ స్కీములకు ప్రాధాన్యతనిస్తామని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

## ANNOUNCEMENT

గౌరవ సభాపతి : చిన్న అనౌన్స్‌మెంట్. మన గౌరవ సభ్యులందరికీ సెల్ ఫోన్స్ ఉన్నాయి, ఐపాడ్స్ ఉన్నాయి, ల్యాప్‌టాప్స్ ఉన్నాయి, అందరికీ అన్ని అప్లికేషన్స్‌ని ఉపయోగించడం పైన అవగాహన ఉండదు. కాబట్టి అలాంటి వాళ్ళ నేర్చుకోవడం కోసం ఈ రోజున గూగుల్ కంపెనీ వాళ్ళ ఒక టీమ్ ఆఫ్ ఆఫీసర్స్‌ని మన దగ్గరకు పంపిస్తున్నారు. బేసిక్స్ దగ్గర నుంచి మనకు కావాల్సిన అన్ని వివరాలను వాళ్ళ చెబుతారు. వీటన్నింటినీ పూర్తిగా వినియోగించడం, ఇంటర్‌నెట్‌ని ఉపయోగించడం, మనకు ఉన్న సందేహాలను నివృత్తిచేసుకోవడానికి ఒక అవకాశంగా దీనిని మనం సద్వినియోగం చేసుకోవాలి. సభ్యులకు లంచ్ కూడా ఇక్కడే ఏర్పాటు చేస్తున్నాము. మూడు గంటల నుండి ఒక గంట పాటు అవగాహన కార్యక్రమం ఉంటుంది. తర్వాత ఇంటరాక్ట్ సెషన్ ఉంటుంది. దీనిని కమిటీ హాల్ నెం.1 లో ఏర్పాటు చేశాము. దయచేసి సభ్యులందరూ దీనిని ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతున్నాను.

Papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

## PAPERS LAID:

1. "A copy of 30th Annual Report of Andhra Pradesh Handicrafts Development Corporation Limited for the year 2010-2011 as required under Section 619-A(3) of the Companies Act, 1956."

గౌరవ సభాపతి : రూల్-344 క్రింద నిన్న చేపట్టిన నదుల అనుసంధానం అంశాన్ని ఇప్పుడు కొనసాగిద్దాం. సిఎం గారు బయటకు వెళ్లాల్సి ఉంది. ఈ అంశం అయిపోయిన తర్వాత జీరో అవర్‌ను తీసుకుందాం. జగన్మోహన్ రెడ్డి గారూ..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి(పులివెందుల) : అధ్యక్షా, పట్టిసీమకు సంబంధించిన డిస్కషన్ అధ్యక్ష. నేను చెప్పే పాయింట్లను అధికార పక్షం చాలా జాగ్రత్తగా వింటే ప్రజలకు మంచి జరుగుతుంది. దయచేసి గొడవలు చేయడానికి కాకుండా వినడానికి సమయాన్ని కేటాయించమని కోరుతున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్ కూడా ఇవ్వాలి. గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ రాయలసీమకు సంబంధించిన అంశం, రాయలసీమ ట్రైబ్యునల్స్‌కి సంబంధించి, రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన ట్రైబ్యునల్స్‌లో ఆ దివంగత నేత డా.వైఎస్ రాజశేఖరరెడ్డి గారు చేసిన పనులను కూడా వక్రీకరిస్తూ తప్పు పట్టారు. చర్చను మొదలుపెట్టే ముందు రెండు నిమిషాలు క్లారిఫికేషన్ కూడా ఇవ్వవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఇది రికార్డ్స్‌లో ఉండాలి. ఆ దివంగత నేత ప్రియతమ నాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి గారు ఎవరూ ఊహించని విధంగా రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది, రైతు బాగుండాలంటే వ్యవసాయానికి నీళ్లు ఇవ్వగలిగితేనే రైతు కళ్లల్లో ఆనందం ఉంటుందని గట్టిగా నమ్మారు. ఆ దివంగత నేత ప్రాజెక్టులను ఎట్టి పరిస్థితుల్లో కూడా నిర్మించాలి, కర్నాటక వాళ్లు బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ దగ్గరకు వెళ్లి గతంలో 1997లో సుప్రీం కోర్టు జడ్జిమెంట్ అన్నది... ఆ కేసులకు సంబంధించి ఇచ్చిన సుప్రీం కోర్టు జడ్జిమెంటును కోట్ చేస్తూ, ఈ సుప్రీం కోర్టు జడ్జిమెంటు ప్రకారం ప్రాజెక్టులను కట్టడానికి వీల్లేదని ఆర్గ్యూ చేసినప్పుడు, ఆ దివంగత నేత బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్‌కు మంత్రి గారు చూపించిన ఆ లేఖను ఇచ్చారు.

అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం గమనించాలి. 1997వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సుప్రీమ్ కోర్టు నందు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం నీటికి సంబంధించి ఒక కేసును నమోదు చేసింది. ఆ కేసు నంబర్ O.S. 1గా సుప్రీమ్ కోర్టు నందు నమోదైంది. ఆ కేసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని, మహారాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు కేంద్ర ప్రభుత్వాన్ని రెస్పాండెంట్స్‌గా పేర్కొనబడింది.

అధ్యక్షా, 1997వ సంవత్సరంలో సుప్రీమ్ కోర్టు నందు ఆ కేసు నమోదైనప్పుడు, ఆ కేసుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అంటే ఇదే చంద్రబాబునాయుడుగారి నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఆనాడు సుప్రీమ్ కోర్టులో రెస్పాండెంట్‌గా ప్రభుత్వ వాదనను ఫైల్ చేశారు. ఆరోజున ప్రభుత్వం తరఫున వాదనను వినిపించారు. ప్రభుత్వ వాదన ఏమిటంటే, "It has been further averred that in view of clause 5(c ) of the final order which has been notified in the official gazette. Section 5 ( c ) has been quoted Sir.

అధ్యక్షా, క్లాజ్ 5 (c)ని కోట్ చేశారు.

"The State of Andhra Pradesh is entitled to use any water which may be flowing into the river Krishna so that the same would not be wasted by entering into the sea. Prayer for injunction to the State of Andhra Pradesh is going ahead with several projects is not entertainable"

అంటే, ఆరోజు O.S. 1 నందు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం స్కీమ్ - బి ని నోటిఫై చేసి రద్దు చేయమని చెప్పి అడిగిన O.S. 1 నందు ఆర్డర్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెస్పాడెంట్ అయింది. ఆ తరువాత ఆల్‌మట్టి డ్యామ్‌కు సంబంధించి O.S.1కు subsequentగా మరల మన రాష్ట్ర ప్రభుత్వం O.S.2 గా మరో కేసును సుప్రీమ్ కోర్టు నందు నమోదుచేసింది. రెండు కేసులను కలిపి సుప్రీమ్ కోర్టు ఒకే జడ్జిమెంట్ ఇచ్చింది. సుప్రీమ్ కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌లోని పేరాగ్రాఫ్ నంబర్ 28 నందు స్పష్టంగా ఉంది. ఇదే సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ కాపీని మరల కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు ఉంచి నీటిపారుదల ప్రాజెక్టు నిర్మాణ పనులను నిలిపివేయమని గట్టిగా వాదిస్తే, అప్పుడు ఆనాటి దివంగతనేత, మన ప్రియతమ రాజశేఖరరెడ్డి గారు, ఆనాటి ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు O.S.1కు సంబంధించిన కేసులో రిప్లైస్‌కు క్లాజ్ 5 (సి) ని కోట్ చేశారో, అదే అంశంలోని సారాంశాన్నే మొన్న గౌరవ మంత్రి గారు సభలో చదివి వినిపించారు. ఎగ్జాక్ట్‌గా అదే సారాంశమే. ఆనాడు O.S.1 మరియు O.S.2 లో సుప్రీమ్ కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ కాపి నా వద్ద ఉంది. ఆనాడు చంద్రబాబునాయుడుగారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆనాడే కేంద్రంలో ఎన్.డి.ఏ. ప్రభుత్వం అధికారంలో ఉంది. అదే ఎన్.డి.ఏ. ప్రభుత్వంలో చంద్రబాబునాయుడుగారి తెలుగుదేశం పార్టీకి చెందిన నలుగురు పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రులుగా ఎన్.డి.ఏ.ప్రభుత్వంలో ఉన్నారు. ఆనాడు శ్రీ దేవగౌడ గారు భారత ప్రధానమంత్రిగా ఉన్నారు. అదే సమయంలోనే సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంట్ వచ్చింది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా...........

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి(పులివెందుల): వినండి మంత్రి గారు, అన్ని అంశాలకు కలిపి మీరు మళ్లీ క్లారిఫికేషన్‌లో చెప్పొచ్చు. మీకు అవకాశం వస్తుంది. ఈ విధంగా ప్రతి అంశంలో అడ్డుతగిలే ప్రయత్నం చేస్తే ఎట్లా? ప్రసంగం మొదట్లోనే అడ్డు తగిలే ప్రయత్నం చేస్తే ఎట్లా? మేం చెప్పేది కొద్దిగా వినండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్‌రెడ్డి గారు దయచేసి ఒక నిమిషం కూర్చోండి. మంత్రి గారు మాట్లాడతారు. దేవినేని ఉమామహేశ్వర రావు గారు మాట్లాడండి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం): అధ్యక్షా, అయిపోయిన పెళ్లికి మంగళా బాజాలు మోగించినట్లు ప్రతిపక్షనాయకుడు O.S.1 మరియు O.S. 2 కు సంబంధించిన సుప్రీమ్ కోర్టు కేసులను ప్రస్తావించారు. ఆ కేసుల్లో సుప్రీమ్ కోర్టు చాలా స్పష్టంగా తీర్పు చెప్పింది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మరియు మహారాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా కేంద్రప్రభుత్వాన్ని

సంప్రదించమని, నీటికి సంబంధించి ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసుకోమని బచావత్ ట్రిబ్యునల్ అవార్డు తరువాత మీరు మీ రాష్ట్ర ప్రయోజనాల కోసం మరొక ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేసుకోమని సుప్రీమ్ కోర్టు చాలా స్పష్టంగా ఆదేశాలిచ్చింది. అందుకు అనుగుణంగా మూడు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కేంద్ర ప్రభుత్వాన్ని అడిగిన తరువాతనే 2004వ సంవత్సరంలో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఏర్పాటుకాబడింది. మీకు కూడా ఆ విషయం తెలుసు. మీరు కూడా గతంలో ఇరిగేషన్ శాఖా మాత్యులుగా రాష్ట్రానికి సేవలందించారు. 2004-05వ సంవత్సరంలో ముస్లిం రిజర్వేషన్‌కు సంబంధించిన కేసు ఓడిపోయింది. ఆ కాలంలో తీసివేయబడిన అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి గారిని ఏ పదవిలో పెట్టాలో తెలియక తీసుకెళ్లి Krishna Water Disputes Tribunal ముందు పెట్టింది నీ తండ్రి రాజశేఖరరెడ్డి గారు కాదా అని నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, తప్పులేదు. పెట్టొచ్చు. ప్రక్కనే కర్ణాటక రాష్ట్రానికి న్యాయకోవిదుడు శ్రీ నారీమన్ గారు, మహారాష్ట్రకు శ్రీ అండు అర్జున్ గారు వాదనలు వినిపిస్తుంటే, కమీషన్లకు కక్కుర్తిపడి ఈ అడ్వకేట్ జనరల్ అక్కడ వాదనలు వినిపించారు.

అధ్యక్షా, 2013వ సంవత్సరంలో చాలా స్పష్టంగా బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ముందు మన రాష్ట్రం తరఫున వాదనలు వినిపించుకోలేకపోవడం వల్ల ఆల్‌మట్టి ఎత్తు 524.60 మీటర్లకు పెరిగింది. అందుకు కారణం వీరి హయాంలో జరిగిన నిర్వాకం వల్ల కాదా? ఆనాడే సరైన వాదనలు వినిపించే విధంగా న్యాయకోవిదులను ఏర్పాటుచేసినట్లైతే బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పులో ఆల్‌మట్టి ఎత్తు 519 మీటర్ల నుంచి 524.60 మీటర్లకు పెరిగేదా? ఈనాడు ఆల్‌మట్టి డ్యామ్ ఎత్తు దగ్గరదగ్గరగా 16 నుంచి 18 అడుగులకు ఎత్తు పెరుగుతుంటే, రేప్పొద్దున కృష్ణానదికి దాదాపుగా 130 T.M.C.ల నీరు నిలిచే అవకాశం ఆల్‌మట్టిద్వారా వస్తే, దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా వీరు మాట్లాడుతున్నారు. ఆనాటి నీ తండ్రి నిర్వాకం గురించి నేను ఇక్కడ ప్రస్తావిస్తున్నాను. దయచేసి జగన్మోహన్ రెడ్డి గారు ఆ విషయాలను తెలుసుకోవాలి. ఆనాడు దేవగౌడగారి నేతృత్వంలోని ప్రభుత్వం ఆల్‌మట్టి డ్యామ్ ఎత్తును 524.60 మీటర్లకు పెంచాలనే ప్రయత్నం చేస్తే, శ్రీ జ్యోతిబసు గారు, శ్రీ లల్లుప్రసాద్ యాదవ్ గారు మరో ముగ్గురితో కలిపి మొత్తం ఐదుగురితో ఒక కమిటీని ఏర్పాటుచేసి ఈ మూడు రాష్ట్రాలకే కాకుండా మొత్తం ఐదు రాష్ట్రాలకు చెందిన చీఫ్ ఇంజనీర్లతో ఒక నివేదికను తెప్పించి సుప్రీమ్ కోర్టుకు మన దగ్గర ఉన్న వాస్తవాలన్నింటిని చెప్పడం కారణంగానే ఆల్‌మట్టి ఎత్తును మరింత పెంచకుండా ఆపగలిగాం. తరువాత సుప్రీమ్ కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ఏర్పాటైంది. కేవలం రాజశేఖరరెడ్డి గారి మూర్ఖత్వం వల్ల, నిర్వాకం వల్ల కర్ణాటక రాష్ట్రంలోని ఆల్‌మట్టి ఎత్తు 16 నుంచి 18 అడుగులకు పెరిగింది. కుర్రవాడు తెలియకుండా ఎవరో సోమయాజులు లాంటి వాళ్లు ఏదో చెబితే O.S.1, O.S.2 గురించి ప్రస్తావిస్తున్నారు. కానీ O.S.1, O.S.2 ఎవరికి కావాలి? O.S.1 and O.S.2 తరువాత సుప్రీమ్

కోర్టు ఫైనల్ జడ్జిమెంట్ మేరకు చాలా స్పష్టంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ వచ్చింది. ఆ ట్రైబ్యునల్ జడ్జిమెంట్ ప్రకారం ఆల్మట్టి డ్యామ్ ఎత్తు 524.60 మీటర్లకు పెరిగితే, ఆ అంశం గురించి ప్రస్తావించకుండా O.S.1 and O.S.2 అని గోబెల్ ప్రచారం చేయొద్దు. మీకు లోటస్‌పాండ్ పాఠాలు సరిపోవడం లేదు. మీకు అర్థం కాకపోతే మా దగ్గరకు రండి. మేం చెబుతాం. ఎన్.టి.ఆర్. భవన్‌కు రా, కావాలంటే మీకు ట్యూషన్లు మేం చెబుతాం. తెలుసుకో. అంతే తప్ప పూర్తిగా విషయం తెలుసుకోకుండా, తెలిసీ తెలియని విషయాన్ని ప్రస్తావించవద్దని నేను తమరిద్వారా గౌరవ ప్రతిపక్షనాయకుడికి తెలియజేస్తున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల):అధ్యక్షా, ఎందుకు ఇంత వివక్ష? మాట్లాడేందుకు మీరు మైక్ ఇచ్చారు. కనీసం ఐదు నిమిషాలైనా కాలేదు కానీ, "మైక్ కట్, స్టార్ట్ మళ్లీ ఎదురుదాడి". ఏంటి ఇది?

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారు ఒకసారి మీరు వినండి. వివక్ష అని మీరు ప్రస్తావించారు. మీరు వెంటనే ఆ మాటను విత్‌డ్రా చేసుకోవాలి.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత సభకు అంతరాయం)

నేను చెప్పేది వినండి. No.... Please listen. దయచేసి నేను చెప్పేది వినండి. ఈ సబ్జెక్ట్ కేవలం Krishna Water utilization గురించి, రాష్ట్రం మొత్తానికి సంబంధించిన అంశం. దీంట్లో ఎవరు కూడా భేషజాలకు, ప్రతిష్ఠకు పోవద్దు. నీటి వినియోగం మీద సక్రమంగా రాష్ట్ర ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందనే విషయమై అందరు కూడా ఆలోచించాలి. కానీ, మంత్రి గారు ఇంటర్వీన్ అయ్యారు కాబట్టి వివక్ష చూపుతున్నారని మీరు అనడం కరెక్టు కాదు. మీరు మాట్లాడండి. That's all. వివక్ష అనే మాటను మీరు వాడారు. వెంటనే ఆ మాటను మీరు విత్‌డ్రా చేసుకోవాలి. ఎందుకంటే, subject is such, ఎలాంటిదంటే, మన భవిష్యత్ ఈ సబ్జెక్ట్ పైన ఆధారపడి ఉంది.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత సభకు అంతరాయం)

Please listen. You are making derogatory comments unnecessarily. Please continue Jagan Mohan Reddy garu..........

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల):అధ్యక్షా, నిజంగా ఆ సబ్జెక్ట్ మేటర్‌పై నా ఆర్గ్యుమెంట్ కూడా పూర్తికాకముందే, మైక్ కట్...... మంత్రి స్టార్ట్..... టాపిక్ డైవర్ట్.... ఆహా! ఏమి గొప్ప? ఏమి గొప్ప చాణక్య తెలివితేటలబ్బ! వినండి, వినండి మంత్రి గారు. సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ వచ్చింది రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి కాకముందు కాదు సార్. 2000 వ

సంవత్సరంలో వచ్చిన సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ ఇది. వినండి, వినండి. సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్‌లో ఉన్న సారాంశాన్ని నేను చదువుతున్నాను. చదువుతున్నాను వినండి. ఇదే సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్‌ను బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ముందుకు 2004వ సంవత్సరంలో మీ పుణ్యమా అని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఇదే సుప్రీమ్ కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌ను కోట్ చేసి మనల్ని ఇరుకున పెట్టింది. అప్పుడు మన ప్రియతమనాయకుడు దివంగతనేత రాజశేఖరరెడ్డి గారు, మీరు ఇదే O.S. 1 నందు రెస్పాండెంట్‌గా ఉన్నప్పుడు మీరు ఏదైతే సెక్షన్ 5 (c) ను కోట్ చేశారో అదే లెటర్‌నే దివంగతనేత ఇచ్చారు. మీకు ఇంకొక విషయం కూడా గుర్తుందో, లేదో? ఈ రోజున హంద్రీనీవా– సుజల స్రవంతి ఈ స్థాయిలో ఉందంటే, గాలేరు - నగరి సుజల స్రవంతి ఈ స్థాయిలో ఉందంటే, వెలిగొండ ప్రాజెక్టు ఈ స్థాయిలో ఉందంటే అందుకు కారణం ఆ దివంగతనేత ప్రియతమనాయకుడు రాజశేఖరరెడ్డి గారి వల్లే. అయ్యా, మీ హయాంలో హంద్రీ- నీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం రూ.13 కోట్లు. మీ తొమ్మిది సంవత్సరాల కాలంలో ఆ ప్రాజెక్టుకు కేటాయించింది కేవలం రూ.13 కోట్లు మాత్రమే.

...

వెలిగొండకు మీరు ఇచ్చింది రూ.13కోట్లు, గాలేరు నగరికి రూ.17కోట్లు. రికార్డులు చూసుకోండి, 9సంవత్సరాలలో మీరు ఇచ్చింది కనీసం జీతభత్యాలకు సరిపోని మొత్తం. గుర్తుంచుకోండయ్య..

(అధికారపక్ష సభ్యులతో అంతరాయం. అధికారపార్టీ సభ్యులు శ్రీ జి.సూర్యారావు తమ స్థానం నుండి లేచారు. సభ్యులు శ్రీ ఎ.రాజేంద్రప్రసాద్ తమ స్థానం నుండి లేచారు. )

మిస్టర్ స్పీకర్ ః ప్లీజ్.. దయచేసి కూర్చోండి..

శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః ఈరోజు ఊరకనే నీళ్లు ఇచ్చాం, నీళ్లు ఇచ్చాం అంటున్నారు. మీరు నీళ్లు ఇవ్వగలిగారు అంటే కారణం, ప్రాజెక్టులు ఆ స్థాయిలో ఉన్నాయి కాబట్టి మీరు కుళాయి ఆన్ చేశారు కాబట్టి నీళ్లు వచ్చాయి. అంతేకానీ ఆ ప్రాజెక్టులు ఆ స్థాయిలో వుండకపోతే, మీరు కొళాయి ఆన్ చేసేది లేదూ, నీళ్లు వచ్చేదీ లేదు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌ను చదువుతాను అధ్యక్షా. “It is true that while granting such liberty, the Bachawat Tribunal has not indicated as to the manner of its user but the same must be read into the movement the other part of the Order is read namely such user will neither confer a right nor can be deemed to have been allocated in favour of the said lowest riparian State. This being the nature of direction of the Tribunal, it is appropriate for the Central Government to exercise the discretion while granting any scheme or project of the lowest riparian State and bearing in mind, what is really meant by the liberty granted, so that the lowest riparian State should not be allowed to proceed ahead with large scale water projects for utilization of the surplus water in excess of the allocated quantity over which, the State has no right. “

This is the order Sir. ఇంగ్లీషు రాకపోతే, ఇంగ్లీషు ట్యూషన్లు చెబుతా...

(ఈ దశలోఅధికారపక్ష సభ్యులతో అంతరాయం. అధికారపార్టీ సభ్యులు శ్రీ జి.సూర్యారావు తమ స్థానం నుండి లేచారు. సభ్యులుశ్రీ ఎ.రాజేంద్రప్రసాద్ తమ స్థానం నుండి లేచారు. నీటిపారుదల శాఖామంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు తమ స్థానం నుండి లేచారు.)

ఇటువంటి ***సుప్రీంకోర్టు ఆర్డరు ఉంటే, ఇటువంటి *** సుప్రీంకోర్టు ఆర్డరులో ప్రాజెక్టులు కట్టకూడదూ, The projects shall not be allowed to proceed ahead with large scale water projects for utilization of the surplus water in excess of the allocated quantity over which the State has no right అంటే ఎటువంటి large scale projects కట్టేదానికి అనుమతులు నిరాకరిస్తూ ఉన్నట్లుగా ఆర్డర్ మీరు ఇస్తే.. సుప్రీంకోర్టు ఆర్డరు ఇస్తే.. కర్నాటక రాష్ట్రం ఈ ఆర్డరు తీసుకొని పోయి బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ ముందు మాట్లాడింది. మాట్లాడినప్పుడు మీరు ఏదైతే ఓఎస్ 1 లో రెస్పాండెంట్‌గా 5 (c) గురించి కోట్ చేశారో అదే 5 (c) పేరాను మాత్రమే ఆ దివంగత నేత ఇచ్చారు. ఇంకొకటి మీకు తెలియాల్సిన విషయం ఏమనగా, ఆ దివంగత నేత 2004వ సంవత్సరం నుండి 2009వ సంవత్సరం వరకు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టే ఈరోజు హంద్రీనీవా, గాలేరు-నగరి, వెలిగొండ ఈ స్థాయిలో పూర్తయ్యాయి. ఆ దివంగతనేత, ప్రియతమ నాయకులు రాజశేఖరరెడ్డి గారి హయాంలోనే హంద్రీ-నీవాకు రూ.4000కోట్లు ఖర్చు చేశారు.

(INTERRUPTIONS FROM THE TREASURY BENCHES)

MR.SPEAKER: Yes, Jaganmohan Reddy Garu.

శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): ఆ దివంగతనేత ప్రియతమ నాయకులు రాజశేఖరరెడ్డి గారి హయాంలోనే గాలేరు-నగరి ప్రాజెక్టుకు రూ.3000కోట్ల పైగా ఖర్చు చేశారు. ఆ దివంగత నేత ప్రియతమ నాయకులు రాజశేఖరరెడ్డి గారు ఉన్నారు కాబట్టే అయిదు సంవత్సరాలలోనే ఆ ప్రాజెక్టుకు సంబంధించి రూ.1500కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇవన్నీ నిజాలు. నిజంగానే ఆ ప్రాజెక్టులు ఆగిపోయాయంటే, నిజంగానే ఆ ప్రాజెక్టులు కట్టకపోయి వుంటే, అసలు ఈ ప్రాజెక్టులు వచ్చేవి కాదు.

( ఈ దశలో నీటిపారుదల శాఖామంత్రి శ్రీదేవినేని ఉమామహేశ్వరరావు తమ స్థానం నుండి లేచారు. ఆ సందర్భంలో వైఎస్ఆర్‌సీపీ సభ్యులచే అంతరాయం.)

*** Expunged as ordered by the Chair

పట్టిసీమ ప్రాజెక్టుకు సంబంధించి చంద్రబాబు నాయుడు గారు విడుదల చేసిన జీవో నెంబరు 1. ఇదిగో ఇందులో ఎక్కడైనా ఒక్క పదమైనా రాయలసీమకు నీళ్లు ఇస్తున్నామన్న పదం, కనీసం ఒక్క పదమైనా ఈ జీవోలో పెట్టారా అని అడుగుతున్నాను.

(ప్రతిపక్ష నాయకులు తమ చేతిలోని జీవో కాపీని గౌరవ సభాపతి వైపు చూపారు. ఈసందర్భంలో ప్రతిపక్ష సభ్యులచే షేం షేం షేం.. అంటూ సభకు అంతరాయం. ప్రతిగా అధికారపక్ష సభ్యులచే కూడా సభకు అంతరాయం)

మీరు ఇచ్చిన జీవో ఇది. క్లారిఫికేషన్‌కు మీకు సమయం ఉంటుంది మీరు ఇవ్వండి. అదే మాదిరిగా పట్టిసీమకు సంబంధించి... ఎవరూ కూడా పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదు. గోదావరి నదిని కృష్ణానదికి అనుసంధానం చేస్తే ఇటువైపున శ్రీశైలం నుండి రాయలసీమకు నీళ్లు వస్తే... రాయలసీమకు నీళ్లు రావాలి అని మేధావులు దశబ్దాలుగా కలలు కన్నారు. దశాబ్దాలుగా మేధావులు కన్న ఆ కలలు, కలల రూపంలోనే మిగిలిపోయాయి కానీ, ఎవరూ ఆ కలలను ముందుకు తీసుకుపోలేకపోయారు. ఒక్క ఆ దివంగత నేత, ఆ ప్రియతమ నాయకులు రాజశేఖరరెడ్డి గారు మాత్రమే పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి రూ.3000కోట్ల పైచిలుకు ఖర్చుపెట్టిన ఘనత దివంగత నేత ప్రియతమ నేత రాజశేఖరరెడ్డి గారిది. పట్టిసీమకు సంబంధించి చాలా చాలా విషయాలున్నాయి. పట్టిసీమకు సంబంధించి జీవో జారీచేస్తూ.... ఈ జీవో ప్రకారం 8500క్యూసెక్కుల నీటిని పంప్ చేయడానికి పంప్‌లు పెడుతున్నామని చెబుతున్నారు. 8500క్యూసెక్కుల నీరు పంప్ చెయ్యాలి అంటే, 80టిఎంసీల నీరు తీసుకొని పోవాలంటే 109 రోజుల సమయం పడుతుంది. ఇది అందరికీ తెలిసిన విషయమే. 11000 క్యూసెక్కుల నీరు 24గంటలపాటు పంప్ చేస్తే, 1టిఎంసీ నీరు. 8500 క్యూసెక్స్ అన్నది...

(ఈ సందర్భంలో నీటిపారుదల శాఖా మంత్రి తమ స్థానం నుండి లేచి 11574 అన్నారు. )

ఓకే.. ఓకే.. డెసిమల్ పాయింట్స్ కాస్త అటు ఇటుగా అదేదో గొప్ప ఇరిగేషన్ మంత్రి అనే కాదు 11274 అన్నది ఒకటే, 11000 ఐనా కాస్త రెండు అటు ఇటూగా ఒకటే సార్.. కానీ, కానీ, కూర్చో.. మీరు మాట్లాడాల్సి వచ్చినప్పుడు చెబుదురుగానీ కూర్చోండి.. కూర్చో.. ఆవేశపడకు, కూర్చో.. కూర్చో... కూర్చో... ఎక్కువ ఆవేశపడతారు. బాబు గారు ఇక్కడే ఉన్నారు మార్కులు పడతాయి. Dont worry, మంత్రిపదవి నిలబడుతుంది. Don't worry.

( ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులచే నవ్వులు )

8500 క్యూసెక్కుల చొప్పున ఇదేమాదిరిగా నీరు తీసుకొని పోవాలంటే, 8500క్యూసెక్కుల నీటిని ట్రాన్స్‌ఫర్ చేయాలంటే 109 రోజులు పడుతుంది. 80 టిఎంసీల నీరు.. ఒక్కసారి

గమనించినట్లైతే, గోదావరినది ఎన్నిరోజులు పొంగుతుంది? కృష్ణానది ఎన్నిరోజులు పొంగుతుందనేది మీరు గమనించాలి. కారణమేమంటే, పొంగడం అంటే వరద.

(ఈ దశలో అధికారపక్ష సభ్యులచే అంతరాయం )

ఎస్.. కాస్త పల్లెటూరి భాష అనిపించొచ్చు, కానీ మీనింగ్ అయితే ఒకటే సార్.. గోదావరిలో వరదలైనా, కృష్ణానదిలో వరదలైనా ఎప్పుడొస్తాయి అధ్యక్షా? మాన్‌సూన్ పిరియడ్‌లో వస్తాయి. మాన్‌సూన్ మనకు జూన్ 15న మొదలౌతుంది. south west monsoon start అయ్యేది జూన్ మొదటి వారంలో. కర్నాటక, మహారాష్ట్రలలో జూన్ మొదటి వారంలో మొదలౌతుంది. ఎక్కడైనా కాని వారి డ్యాంలు నిండిన తరువాత మనకు కిందికి వదులుతుంటారు. ఎక్కడైనా ఏ రకమైన వరదలు అయినా కూడా మనకు వచ్చే సరికి జూన్ 15వ తేదీ అవుతుంది. ఏ వరదలు అయినా కూడా మాన్‌సూన్ పిరియడ్‌లో రావాలి. అవి జులై, ఆగస్ట్, సెప్టెంబర్. ఎక్కడ వరదలు వచ్చినా కూడా జులై, ఆగస్ట్, సెప్టెంబర్ unless and until they are man made floods. అయితే తప్ప. మరొకటి north eastern floods మనకు పెద్ద తేడా పడదు కానీ, south west monsoon will be during July, August and September months. ఖరీఫ్ కూడా south west monsoon లోనే జరుగుతుంది. జూన్ 15th మనకు వస్తుంది. జులై, ఆగస్ట్, సెప్టెంబర్ ఈ 90రోజుల్లోనే, ఏ వరదైనా ఎక్కడైనా రావాలి. అటువంటప్పుడు గోదావరిలో వచ్చే వరదలు 60రోజులు.

(ఈ దశలో అధికారపక్ష సభ్యులు శ్రీ జి.బుచ్చయ్య చౌదరి, నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు గార్లు తమ స్థానం నుండి లేచారు. )

గోదావరిలో వరదలు వచ్చేది 60రోజులని కొంతమంది సభ్యులు, 130రోజులు గోదావరిలో వరదలు వస్తాయి అని కొంతమంది అంటారు. ఇదేమాటను గోదావరి ప్రాంతంలో అనండి..

(అధికారపక్ష సభ్యులచే అంతరాయం )

చెబుతా వినండి. వినిన తరువాత వివరణ ఇవ్వండి. అదేవిధంగా ఈ మూడు నెలలలోనే, కృష్ణా నదిలో 40రోజుల వరదలు వస్తాయి. అంటే ఈ 90రోజుల్లో ఒక వైపున గోదావరికి అటు ఇటుగా, కృష్ణానదిలో కాస్త అటు ఇటుగా 40 రోజుల వరదలు వస్తాయి. మరి చంద్రబాబునాయుడు గారు నీరు ఇక్కడ నుండి తీసుకెళ్లి అక్కడ కలుపుతామంటారు. ఎక్కడా కూడా స్టోరేజీ లేదు.

...

కానీ మధ్యలో ఎక్కడా స్టోరేజ్ లేదు. మధ్యలో స్టోరేజి అనేది నిజంగా పెట్టి ఉంటే ఎవరం కూడా అబ్జెక్షన్ చెప్పేవాళ్లం కాదు. కానీ మధ్యలో ఎక్కడా స్టోరేజ్ లేదు. ఇక్కడ నుంచి నీళ్లను తీసుకొని వెళ్తారంట, అక్కడ కూడా అదే సమయంలో వరదలు వస్తాయి. అంటే ఇక్కడ సముద్రంలో కలిసిపోయే బదులు, ఇక్కడి నుంచి తీసుకెళ్లి అక్కడ సముద్రంలోకి కలిపేస్తారంట. ఇది అధ్యక్షా ఈ స్కీమ్. Majority of the days.. కనీసం 40 రోజులు కృష్ణలో వస్తున్నాయి, 60 రోజులు గోదావరిలో వస్తున్నాయి. Majority of the days ఇక్కడనుంచి నీళ్లను తీసుకువెళ్లి అక్కడ కలుపుతారు. ఎటువంటి స్టోరేజీ కెపాసిటీ లేకుండా ఈ ప్రాజెక్టును conceive చేస్తున్నారు. ఎందుకని ఈ మాటను చెబుతున్నానంటే, ఆ స్టోరేజీ కెపాసిటీయే ఈ పోలవరం. ఈ సమస్య ఉంది కాబట్టే.. Gross storage capacity in Polavaram is 194 TMC. అందుకనే ఆ పోలవరాన్ని కట్టారు. వరద వచ్చినప్పుడు ఆ నీటిని స్టోర్ చేసే కెపాసిటీ ఉంటుందనే ఆ పోలవరాన్ని కట్టారు. అందుకనే ఆ పోలవరం నుంచి కుడికాలువను తీసుకొచ్చారు. ఆ కాలువలో కొన్ని నీళ్లయినా స్టోర్ అయి ఉంటాయని పోలవరం నుంచి కుడి కాలువను తీసుకురావడం జరిగింది.

అధ్యక్షా, ఇంకో విషయం కూడా ఉంది. ఒక్క నాగార్జునసాగర్ నుంచి వచ్చిన నీటితోనే కృష్ణానది పొంగుతుందీ అని అనుకోవడం మూర్ఖత్వం. కృష్ణానది, ఒక్క నాగార్జునసాగర్ నుంచి వచ్చిన నీటితోనే పొంగదు. చదువుతాను వినండి. హనుమంతరావుగారు అని రిటైర్డ్ వ్యక్తి, ఆయన మీకు కూడా చాలా పరిచయం ఉన్న వ్యక్తే. Water Consultant, Retired Engineer-in-Chief, వీళ్లంతా కూడా ఈ ప్రాజెక్టు వద్దు, ఎందుకు చేస్తున్నారని చెప్పి ఇచ్చిన డేటా. (అధికార పక్ష సభ్యులు ఆ డాటాను మీకిచ్చారా అని మైకు లేకుండా అన్నారు) లేదబ్బా, ఆ డేటాను నీకిచ్చారు, నువ్వు నాకిచ్చావు.

> "It is also to be particularly noted that even during July and September months, the Godavari waters are supposed to be pumped to river Krishna, and about 30 tmc of water flows from river Krishna as per statistics. This water is not coming from Nagarjunasagar discharge; but is coming from local streams such as "Kattileru and Thammileru" and they are joining river Krishna, down stream of Pulichintala and at Prakasam barrage.

మిస్టర్ స్పీకర్: పది నిమిషాలని సమయం అడిగారు. ప్లీజ్.. Please conclude.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): పులిచింతల మరియు ప్రకాశం బ్యారేజీకు డౌన్ స్ట్రీమ్‌లో జాయిన్ అయ్యే "Kattileru and Thammileru" నదుల నుంచి కూడా 30 టి.ఎం.సి.ల నీళ్లు వచ్చి కలుస్తున్నాయని చెబుతున్నారు. దయచేసి ఎందుకు చెబుతున్నారన్నది ఆలోచన చేసుకోవాలి. ఇంకో విషయం ఏమంటే ఇక్కడ రాయలసీమకు నీళ్లు ఇవ్వగలుగుతామని

అంటున్నారు. నాకు నిజంగా ఆశ్చర్యం కలుగుతుంది. రాయలసీమకు నీళ్లు ఇవ్వాలీ అంటే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారానే ఇవ్వాలి. Majority of it. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కింద పనులు ఏ స్థాయిలో ఉన్నాయన్నది ఎప్పుడైనా గమనించారా అని అడుగుతున్నాను. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కింద పనులు పూర్తి చేయాలంటే గాలేరు-నగరికి రూ. 2,600 కోట్లు కావాలి. మీరు ఆ ప్రాజెక్టుకు సంబంధించి 9 సంవత్సరాలలో రూ.17 కోట్లు ఖర్చు చేస్తే, మా దివంగత ప్రియతమ నేత డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారి తర్వాత వచ్చిన ప్రభుత్వాలు రూ.4,600 కోట్లు ఖర్చు చేశాయి. ఇంకా మిగిలింది మరో రూ. 2,600 కోట్లు. ఈ రూ.2,600 కోట్లు ఖర్చు చేస్తే తప్ప గాలేరు-నగరికి తీసుకునే కార్యక్రమం కూడా చేయలేరు. మధ్యలో కెనాల్స్ కెపాసిటీని పెంచాలి. మధ్యలో రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కూడా కొంచెం ఉన్నాయి. Reservoirs కి సంబంధించి R & R Packages కూడా ఉన్నాయి. ఇటువంటివన్నీ పూర్తి చేయాలంటే రూ.2,600 కోట్లు కావాలి.

హంద్రీనీవా గురించి మాట్లాడుతున్నారు. హంద్రీనీవాకు మీరు ఇవాళ కాస్తా కూస్తో నీళ్లిస్తున్నారంటే ఆ సమయంలో ఆ దివంగత ప్రియతమ నేత డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారి హయాంలో పనులు జరిగాయి కాబట్టే నీళ్లు ఇవ్వగలుగుతున్నారు. (ప్రతిపక్ష సభ్యుల చప్పట్లు) హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేయాలంటే మరో రూ.1100 కోట్లు కావాలి. ఆ దివంగతనేత తర్వాత రూ.5,800 కోట్ల విలువతో ఆ పనులు జరిగాయి కాబట్టే కాస్త నీళ్లు ఇవ్వగలుగుతున్నారు. మీరు బడ్జెట్‌లో హంద్రీనీవా ప్రాజెక్టుకు రూ.200 కోట్లు, గాలేరు-నగరికి రూ.169 కోట్లే కేటాయించారు.

మిస్టర్ స్పీకర్ః దయచేసి పూర్తి చేయండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)ః ఇవన్నీ వాస్తవాలు సర్, తెలుసుకోండి. అవి గాక, మాకు నిజంగా బాధ ఎక్కడనిపిస్తుందంటే, రాయలసీమలో పోతిరెడ్డిపాడు డ్రైవింగ్ హెడ్ ఉండాలంటే 854 ఫీట్ లెవెల్‌ను మెయింటెన్ చేయాలి. గత పది సంవత్సరాలుగా శ్రీశైలంలో 854 ఫీట్ లెవెల్‌ను మెయింటెన్ చేయబడింది. కానీ, ఈ సంవత్సరం మీరు అధికారంలోకి వస్తూనే 854 నుంచి 830 ఫీట్స్‌కి పడిపోయింది. (ప్రతిపక్ష సభ్యుల చప్పట్లు) మేం వచ్చిన వెంటనే పది సంవత్సరాలుగా 854 ఫీట్ లెవెల్‌లో మెయింటెన్ అయింది. అది ఒక్కటే కాదు, చివరకు మీ నోట్లో వచ్చిన మాటలెలా ఉన్నాయో తెలుసా? మొన్న తెలంగాణ వాళ్లూ, మనవాళ్లూ కొట్టుకున్నప్పుడు మీరు 834 ఫీట్లే ఉందని అన్నారు. మీరు మాట్లాడి 830 ఫీట్లకు కూడా వెళ్లే అధికారం ఉందీ, మీరు వెళ్తామని పర్మిషన్లు కూడా ఇచ్చారు.

అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు అన్నది ఒక్క కోస్తా ప్రాంతానికే కాదు, కృష్ణా ప్రాంతానికి, రాయలసీమ ప్రాంతానికి, ఈ మూడు ప్రాంతాలకీ కావలసిన ప్రాజెక్టు ఈ పోలవరం ప్రాజెక్టు. ఇవాళ పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్రం అన్ని రకాలుగా ముందుకొస్తుంది. అన్ని క్లియరెన్సులూ ఇస్తున్నారు. Almost అన్ని క్లియరెన్సులూ వచ్చేసాయి. డబ్బులు కూడా ఇస్తామంటున్నారు. కాస్త అటు ఇటుగా ఈ ప్రాజెక్టు పూర్తవుతుంది. కానీ మనం చేసే ఏ చర్య వలన అయినా కూడా పోలవరం ప్రాజెక్టుకు మాత్రం విఘాతం కలిగితే చరిత్రహీనులుగా మిగిలిపోతారని, ఆ విషయాన్ని మరచిపోవద్దని చెబుతున్నాను.

MR. SPEAKER: Please conclude. 25 minutes అయింది. మీరు 344 నోటీసు మీద మాట్లాడుతున్నారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, ఏంటి అధ్యక్షా, ఎందుకిలా మాట్లాడటం?

మిస్టర్ స్పీకర్: మీరు పది నిమిషాలే సమయం అడిగారు. 25 నిమిషాలు అవుతోంది. టెక్నికల్‌దాని మీదే మీరు మాట్లాడారు. Please conclude..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, మాట్లాడను అని అనుకున్నప్పుడు మీరు చెప్పాల్సిన పని లేదు. ఇంతవరకూ నేను మాట్లాడిన ప్రతీ సబ్జెక్ట్ టెక్నికల్‌గానే మాట్లాడాను. ఈ పోలవరం ప్రాజెక్టుకి సంబంధించి ఎందుకు భయపడుతున్నామంటే దానికి కారణం ఉంది.

MR. SPEAKER: Please conclude..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు పూర్తి కాకపోతే రాష్ట్రం చాలా ఇబ్బందులు పడుతుంది కాబట్టే భయాలు ఎక్కువ. ఎందుకు చెబుతున్నామంటే Godavari Water Disputes Tribunal Award. 7(e) ఏం చెబుతుందో ఒక్కసారి చదువుతాను.

> 7(e):
>
> “Maharastra and Karnataka States are at liberty to utilize their share of 35 tmc of water mentioned in sub-para 7(b) above, from the date of clearance of Polavaram Project by CWC, irrespective of actual diversion taking place''.

అంటే పోలవరం ప్రాజెక్టు పనులు మొదలైన వెంటనే irrespective of పోలవరం పూర్తి కానవసరం లేదు. పోలవరం ప్రాజెక్టు పూర్తికాక ముందే, పనులు మొదలుపెట్టిన వెంటనే అటువైపున కర్నాటక, మహారాష్ట్రలు ఈ క్లాజు ప్రకారం 35 టి.ఎం.సి.ల నీళ్లను తీసుకొంటారు. ఇది ఒక్కటే కాదు. ఇంకొకటి ఉంది, అది కూడా చదువుతాను. ఇంతకుముందు చదివినది 7(e) Godavari Water Dispute Tribunal Award.

7(f) ఏమి చెబుతుందంటే,

7(f) :

"It is also agreed that if the diversion at 75% dependability as stated in Clause (c) above exceeds, the said quantity of 80 tmc due to diversion of Godavari waters from the proposed project, further diminishing the releases from Nagarjunasagar project, such excess quantity shall be shared between the three states in the same proposition, as in the sub-clause (a) above".

7(f) ఏమని చెబుతుందంటే, ఎక్సెస్ క్వాంటిటీ గల నీళ్లను తీసుకుంటే, ఆ ఎక్సెస్ క్వాంటిటీలో కూడా కర్నాటక, మహారాష్ట్రలు షేర్ చేసుకునే అధికారం ఉందని చెబుతుంది. అంటే దాని అర్థం ఏమంటే అక్కడ పోలవరం ప్రాజెక్టు పూర్తికాకముందే, పనులు మొదలుపెట్టిన వెంటనే 35 టి.ఎం.సీ.ల నీళ్లు కర్ణాటక, మహారాష్ట్రలు తీసుకుంటాయి. మరోవైపు పట్టిసీమ ప్రాజెక్టుకు మీరు టెంకాయ కొట్టిన వెంటనే ఈ క్లాజును చూపించి దీని ప్రకారం మీరు 80 టి.ఎం.సి.ల నీళ్లను తీసుకెళ్లిపోతున్నారని మరో 35 టి.ఎం.సి.ల నీళ్లను మళ్లీ వాళ్లు ఇవ్వడం మానేస్తారు. 7 (e), 7(f) లను ఒకసారి చదవండి. దీనికి సంబంధించిన గ్రావిటీని అర్థం చేసుకోమని కోరుతున్నాను. ఇటువంటి దారుణమైన.. (బెల్స్)

మిస్టర్ స్పీకర్: ఓకె..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనది. మీరు ఎందుకు మాట్లాడనీయటం లేదో నాకైతే అర్థం కావడం లేదు. అధ్యక్షా, ఇది రాష్ట్రానికి సంబంధించిన సబ్జెక్ట్.

(మైకు కట్ చేయబడింది)

...

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు తీవ్ర అంతరాయం కలుగజేయసాగారు)

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి గౌరవ సభాపతి వద్దకు వెళ్ళి వారితో మాట్లాడసాగారు)

శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డిః (మైకు లేకుండా) సర్, ఇవ్వండి సర్ మరో పది నిమిషాల టైమ్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చనే లేదు. మీరు అడిగింది 10 నిమిషాల టైమ్. 25 నిమిషాలు మాట్లాడారు.

శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డిః(మైకు లేకుండా) సర్, 10 నిమిషాల టైమ్ అని కాదు కద సార్. సబ్జెక్ట్ ఇంపార్టెంట్ సర్.

MR.SPEAKER: You cannot take as much as time you can. Minister garu please answer.

(తమ నాయకుడు మాట్లాడుతుండగా మైకు కట్ చేసినందుకు ప్రతిపక్ష సభ్యులు తమ నిరసన తెలియచేస్తూ సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు)

ప్లీజ్.. దయచేసి కూర్చోండి. Leader of the House.

(INTERRUPTIONS)

శ్రీ జ్యోతుల నెహ్రూ(జగ్గంపేట)ః (గౌరవ సభాపతి పోడియం వద్ద నుండి) సార్, కంక్లూడ్ చేయనివ్వండి సార్.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: Please be seated. No you cannot dictate the House. Please be seated. Please go back to your seats.

(వియ్ వాంట్ జస్టిస్, వియ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేస్తూ, పోడియం వద్ద నిలబడి ఉన్న ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

శ్రీ జ్యోతుల నెహ్రూ(జగ్గంపేట)ః (గౌరవ సభాపతి పోడియం వద్ద నుండి) సార్, మేము డిక్టేట్ చేయడం లేదు.

మిస్టర్ స్పీకర్: దెన్, వాట్ యు ఆర్ డూయింగ్ ? ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్, అండ్ సిట్.

(తమ నాయకుడికి మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరుతూ పోడియంలో నిలబడి ఉన్న ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్: (ప్రతిపక్ష సభ్యులనుద్దేశిస్తూ) ప్లీజ్ గోబ్యాక్ టు యువర్ సీట్స్. దయచేసి కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం): స్పీకర్ గారూ...

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: నో.. ప్లీజ్... దయచేసి కూర్చోండి.. ప్లీజ్...

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా, వినండి.. ఒక అప్పీల్ అధ్యక్షా...

(వియ్‌వాంట్ జస్టిస్, వియ్ వాంట్ జస్టిస్ అనే నినాదాలు చేస్తున్న ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: There is a limit. This is Rule 344. మీరు అడిగింది 10 నిమిషాలు, మీరు 30 నిమిషాలు తీసుకున్నారు. బడ్జెట్‌లో మాట్లాడుకోండి. Please go back to your seats. Please do not take the House for a ride.

(పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు 'పట్టిసీమ దొంగ, చంద్రబాబు దొంగ' అంటూ పదే పదే నినాదాలు చేయనారంభించారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా, మీరు వాళ్ళకి ఇవ్వండి. ఎందుకంటే, వాళ్ళు ఇరిగేషన్ మీద మాట్లాడుతున్నారు. చాలా సంతోషం. మొత్తం రికార్డుకు కూడా పోవాల్సిన అవసరముంది. వాళ్ళు ఏ సబ్జెక్ట్ మాట్లాడుతున్నారో... మొత్తం మాట్లాడనివ్వండి. అవసరమైతే మరో అర్ధగంట ఎక్కువైనా పరవాలేదు. మిమ్మల్ని వాళ్ళకి సమయమివ్వమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: (పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) దయచేసి కూర్చోండి.

MR.SPEAKER: Shivarji garu, what do you want to say?

శ్రీ జి.శ్యామ సుందర శివాజీ(పలాస): అధ్యక్షా, ఇందాక ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ ఒక జడ్జ్‌మెంట్ చదివి వినిపించారు. ఆ జడ్జ్‌మెంట్‌ని చదివి వినిపిస్తూ, సుప్రీం కోర్టు జడ్జ్‌మెంట్‌ని దుర్మార్గపు జడ్జ్‌మెంట్ అని అన్నారు. అలా అనడం ఎంతవరకు సమంజసం?

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

అసలు సుప్రీం కోర్టు జడ్జ్‌మెంట్‌కు సంబంధించి మనం ఇక్కడ చర్చించవచ్చునా? లేదా? దయచేసి మీరు దానికి ఒక ప్రకటన చేయవలసిందిగా కోరుతున్నాను. *** జడ్జ్‌మెంట్ అనడం చాలా తప్పు. అత్యున్నత న్యాయస్థానం సార్ అది.

**MR.SPEAKER: I will go to the records. I will see the records and I will give the ruling. The subject is very important. Please observe the time.**

దయచేసి వినండి. ఇరిగేషన్‌కు సంబంధించి ఈ సబ్జెక్ట్ వెరీ ఇంపార్టెంట్. కృష్ణా జలాలు గానీ, కృష్ణా జలాల వినియోగ నిర్వహణ గానీ, చాలా ప్రాముఖ్యత కలిగినటువంటిది. మీరు బడ్జెట్‌లో మాట్లాడతామన్నారు. నియమం-344లో 10 నిమిషాలలో కంప్లీట్ చేస్తామని నాతో మీ లీడర్, లీడర్ ఆఫ్ ది అపోజిషన్ అన్నారు. You have taken 30 minutes already. దయచేసి observe the time.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి మైకు ఇవ్వబడింది)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా,

(అధికారపక్ష సభ్యులు కొందరు ఇదేమి సంప్రదాయం అన్నారు)

చెబుతా, చెబుతా. మీ నాయకుడు పట్టిసీమలో ఏ లెవల్‌లోకి పోయి కరప్షన్ చేస్తున్నాడో చెబుతా.

(ఇరు పక్షాలచే సభకు అంతరాయం)

*** Expunged as ordered by the Chair

(పట్టిసీమకు చెందిన టెండరు డాక్యుమెంట్ల ప్రతులను సభకు చూపిస్తూ) అధ్యక్షా, ఇవి పట్టిసీమకు చెందిన టెండరు డాక్యుమెంట్లు. ఏ రకంగా ఈ టెండరు డాక్యుమెంట్లలో... కేవలం మీకు సంబంధించిన కొంతమందిని మాత్రమే, మీరు ఆల్‌రెడీ అవగాహన కుదుర్చుకున్న వాళ్ళకు మాత్రమే ఈ టెండర్లు వచ్చే విధంగా ప్రీ రిక్వైర్‌మెంట్లను ఆ రకంగా సెట్ చేసి, కాంపిటి షన్ అనేదే లేకుండా, టై లర్‌మేడ్ ప్రీ రిక్విజిట్స్ పెట్టి, టెండర్ల పిలిచారు. టెండర్లు పిలిస్తే, 21.9 శాతం, ఇరవై ఒకటి పాయింట్ తొమ్మిది శాతం ఎక్సెస్ కోట్ చేశారు. టెండర్లకు వచ్చింది, కేవలం ఇద్దరే. అందులో ఒకరు మెగా కృష్ణారెడ్డి అనే అతను. ఈయన కాక ఇంకొకటి ఎల్ అండ్ టి. మిగిలిన వాళ్ళెవరూ టెండర్లకు కూడా రాలేదు. పెద్ద పెద్ద కంపెనీలు... జీ.సీ.సీ., నాగార్జున, ఐ.వీ. ఆర్.సీ.ఆర్., హెచ్.సీ.సీ.లూ ఎవ్వరూ టెండర్లకు రాలేదు. కేవలం ఇద్దరే...

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరాలు)

వినండి.. వినండి.. ఈ టెండర్లు కూడా పిలిచిందేమంటే, సంవత్సరంలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలి అని టెండర్లు పిలిచారు. సంవత్సరంలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలి అనిచెప్పి టెండర్లు పిలిచారు. పిలిచిన తరువాత, 21.9 శాతం ఎక్సెస్ వేస్తే, గతంలో ఒక జీ.ఓ. ఉంది... ఆ దివంగత నేత, ప్రియతమ నాయకుడు (అధికారపక్ష సభ్యులు 'ఓ...' అంటూ పెద్ద ఎత్తున స్పందించారు) రాజశేఖర రెడ్డి గారి హయాములో (ఈ సందర్భంలో ఇరుపక్షాల సభ్యులచే వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

వినండబ్బా... వినండి. గతంలో చంద్రబాబునాయుడు గారి హయాములో యిచ్చిన జీ.ఓ. 10 శాతం ఎక్సెస్ వేసినా పరవాలేదు అన్న జీ.ఓ.ను ఆ దివంగత నేత కట్ చేసి 5 శాతం దాటకూడదు అని జీ.ఓ. ఇచ్చాడు. 01.07.2003లోనే చంద్రబాబునాయుడు గారు ఆ జీ.ఓ. ఇచ్చారు. ఆ తరువాత రాజశేఖర రెడ్డి గారు, జీ.ఓ. నెం.133, 20.11.2004 లో దానిని కట్ చేస్తూ, 10 శాతం కూడా కాదు, 5 శాతం మించకూడదు అని ఆ దివంగత నేత ఇంకొక జీ.ఓ. ఇచ్చారు. అధ్యక్షా, ఈ జీ.ఓ. ఇచ్చిన తరువాత, 5 శాతం దాటకూడదు అన్న నిబంధన ఉంది కాబట్టి, చంద్రబాబునాయుడు గారు ఏం చేశారో తెలుసా అధ్యక్షా? ఆ 5 శాతం ఎక్సెస్ ఓ.కే. మిగిలిన 16.9 శాతం (మైకు కట్ చేయబడింది) (మైకు లేకుండా) అధ్యక్షా, ఏమిటి అధ్యక్షా ఇది?

(ఈ సందర్భంలో శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు తమ సభ్యులందరినీ పోడియం వద్దకు వెళ్ళ వలసినదిగా చేతులను ఊపుతూ సైగ చేస్తున్నారు.)

(ఒక్కసారిగా వెల్‌లోనికీ, పోడియం లోనికీ దూసుకుని వచ్చిన ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(టెక్కలి)ః అధ్యక్షా, నేను సూటిగా ప్రతిపక్ష నాయకుడిని అడుగుతున్నాను. నీ తండ్రి రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా, ఈ రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టులు..... నేను ఛాలెంజ్ చేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

అధ్యక్షా, హౌస్‌ని ఒక పది నిమిషాలు వాయిదా వేసి, రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండేటప్పుడు ఎల్లంపల్లి, దేవాదుల, మిడ్‌మానేరు... ఐదారు ప్రాజెక్టులు 45 శాతం ఎక్సెస్ ఇచ్చారు. 10 నిమిషాలు వాయిదా వేసి రికార్డులన్నీ తెప్పించండి, ఆయన ఎన్ని అవాస్తవాలు మాట్లాడుతున్నారో అర్థమవుతుంది. ఈరోజు 22 శాతం ఎక్సస్ ఇచ్చారని చెప్తున్నారు. అందులో మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు కూడా ఇవ్వకుండా 5 శాతమే ఎక్సెస్ ఇచ్చారు.

(వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులు డౌన్ డౌన్.. చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయసాగారు)

ప్రభుత్వం ఒక నిబంధన పెట్టింది. సంవత్సరంలో పూర్తి చేస్తేనే మిగిలిన 16 శాతం ఇవ్వాలనే నిబంధన పెట్టింది. కానీ, ఆరోజు రాజశేఖర రెడ్డి గారు ఎటువంటి నిబంధన లేకుండా ఒక్కొక్క ప్రాజెక్టుకీ, 45 శాతం, 50 శాతం ఎక్సెస్ ఇచ్చి రాష్ట్ర ఖజానా మొత్తం కూడా దోపిడీ చేసినటువంటి ముఖ్యమంత్రి పేరుని, ప్రతిసారీ దివంగత నేత, దివంగత నేత అంటున్నాడు. దివంగత నేత  కాదు, దివంగత మేత మేసినటువంటి నాయకుడు రాజశేఖర రెడ్డి. ఆ పేరు ఉచ్చరించడానికే  అర్హత లేనటువంటిది. ఈ రాష్ట్రాన్ని భ్రస్టు పట్టించినటువంటి వ్యక్తి పేరు పది సార్లు ఈ శాసనసభలో చెప్పి ఈ శాసనసభను అగౌరవ పరుస్తున్నారు. దీనికి మీరు రూలింగ్ ఇవ్వాలి.

(వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులు డౌన్ డౌన్.. చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డిగారూ.

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులందరూ వారి నాయకుడికి మాట్లాడేందుకు అవకాశమిచ్చినందుకు తమ, తమ స్థానాలకు వెళ్ళసాగారు)

అంటే, జగన్మోహన్ రెడ్డి గారూ, మీరు మాట్లాడేటప్పుడు మినిస్టర్స్ ఇంటర్వీన్ కాకూడదు, మీకు నచ్చని విషయం వస్తే హౌస్ మీదకు దాడికి వచ్చినట్లు వస్తున్నారు. This is very un-fair. జగన్మోహన్ రెడ్డి గారూ, మీ సభ్యులకు చెప్పండి You cannot take the House for a ride. దయచేసి కూర్చోండి. It is very un-fair. చాలా బాధాకరం. మీరు మాట్లాడితేనే అందరూ వినాలి. ఎవరు మాట్లాడినా మీరు విననివ్వరు. మీరు అందరినీ వెల్‌లోకి పంపిస్తారు, It is not correct. Kindly, instruct your people to be peaceful. ఎవరు మాట్లాడినా వినే ఓపిక కావాలి అందరికీ. మీరు మాట్లాడితేనే అందరూ వినాలి, ఎవరు మాట్లాడినా వినరు. Please tell your Members to maintain discipline.

(తమ తమ స్థానాల్లో నిలబడి ఉన్న కొందరు వైఎస్సార్ సీపీ సభ్యులచే సభకు అంతరాయం కలుగసాగింది)

Sit down Nehru garu, It is very un-fair. Every Minister has a right to intervene.

(జగన్మోహన్ రెడ్డి గారికి మైకు ఇవ్వబడింది)

...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల) : అధ్యక్షా, ఆశ్చర్యకరమైన విషయమేమంటే 21.9 శాతం ఎక్కువగా కోట్ చేస్తే, ఐదు శాతం కంటే ఎక్కువగా కోట్ చేయకూడదని గతంలో ఒక జీవో ఉంది కనుక ఆ ఐదు శాతం మాత్రమే 'యాక్సెప్ట్' అని మిగిలిన 16.9 శాతం 'బోనస్' అని సాక్షాత్తు ముఖ్యమంత్రి గారు చెప్పారు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'షేం, షేం' అని నినాదాలు చేశారు)

నిజంగా మా అదృష్టం, కారణమేమంటే కోట్ చేసినవారు 25, 30 శాతం ఎక్కువగా కోట్ చేసి ఉంటే, ఆ ఐదు శాతం మాత్రమే అంగీకరించి మిగిలిన 25 శాతం బోనస్ క్రింద ప్రకటించేవారు.

(ఈ సందర్భంగా అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

సంవత్సర కాలంలో ప్రాజెక్ట్ పూర్తిచేయాలని టెండర్లు పిలిచారు. అదే సంవత్సరంలో ప్రాజెక్ట్ పూర్తి చేస్తే టెండర్ ప్రకటనలో లేని 'బోనస్' తరువాత ఇవ్వడం ఏమిటి? టెండర్లు పిలిచేటప్పుడు ఈ బోనస్ క్లాజ్ గురించి చెప్పలేదు. మొత్తం టెండర్ పేపర్లను నేను చెక్ చేశాను ఇటువంటి క్లాజ్ ఎక్కడా కనపడలేదు.

(ఈ సందర్భంగా సభలో అధికార, విపక్షాల నడుమ వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

ఇది 'ఈనాడు' దినపత్రికలో వచ్చిన ఆర్టికల్, 'ఈనాడు' మీ (అధికారపక్ష సభ్యులనుద్దేశించి) అఫీషియల్ గజెట్‌లో (ఈనాడు దినపత్రిలో ప్రచురించిన వ్యాసం ప్రతిని 'ఆరు నెలల్లో అసాధ్యం' శీర్షిక సభకు చూపిస్తూ). . .

(ఈ సందర్భంగా అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

కథ అంతా చదవను, కేవలం బుల్లెట్ పాయింట్స్ మాత్రమే చదువుతాను. పట్టిసీమ ఎత్తిపోతలను పూర్తిచేయడానికి కనీసం రెండేళ్ళు, గుత్తేదారుతో ఒప్పందం, భూసేకరణ, రకరకాల సమస్యల మీద డిలే.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఈ విషయంపై ఎక్కువ సమయం తీసుకొని, ఎక్కువ నిందారోపణలు చేయడం కోసం నేను మాట్లాడడం లేదు. ఇంతవరకు నేను సబ్జెక్ట్‌పై మాత్రమే మాట్లాడాను. ఈ సబ్జెక్ట్‌లో ఏం చేశారు, ఏం చేస్తున్నారు, ఏం జరుగుతుందని అధికారపక్షం వారిని అడుగుతున్నాను. దయచేసి పట్టిసీమ ప్రాజెక్ట్‌ను రద్దు చేయండి. పోలవరంపై ధ్యాస పెట్టి పూర్తి చేయండి. నిధులు ఎక్కువగా ఉంటే ఆ నిధులను గాలేరు-నగరి, హంద్రీ-నీవా, వెలుగొండ ప్రాజెక్టులపై పెడితే ప్రాజెక్టులు పూర్తి అవుతాయి. పోలవరంపై ఎక్కువగా శ్రద్ధ పెడితే యుద్ధప్రాతిపదిపై ప్రాజెక్టు పూర్తి కావడానికి అవకాశం ఉంటుంది. (బెల్) This is my humble request.

MR.SPEAKER: Minister garu...

(ఈ సందర్భంలో ప్రధాన సచేతక్ శ్రీ కాలవ శ్రీనివాసులు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరసాగారు)

శ్రీ కాలువ శ్రీనివాసులు(రాయదుర్గం) : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకుడి జోలికి పోకుడదన్నా ఆయనే మమ్ములను రెచ్చగొడుతున్నారు. నా వద్ద ఇంగ్లీష్ పాఠాలు నేర్చుకోండని గౌరవసభ్యులకు పిలుపు ఇచ్చారు.

('సీఎం డౌన్, డౌన్' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

ప్రతిపక్ష నాయకుడు ఎంతటి మేధావి అంటే 1986–87వ సంవత్సరంలో హైదరాబాదులోని శివశివాని పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఒక విద్యార్థి మారుతి వ్యాన్‌లో ప్రశ్నపత్రాలు దొంగలించారు. ఆ విద్యార్థి ఎవరని వెతికితే చివరకు జగన్మోహన్ రెడ్డి అని తేలింది.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

ఇటువంటి వ్యక్తి దగ్గర ఇంగ్లీషు పాఠాలు నేర్చుకోవాలా? దివంగతనేత, మహానేత అని చెప్పుకుంటున్న రాజశేఖర్ రెడ్డి గారు ఒక సందర్భంలో స్వయంగా జగన్‌తో వేగలేకపోతున్నామని జగన్ తల్లి విజయమ్మ రోశయ్య గారితో చెప్పారు. బెంగళూరు నుంచి జగన్ రాకుండా చూడాలని రాజశేఖర్ రెడ్డి గారు విజయమ్మతో చెపితే, కన్నకొడుకు కదా అలా ఎలా చేయగలమని విజయమ్మ రోశయ్య గారితో చెప్పారు. ఇది ఒక ఇంటర్వ్యూలో చెప్పిన మాట నేను చెబుతున్నాను.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి అభ్యంతరాలు తెలియజేశారు)

MR.SPEAKER: Please go back to your seats.

(ఈ సందర్భంలో నీటి పారుదల శాఖా మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరసాగారు)

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం): అధ్యక్షా, పోలవరం ప్రాజెక్ట్, పట్టిసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ మీద వాస్తవాలు రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తామనే భయంతో వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు సభను అడ్డుకుంటున్నారు. ఇది పిరికిపంద చర్య. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా, ప్రక్క రాష్ట్రాల వారికి లేని విషయాలు తెలియజేసే విధంగా, అసత్య ప్రచారాలు, అసత్య మాటలను మాట్లాడిన జగన్మోహన్ రెడ్డి. . . (మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారు ఒక్క నిమిషం ఆగండి. మీ (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) లీడర్, మీ పార్టీ సభ్యులు మాట్లాడితే సభ అంతా వినాలి, సభలో ఎవరు మాట్లాడినా మీరు వినరు.

(ఈ సందర్భంగా సభలో అధికార, విపక్షాల నడుమ తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

సభ్యులు మాట్లాడుతుంటే వెల్‌లోకి, పోడియంలోకి వచ్చి అల్లరి చేస్తారు. మీరు సభ్యత నేర్చుకోవాలి. దయచేసి కూర్చోండి. ప్రొసీడింగ్స్ వినండి.

(సభకు తీవ్ర అంతరాయం)

సభ్యులకు ఇంగ్లీష్ రాదని, నా దగ్గరకు రండని మీ నాయకుడు చెప్పారు. దానికి సమాధానంగా అధికారపక్ష సభ్యులు మాట్లాడారు.

(ఈ సందర్భంలో పోడియం వద్దనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'పట్టిసీమ దొంగ, చంద్రబాబు దొంగ', అని నినాదాలు చేయసాగారు)

దయచేసి కూర్చోండి. సభలో మాట్లాడిన వారి ప్రసంగాన్ని వినకుండా అల్లరిచేయడం సరైంది కాదు. You cannot take the House for a ride. Please go back to your seats. Leader of the House is there, he will react if necessary. దయచేసి ప్రొసీడింగ్స్ నడవనీయండి. మంత్రి గారు సమాధానం చెప్పనీయండి. మీరు (ప్రతిపక్ష నాయకుడిని, ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) చెప్పింది సరైందని, మిగతావారు చెబితే మేము వినం అనడం సరైంది కాదు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

జగన్ గారు మీ ఆధ్వర్యంలో మీ సభ్యులు ఇలా చేయడం మీకు మంచిది కాదు.

('వ్యక్తిగత ఆరోపణలు చేయరాదు' అని ప్రతిపక్ష సభ్యులు పదే పదే చెప్పసాగారు)

దయచేసి మీ సభ్యులను సీట్లల్లో కూర్చోమని చెప్పండి. Please go back to your seats.

(ఈ సందర్భంగా పోడియంలోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'చంద్రబాబు నాయుడు డౌన్, డౌన్' 'పట్టిసీమ దొంగ చంద్రబాబు డౌన్ డౌన్' అని పదే పదే నినాదాలు చేస్తూ, పేపర్లు చించి పోడియంలో పైకి ఎగురవేశారు)

...

శ్రీ రావెల కిషోర్‌బాబు(ప్రత్తిపాడు): అధ్యక్షా, ఎస్టిమేట్లు పెంచి కోట్లరూపాయలను దోచుకున్న చరిత్ర కలిగిన రాజశేఖర్‌రెడ్డిగారి కుమారుడు జగన్‌మోహన్ రెడ్డికి...... (మైకు కట్‌చేయబడింది) అదే ప్రాజెక్టును మా గౌరవముఖ్యమంత్రిగారు ఆ రోజు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇచ్చినపుడు 2004లో రూ.1660కోట్లు ఉంటే ఇదే రాజశేఖర్‌రెడ్డి ఎస్టిమేట్‌లను సంవత్సరం సంవత్సరం పెంచి రూ.5,150 కోట్లకి పెంచి రూ. 929కోట్లని దోచుకున్న చరిత్ర గల రాజశేఖర్‌రెడ్డి రైతు ద్రోహి అని చెబుతున్నాను. గుండ్లకమ్మ ప్రాజెక్టు రిజర్వాయర్ 2003లో రూ.162కోట్లు ఉంటే 2009లో అదే ప్రాజెక్టుని రూ.592కోట్లకి పెంచి అడ్డగోలుగా దోచుకున్నటువంటి చరిత్ర గల రాజశేఖర్‌రెడ్డి రైతుద్రోహి, ఆయన కుమారుడు రైతుద్రోహి.

జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చి వేల కోట్ల రూపాయలు దోచుకున్న చరిత్ర గల రాజశేఖర్‌రెడ్డి రైతుద్రోహి. ముడుపులకోసం ఎస్టిమేట్‌లు పెంచిన చరిత్ర రాజశేఖర్‌రెడ్డిది. ఆ డబ్బు దోచుకున్నది జగన్‌మోహన్‌రెడ్డి. వీళ్లు మాట్లాడుతున్నారు. రవీంద్రనాథ్‌రెడ్డికి మిక్సింగ్‌ప్లాంట్‌లు పెట్టించి రైతులకు ఎరువులు దొరకకుండా చేసి బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుని ఎరువులు కావాలంటే లాఠీ దెబ్బలతో బాధించి, హింసించినటువంటి చరిత్ర రాజశేఖర్‌రెడ్డిది. కనీసమద్దతు ధర లేకుండా రూ.50,000కోట్లు రైతులు నష్టపోతే కేవలం రూ.1,600 కోట్లు మాత్రమే రైతు రుణమాఫీ కింద ఇచ్చిన చరిత్ర గల రాజశేఖర్‌రెడ్డి రైతుద్రోహి, అతని కుమారుడు రైతుల పాలిట శాపం.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గట్టిగా అరిచారు.)

అంతేకాదు 2006లో బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్‌కి ఆ రోజు రాజశేఖర్‌రెడ్డి కృష్ణా మిగులు జలాలు మాకు అవసరంలేదని చెప్పి, రైతుల పాలిట శాపంగా ఒక మరణశాసనం రాసినటువంటి చరిత్రగల రాజశేఖర్‌రెడ్డి రైతుద్రోహి. ఉచిత విద్యుత్తు 9 గంటలు ఇస్తామని చెప్పి, కనీసం రోజుకి 4 గంటలు కూడా ఇవ్వకుండా రైతులను అడ్డగోలుగా నిలువదోపిడి చేసినటువంటి చరిత్ర రాజశేఖర్‌రెడ్డిది. ఆదర్శరైతుల ముసుగులో ఆ పార్టీ కార్యకర్తలు రైతులను దగా చేసిన మాట వాస్తవం కాదా అని సభా ముఖంగా అడుగుతున్నాను. రాజశేఖర్‌రెడ్డి పరిపాలనలో 1479 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నటువంటి విషయం వాస్తవం కాదాని నేను అడుగుతున్నాను. ఈరోజు గౌరవముఖ్యమంత్రి గారు రైతులపాలిట రక్షకుడిగా, రైతులను ఆదుకోవాలని, వారిని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లాలని రైతు రుణమాఫీ చేసి.....

(‘గల్లీగల్లీమే చోర్‘,‘చంద్రబాబు చోర్‘ అని వైఎస్సార్ పార్టీ సభ్యులు పోడియం ముందు నిలబడి నినాదాలు చేయసాగారు)

రాయలసీమకు సాగునీరు, తాగునీరు అందించిన అపర భగీరథుడు మా గౌరవముఖ్యమంత్రిగారు. అభినవ కాటన్ మా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు. (అధికారపక్షంవారు బల్లలు చరిచారు) చంద్రబాబునాయుడిగారి బొమ్మను రాయలసీమ ప్రజలందరూ పూజించే రోజులు వస్తున్నాయని చెప్పి ప్రతిపక్షపార్టీనాయకులకు భయం పట్టుకుంది. వీరి భయమేమిటంటే ఈ పట్టిసీమ విజయవంతమైతే రాయలసీమ సస్యశ్యామలం.... (మైకు కట్‌చేయబడింది)

(పట్టిసీమ దొంగ – చంద్రబాబు దొంగ అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

శ్రీ కూన రవికుమార్(ఆముదాలవలస): అధ్యక్షా, సభలో వీళ్లు ఎందుకు గొడవచేస్తున్నారో అర్థం కావడంలేదు. ప్రతిపక్షనాయకులు అందరూ ఇంగ్లీష్ నేర్చుకోవాలని సభ్యులందరికీ సూచన చేశారు. సభలో అందరికీ ఇంగ్లీష్ నేర్పుతానని చెప్పారు. ఇంగ్లీష్ నేర్పాలంటే ఆయనకున్న నేపథ్యం ఏమిటనేది కొద్దిగా తెలుసుకోవాలని గౌరవసభ్యులు కాలవశ్రీనివాసులు సూచన చేస్తే దానికి వీళ్లు ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారో అర్థంకావడం లేదు. ఆయనని ఒకసారి సభలో చెప్పమనండి మేడ్చల్ కోర్టులో గత పదిసంవత్సరాల క్రితం వరకూ పదిసంవత్సరాల కేసు నడిచింది. ఆ రోజు ప్రశ్నాపత్రాలు తీసుకువెళ్లే దాంట్లో రాజశేఖర్‌రెడ్డిగారి కార్లోనే ప్రశ్నాపత్రాలు దొంగలించబడ్డాయనేది మేడ్చల్ కోర్టులో కేసు ఉన్నమాట వాస్తవమో, కాదో చెప్పమనండి. అలానే ఒక ముఖ్యమంత్రిగా ఆనాడు రోశయ్యగారు, విజయమ్మగారితో అన్నమాటలు జగన్‌తో వేగలేకపోతున్నాం, బెంగళూరు పంపించండి మీరైనా చెప్పండి అని చెప్పి ఆ రోజు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన సమావేశ పత్రికను సమావేశంలో మా కాలవ శ్రీనివాసులు గారు సభలో ప్రస్తావన చేస్తే అది ఏదో అభూత కల్పనగా, అది జరగని విషయం అన్నట్టుగా ఈ రోజు సభలోకి వచ్చి సభ్యులందరూ కూడా సభా సమయాన్ని వృథా చేయడం అనేది చాలా విరుద్ధమైనది. సభలో కూడా ఎప్పుడూ చూస్తున్నాం. అధికారపక్ష సభ్యులు మాట్లాడినా, ప్రభుత్వం మాట్లాడినా మాట్లాడనివ్వకుండా సభలోకి వచ్చి గొడవచేయడం, వెల్‌లోకి వచ్చి గొడవ చేయడం జరుగుతోంది.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గట్టిగా అరిచారు.)

ప్రతిపక్షనాయకుడు మాట్లాడితే మేము అందరూ కూడా పూర్తిగా వినాలి. అవాస్తవాలు మాట్లాడినా, అసంబద్ధమైన మాటలు చెప్పినా, సాక్షాత్తు సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌ని ప్రశ్నించే విధంగా సభలో మాట్లాడినా సభ్యులందరూ గాని, ప్రభుత్వం గాని మిన్నకుండా ఉండాలంటే ఇది ఎంతవరకూ రాజ్యాంగబద్ధమో ఒకసారి ఇక్కడున్న సభ్యులందరూ కూడా ఆలోచనచెయ్యాలని కోరుతున్నాను.

(అంతరాయం)

(పట్టిసీమ దొంగ – చంద్రబాబు దొంగ అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నినాదాల కొనసాగాంపు.)

శ్రీమతి పీతల సుజాత(చింతలపూడి): అధ్యక్షా, సభ జరుగుతున్న తీరు చూస్తుంటే చాలా దురదృష్టకరం. ఈరోజున అవగాహనా రాహిత్యం గల సభ్యులు యిక్కడ ఉండడం రాష్ట్ర ప్రజలు చేసుకున్నటువంటి దౌర్భాగ్యం. ప్రజల కష్టాలు వీరికి పట్టవు. సమస్యలు అసెంబ్లీకి తీసుకువచ్చి ఆ సమస్యలు పరిష్కారం చేసుకునే ప్రయత్నం చేద్దామనే ఆలోచన వీరికి ఉండదు.

సబ్జెక్ట్ మొదలైనప్పటినుంచి ఒకసారి అబ్జర్వ్ చెయ్యండి. అస్తమాను ఎక్సెస్ ఎమౌంట్, టెండర్లు వాళ్లకి వచ్చాయి మాకు రాలేదు. అంతా డబ్బుల గొడవ, టెండర్ల గొడవే తప్ప వీళ్లకి అసలు ప్రాజెక్టు వల్ల ఎవరికి ఉపయోగం అనేది చర్చకు రానిస్తున్నారా, ఈరోజు రాయలసీమలోని నాలుగుజిల్లాలు కూడా మంచినీరు లేక, సాగునీరు లేక కటకటలాడిపోతున్నాయి. గత పదిసంవత్సరాల కాలంలో వాళ్ల తండ్రిగారు కానీ, మిగతా ముఖ్యమంత్రులు కానీ ఎవ్వరూ రాయలసీమను పట్టించుకోలేదు. ఈరోజున పట్టిసీమనేది ఒకటి కట్టి తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమగోదావరి జిల్లాలకు ఒక చుక్క నీరు నష్టం లేకుండా ప్రతిసంవత్సరం సముద్రంలోకి వెళ్లే 3,000 టి.ఎమ్.సిల వరద నీటిని మాత్రమే రాయలసీమకు తరలించి, వాళ్ల దాహార్తి తీర్చి వాళ్లు సంతోషంగా ఉండాలని చెయ్యాలనుకుంటే వీళ్లకి బాధ ఎందుకు? రాయలసీమ ప్రజలు బాగుపడకూడదు, ఎప్పుడూ కూడా బాంబులు, ఫ్యాక్షనిష్టులతో జనాలు మలమలమాడుతూ చచ్చిపోవాలన్నది వీళ్ల కోరికలాగున్నది. నాలుగు జిల్లాల్లోని ప్రజలు ఉపాధి కోసం వేరే రాష్ట్రాలకు వెడుతున్నారు. అది వీళ్లకి కడుపుమంట. రాయలసీమ ప్రజలకు సాగునీరు, తాగునీరు వస్తే ప్రజలు ఇప్పటికే చంద్రబాబునాయుడుగారికి గుడి కడుతున్నారు, దేవుళ్లా పూజిస్తున్నారు. రాబోయే రోజులలో చరిత్రహీనులుగా వాళ్లు మిగిలిపోతున్నారన్న ఒకే ఒక భయంతో ఈ రోజు కడుపుమంటతో వాళ్లు రెచ్చిపోతున్నారు. చరిత్రహీనులుగా మిగిలిపోతారు, రాయలసీమ ద్రోహులుగా మిగిలిపోతారు. పశ్చిమగోదావరి జిల్లా, తూర్పుగోదావరి జిల్లాలోని ఒక్క రైతుకి కూడా నష్టం లేకుండానే రాయలసీమ ప్రాంతానికి నీరు తరలిస్తున్నారు. మీరు కావాలని రెచ్చగొట్టద్దు అని వారిని కోరుతున్నాను.

(పట్టిసీమ *** చంద్రబాబు *** అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అరుస్తూ నినాదాలు చేస్తూనే వున్నారు.)

రాజకీయాలు చేయొద్దు. రాజకీయ దురుద్దేశంతో మీరు ప్రవర్తిస్తున్నారు తప్ప మీకు ఇంకా ఏమీ తెలీదు. మీకు రోజు ఇదే వ్యాపకం అయిపోయింది. గౌరవ మహిళాసభ్యురాలు రోజాకి ఆ రోజున తెలుగుదేశం పార్టీ ఆమెకి భిక్షపెట్టింది. ఆరోజున రోజాగారికి ఒక విలువ ఇచ్చింది తెలుగుదేశంపార్టీ. గౌరవముఖ్యమంత్రిగారు మాట్లాడినపుడు మంచి-చెడ్డ తెలియకుండా ఆమె హావభావాలు కానీ, ఆమె రన్నింగ్ కామెంట్రీ కానీ చాలా సిగ్గుచేటు. చంద్రబాబునాయుడిగారి అనుభవం ముందు ఆమె ఆయన కాలిగోటికి కూడా సరిపోదు. కానీ ఆమె రన్నింగ్ కామెంట్రీ చాలా దారుణంగా ఉంది. ఆమెను సస్పెండ్ చేసి బయటికి పంపించండి.

(అంతరాయం)

...

(అప్పటికే పోడియం, వెల్‌ను వైఎస్సార్ సిపీ సభ్యులు చుట్టుముట్టారు)

*** Expunged as ordered by the Chair

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి-రూరల్)ః అధ్యక్షా, మా హక్కులకు భంగం కలుగుతున్నాయి. ఇంత దుర్మార్గంగా వీళ్లంతా కూడా మా ముందు నుంచుంటున్నారు. వాళ్ల బెంచ్‌ల దగ్గర నుంచోవడం లేదు. మిమల్ని నేను కోరేది ఒక్కటే అధ్యక్షా. వీళ్ల ప్రవర్తన "అరాచకవాదులుగానూ, అరాచక ఆటలకి వారధులుగానూ" ఉన్నారు. ఆటవిక సంప్రదాయాలను పాటిస్తున్నారు. నాయకుడు "బాల***, గజ***, బాగ్దాద్ గజ*** గా మారాడు" ప్రశ్న పత్రాల *** , వేల కోట్ల రూపాయలకు దోపిడికి గురయ్యాడు. ఇలాంటే నేతలు ఎలా ఉందంటే 'తివిరి ఇసుకనుండి తైలంబు తీయవచ్చు, చేరి మూర్ఖుని మనసు రంజింపచేయలేము' ఈ జగన్మోహనరెడ్డిని రంజింప చేయలేము. ఇలాంటి మూర్ఖపు నేతలు మనకు గ్రహణం. ఎందుకంటే ...............

(వైఎస్సార్ సీ.పీ. సభ్యులచే ఓ... ఓ... అంటూ రాగాలతో సభకు తీవ్ర అంతరాయం కలుగ సాగింది.)

*** ఊరుకో.. *** అవతలికి పొండి. అధ్యక్షా, వీళ్ళని... పేపర్లు విసురుతున్న వాళ్ళని... ఇలా అరుస్తున్న వాళ్ళని ఎక్స్‌పెల్ చేయండి. వాళ్ళపై చర్యలు తీసుకోండి. కొంతమందినైనా ఎక్స్‌పెల్ చేయండి అని నేను కోరుతున్నాను. వారిది దుర్మార్గపు విధానం. చట్టసభలను గౌరవించలేని ఇలాంటి మూర్ఖపు విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. నేను ఒకటే చెబుతున్నాను... ఏమీ లేక... ఆడలేక మద్దెల ఓడు అన్నట్లుగా ఈ నాయకులు చేసే విధానం, ఆన్సర్ వినలేరు, సమాధానం భరించలేరు. వీళ్లకు సరైన గుణపాఠం చెబుతారు ప్రజలు. మేము చెబుతున్నాం. జగన్మోహన రెడ్డీ, నీ విధానం తప్పు. నీ మూర్ఖపు విధానం వల్ల, నీ ఆటవిక విధానం వల్ల నీవు సర్వభ్రష్టత్వం పట్టబోతున్నావు. నీకు చిప్పకూడు, జైలు శిక్ష తప్పదు. వీళ్ళందరూ కూడా, ఆరోజున చెట్టుకొకరై పుట్టకొకరై చెల్లాచెదురవుతారు. దయచేసి, నీ అదుపులో......(మైకు కట్ చేయబడింది.)

శ్రీ బి.జయనాగేశ్వర రెడ్డి(ఎమ్మిగనూరు)ః అధ్యక్షా, రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ కూడా చాలా నిరాశ నిస్పృహలతో ఉంటే, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పట్టిసీమ ప్రాజెక్టు ప్రకటించిన తరువాత, ఆంధ్ర రాష్ట్ర రైతాంగం కూడా చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఉంటే ఒక చరిత్రహీనుడులాగా ఈ రోజు జగన్మోహనరెడ్డి పట్టిసీమ ప్రాజెక్టుకు అభ్యంతరం చెబుతూ, వారి సభ్యులనంతా కూడా ఒక నియంతలాగా, రెచ్చగొట్టి పంపించడం చాలా దురదృష్టకరం. ఇటువంటి సభ్యులు మన ఆంధ్రరాష్ట్ర శాసనసభలో ఉండటం మన అందరి దురదృష్టంగా నేను తెలియజేస్తున్నాను. పట్టిసీమ ప్రాజెక్టు వల్ల కేవలం రాయలసీమ ప్రాంతమే కాదు, కృష్ణా డెల్టాలో మాకు... జూన్, జూలై మాసాల్లో కృష్ణా డెల్టాకు

*** Expunged as ordered by the Chair

నీళ్లు వచ్చేవి. కానీ, ఆగస్టు మాసం వచ్చినా గానీ మాకు నీళ్ళ రావడంలేదు. ఆగస్టు నెలలో నాట్లు నాటుతూ ఉంటే, ఆ పంటలు చివరకు నవంబర్, డిసెంబర్ మాసాలొచ్చినా పంట చేతికి వచ్చే అవకాశం లభించడం లేదు. నవంబర్, డిసెంబర్ నెలల్లో తుపానులు వచ్చి మా పంటలు నష్టపోతూ వుంటే... ఆ విషయాన్ని గమనించిన గౌరవ ముఖ్యమంత్రి గారు పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన నిర్ణయాన్ని తీసుకుంటే అందరూ స్వాగతించాల్సింది పోయి విమర్శలకు దిగడం ఏ మాత్రం సమంజసంగా లేదు. పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణం వల్ల కృష్ణా జిల్లా, గుంటూరు మరియు రాయలసీమ ప్రాంతంలోని నాలుగు జిల్లాల ప్రజానీకానికి మేలు జరుగుతుంది. ప్రజానీకం చాలా సంతోషంగా ఉన్నారు. కానీ, రాయలసీమ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి ఈ విధంగా సభలో మాట్లాడటం దౌర్భాగ్యం. ఈ విధంగా ప్రతిపక్షపార్టీ సభ్యులు ఒక ***లాగా సభలో ప్రవర్తించడం ఏ మాత్రం సమంజసంగా లేదు. కేవలం దురదృష్టం వల్లే ఇలాంటి నాయకులు సభలో ఉన్నారు.

శ్రీ బొండా ఉమామహేశ్వర రావు(విజయవాడ-సెంట్రల్):అధ్యక్షా, అత్యంత ప్రాధాన్యమైన ఈ ఇస్యూ మీద ముఖ్యమంత్రి గారు మంచి ప్రాజెక్టు ఇచ్చినందున, రాష్ట్ర ప్రజలు ఎప్పుడు ఈ ప్రాజెక్టు ప్రారంభమవుతుందా అని చూస్తున్న సందర్భంలో సీబీఐ కోర్టు 420గా అభివర్ణించినటువంటి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈ సభలో కూడా తన 420లచేత ఈ సభలో అడ్డగోలుగా అంతరాయం చేయిస్తున్నారని రాష్ట్రంలోని కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు. ఇతడు చిన్నప్పటి నుంచి అనేక నేరాల్లో పాల్గొన్నటువంటి వ్యక్తిగా అందరికీ తెలుసు. వైఎస్ రాజశేఖరరెడ్డిగారు బతికి ఉండగా చేసిన దుర్మార్గాలు దోపిడీలకు సాక్షి ఈ అవినీతి కొడుకు వైఎస్‌జగన్మోహన్ రెడ్డి. 16 నెలలు జైలులో ఉండి ఇవాళ ఖైదీ నం.6093గా వున్నది నిజం కాదా అని జగన్మోహన్‌రెడ్డి గారిని అడుగుతున్నాను. చెర్లపల్లి జైలులో చేసినట్లు నిండు సభలో ఈ విధంగా చేయడం మంచి పద్ధతి కాదని జగన్మోహన్‌రెడ్డిగారికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇవాళ మీరు ఈ సభలో మాట్లాడే ప్రతి మాటకు విలువ ఉంది, వారి తండ్రి రాజశేఖరరెడ్డిగారు బతికున్నప్పుడు గానీ, వారి తల్లి విజయలక్ష్మిగారు చెప్పినటువంటి నిజమైన మాటలే మేం చెబుతుంటే ఆ మాటలు వినే ఓపిక కూడా లేని జగన్మోహన్‌రెడ్డిగారి మీద, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల మీద చర్య తీసుకోమని కోరుతున్నాం. సభను అడ్డగోలుగా ఉదయం ప్రారంభమైనప్పట్నుంచి పూర్తయ్యే దాకా స్టాల్ చేస్తున్నారు. సభ్యులు రోజాగారు ఇష్టమొచ్చినట్లుగా బండ బూతులు మాట్లాడుతున్నారు. నిండు అసెంబ్లీలో రోజా ఆంటీగారి మీద కూడా చర్య తీసుకోమని కోరుతున్నాం. ఇవాళ మీరు ఐరన్ లెగ్‌లై ఎక్కడ ఉంటే అక్కడ సర్వనాశనం. కొడాలి నాని గారు గాని, రోజా గారు గానీ చేసినటువంటి దారుణమైన పరిస్థితులను చూస్తున్నాం. దయచేసి వీరి మీద చర్యలు తీసుకోమని ................
***

(వైస్సార్‌సీపీ సభ్యుల నుంచి అంతరాయం)

*** Expunged as orderd by the Chair

(వైస్సార్‌సీపీ సభ్యుల నుంచి అంతరాయం)

**MR. SPEAKER: Now the House stands adjourned for 15 minutes.**

**( The House then adjourned at 11.45 a.m.)**

...

**(విరామం అనంతరం సభ మధ్యాహ్నం 1.07 గంటలకు మరల సమావేశమయింది గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

MR.SPEAKER: Now reply by the Minister for Irrigation.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి(రాయచోటి) (మైకు లేకుండా) ః అధ్యక్షా, 344 మీద మా లీడర్ మాట్లాడడం ఇంకా కంప్లీట్ చేయలేదు....

మిస్టర్ స్పీకర్ః కంప్లీట్ చేశారు.

(వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయం )

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం)ః అధ్యక్షా, పోలవరం మీద, పట్టిసీమ మీద ప్రతిపక్షాలు ఈ రోజు ఏదైతే సమాచారం అడుగుతున్నారో అన్నీ కూడా యివ్వటానికి ప్రభుత్వం తరఫున మేం సిద్ధంగా వున్నాము. రాష్ట్రం నూతనంగా ఏర్పడిన తరువాత ప్రస్తుతం మన రాష్ట్రంలోని 13 జిల్లాలకు గాను ఉత్తరాంధ్రలో మూడు జిల్లాలు, రాయలసీమలో కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు నాలుగు జిల్లాలు, క్రిష్ణా డెల్టా కింద క్రిష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు, అదేవిధంగా గోదావరి డెల్టా కింద ఉభయ గోదావరి జిల్లాలు, పెన్నా బేసిన్ కింద ఇటు ప్రకాశం, నెల్లూరు అటు రాయలసీమలోని కొన్ని ప్రాంతాలున్న విషయం గతంలో ఇరిగేషన్ మంత్రిగా పని చేసిన మీకు తెలుసు. ఈ రోజు రాష్ట్రంలోని 40 బేసిన్లలో ఐదు ప్రధాన బేసిన్లయిన నాగావళి, వంశధార, క్రిష్ణా, గోదావరి, పెన్నాలలో కాని, ఇతర 35 బేసిన్లలో కాని వచ్చి చేరిన నీటి ప్రవాహాలను సక్రమమైన పద్ధతులలో వినియోగించుకుంటూ ప్రస్తుతం మన

రాష్ట్రంలో సాగులో వున్న కోటి ఎకరాలు మాత్రమే కాకుండా, ఇంకా కోటి ఎకరాలు సాగులోకి తీసుకురావలసిన పరిస్థితులున్నాయి. రాష్ట్రం నూతనంగా ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో కష్టాలు, ఇబ్బందులు ఎక్కడున్నాయన్నది తెలుసుకోవటానికి 13 జిల్లాల ఇరిగేషన్ అధికారులతోనూ, సంబంధిత ముఖ్య అధికారులతోనూ చర్చించటానికిగాను దగ్గరదగ్గర వంద గంటలపాటు ఒక్క ఇరిగేషన్ అంశంపై సమయం కేటాయించినందుకు మేం ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

...

ఈ సంవత్సరం కొద్దిమేర వచ్చిన కృష్ణా జలాల ద్వారా ఏ విధంగా రాయలసీమలో కొంత ప్రాంతాన్ని కాపాడుకొన్నామో, అదే విధంగా రాబోయే రోజుల్లో కృష్ణా నదిలో ప్రవాహం తగ్గితే ఏ విధంగా రాయలసీమకు నీరివ్వలేని పరిస్థితులుంటాయి. కృష్ణా డెల్టా రైతాంగాన్ని ఎలా కాపాడుకోవాలి. అదే విధంగా నాగార్జున సాగర్ కుడికాలువ కింద గుంటూరు, ప్రకాశం జిల్లాలలో రైతులు ఇబ్బంది పడుతున్న సంగతి మీతోబాటు సభ్యులందరికీ తెలుసు. అదే విధంగా రాయలసీమలో రైతులు సాగునీరు అందక ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో, కృష్ణా జిల్లాలో నా నియోజకవర్గం నాగార్జునసాగర్ ఎడమకాలువ కింద చివరి భూముల రైతులు కూడా అవే ఇబ్బందులు పడుతున్నారు. ఎందుకంటే ఎడమకాలువ కింద నల్గొండ, ఖమ్మం జిల్లాలను దాటుకొని కృష్ణా జిల్లాలోని మూడో జోన్‌లోకి సాగర్ నీరు రాక ఆ ప్రాంత రైతులు ఇబ్బందిపడుతున్నారు. నేను స్వయంగా రైతుల బాధలు చూస్తున్నాను. ఇటువంటి ఇబ్బందికర పరిస్థితులు మన రాష్ట్రంలో ఉన్నాయి. గతంలో తొమ్మిది సంవత్సరాలు చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు నీరందించాం. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయ్యేలోపు పోలవరం ఆయకట్టు కింద పుష్కరం ఎత్తిపోతల పథకం కింద 1.5లక్షల ఎకరాలు, తాడిపూడి ఎత్తిపోతల పథకం కింద 1.5లక్షల ఎకరాలు మొత్తం మూడు లక్షల ఎకరాలు పోలవరం ప్రాజెక్టు కింద తీసుకొన్నాం. అదే విధంగా పోలవరం ప్రాజెక్ట్‌ను 2018 మార్చి లోపు పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ ద్వారా కేంద్ర ప్రభుత్వమే జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినది కాబట్టి పూర్తి చేస్తుంది. ఈ నాలుగు సంవత్సరాలలో వచ్చే నిధులను దృష్టిలో పెట్టుకొని పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కావాలంటే ఐదు దశలున్నాయి. స్పిల్‌వే, రాక్‌ఫిల్ డ్యాం, పవర్ ప్రాజెక్ట్, విశాఖపట్నం వైపు వెళ్లే ఎడమకాలువ, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాకు వెళ్లే కుడికాలువ పూర్తి చేయాలి. కుడికాలువలో మైలవరం నుంచి వెలగలేరు రెగ్యులేటర్ ద్వారా బుడమేరు డైరెక్షన్ ఛానల్ ద్వారా ఇబ్రహీంపట్నం దగ్గర గోదావరి జలాలను కృష్ణమ్మలోకి తరలించి ప్రకాశం బ్యారేజ్ కింది ఉన్న 13 లక్షల ఎకరాల ఆయకట్టుకు ఆ నీటిని తరలించే అవకాశముంది. ఇవన్నీ చూసిన తరవాత ముఖ్యమంత్రిగారికి వచ్చిన ఆలోచన అది. కేంద్ర జలసంఘం గురించి, బచావత్ ట్రైబ్యునల్ గురించి గౌరవ ప్రతిపక్ష నాయకులు చదివినవన్నీ కూడా గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ అవార్డులో ఉన్నాయి. ఆ విషయాలు మేం బయట ఎందుకు మాట్లాడడం లేదంటే పక్క రాష్ట్రాలకు మనం లేనిపోని తెలివితేటలు నేర్పకూడదు కాబట్టి.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

(పుస్తకం చూపిస్తూ) వినండి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర జలసంఘం నుంచి అనుమతి వచ్చిన తరవాత చేద్దామనుకున్నాం. పోలవరం ప్రాజెక్ట్ పూర్తయ్యే లోపు ఎర్లీ బెనిఫిట్ ఆఫ్ పోలవరం కింద ఆయకట్టును ఈ విధంగా మనం కాపాడుకొని పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేలోపు తాడిపూడి, పుష్కరం ఎత్తిపోతల పథకాల కింద మనం రైతులను కాపాడుకున్నాం. అదే విధంగా రేపు రాయలసీమను కాపాడుకోవాలని, ఆ ప్రాంతానికి తాగునీటి అవసరాలను తీర్చాలని ఒక ఎజెండాగా తీసుకొన్నాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

గతంలో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను మొట్టమొదటిసారి శాసనసభ్యునిగా ఎన్నికయ్యాను. మా సోదరుడు దేవినేని వెంకటరమణ నాగార్జునసాగర్ ఎడమకాలువ కింద చివరి భూములకు నీరందకపోవడంతో కృష్ణానది నుంచి 300 అడుగుల ఎత్తుకు నీటిని ఎత్తిపోతల పథకంద్వారా అందించాలని ఆలోచించారు కానీ దురదృష్టవశాత్తు రైలు ప్రమాదంలో చనిపోయారు. ఆ తరవాత జరిగిన ఉపఎన్నికలలో నేను నందిగామ నియోజకవర్గం నుంచి శాసనసభ్యునిగా ఎన్నికయ్యాను. మా అన్నయ్య ఆలోచనను అపుడు చంద్రబాబునాయుడుగారికి చెబితే రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉంది కానీ వెంకటరమణ కోరిక కాబట్టి నేను మంజూరు చేస్తానని చెప్పి ఎత్తిపోతల పథకానికి రూ.17కోట్లు మంజూరు చేశారు. 2003వ సంవత్సరంలో ఒక ఛాలెంజ్‌గా తీసుకొని ఎల్అండ్‌టి ఎమ్ఈసి కంపెనీలు తొమ్మిది నెలలలోనే ఆ పథకాన్ని పూర్తిచేసి 300 అడుగుల ఎత్తుకు నీటిని ఎత్తిపోతలద్వారా నాగార్జునసాగర్ కాల్వలోకి తరలించిన అనంతరం ఎన్నికలకు వెళ్లాను. అప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేసి అప్పుడు పనులను పర్యవేక్షించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను సస్పెండ్ చేయించింది. అపుడు కూడా ఇదే పరిస్థితి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి ఆధ్వర్యంలోని నీటిపారుదల శాఖ మంత్రిగా నేను చెబుతున్నాను. పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సంవత్సరంలోపు పూర్తిచేసి పోలవరం రైట్ మెయిన్ కెనాల్‌ద్వారా ప్రకాశం బ్యారేజ్‌కు తరలించి ఆ మేరకు కృష్ణానదిలో మిగిలే జలాలను రాయలసీమకు కేటాయించి ఆ ప్రాంతానికి తాగునీరు, రైతులకు సాగునీటి అవసరాలు తీర్చుతామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నదుల అనుసంధానంపై సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా చెప్పింది. 1982 నుంచి నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ద్వారా మన దేశంలో మూడు, నాలుగు దశాబ్దాలుగా చాలా ప్రయత్నాలు జరిగాయి. డా.కె.ఎల్.రావుగారు మహానది-గంగా-కావేరి అనుసంధానం గురించి రకరకాలుగా ప్రయత్నాలు చేశారు. వాజ్‌పేయ్ గారు ప్రధానమంత్రిగా, రాష్ట్రంలో

ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుగారు ఉన్నప్పుడు చొరవ తీసుకొని సురేశ్ ప్రభు గారిని టాస్క్‌ఫోర్స్ చైర్మన్‌గా చేసి అపుడు నదుల అనుసంధానంపై ప్రయత్నం చేశారు. ఇవన్నీ చూసిన తరవాత సుప్రీంకోర్టు 2012లో కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలిచ్చింది. నదుల అనుసంధానంపై ఎప్పటికప్పుడు ఏమి జరుగుతుందో సుప్రీంకోర్టుకు తెలియజేయాలని, కేంద్ర కేబినెట్ కూడా సంవత్సరంలో రెండు సార్లు తెలియజేయాలని ఆదేశించింది. 29 రాష్ట్రాల నీటిపారుదల శాఖ మంత్రులతో కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ఉమాభారతిగారి ఆధ్వర్యంలో అక్టోబర్, నవంబర్, జనవరి, ఫిబ్రవరిలలో నాలుగు సమావేశాలు జరిగాయి. రేపు 19వ తేదీన న్యూఢిల్లీలో జరిగే సమావేశానికి అన్ని రాష్ట్రాల నీటిపారుదల శాఖ మంత్రులను, ముఖ్య కార్యదర్శులను కేంద్ర జలవనరుల సంఘం పిలిచింది. ఈ విషయంలో సుప్రీంకోర్టు చొరవ తీసుకొని నదులను అనుసంధానం చేయడంతోబాటు ఇంట్రా–లింకింగ్‌లో రివర్ బేసిన్‌లను ఏ విధంగా కలుపుతారని ప్రశ్నించడంతోబాటు ఆయా బేసిన్‌లకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. గత అక్టోబర్‌లో కేంద్ర జలసంఘం న్యూఢిల్లీలో నిర్వహించిన సమావేశానికి అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను, నీటిపారుదల శాఖ మంత్రులను పిలిచి విజ్ఞాన్‌భవన్‌లో ఒక కార్యక్రమం నిర్వహించారు. ఆ సమావేశంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు మాత్రమే ప్రెజెంటేషన్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టు మీద మన రాష్ట్రం ఏ విధంగా ధ్యాస పెట్టింది, దృష్టి పెట్టింది ముఖ్యమంత్రిగారు తెలియజేశారు.

కరవుపీడిత ప్రాంతాలను చూస్తే చాలా బాధ కలుగుతుంది. కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలోని కుప్పం, పలమనేరు, తంబళ్లపల్లిలలో పర్యటించాను. మా శాఖ ఇంజనీర్లను అందరినీ నాతో తీసుకెళ్లి ఒక్కొక్క జిల్లాలో రెండు రోజులు పర్యటించి అక్కడ వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా చూశాను. అక్కడి పరిస్థితులు అత్యంత బాధాకరంగా, దయనీయంగా, భయానకంగా ఉన్నాయి. కుప్పం, పలమనేరు, మదనపల్లి, తంబళ్లపల్లిలో 1500 అడుగుల లోతు బోర్లు వేసి నీటిని తోడి చెరువులలో నింపుకొని ఎన్‌టిఆర్ సుజల స్రవంతి పథకం ద్వారా వంద ట్రాక్టర్లు పెట్టి ఆ ప్రాంతంలో తాగునీరు అందిస్తున్నారు. మదనపల్లిలో చెట్లు ఎండిపోయి తాగడానికి కూడా నీరులేని పరిస్థితి ఉంది. తంబళ్లపల్లిలో "నీరు–చెట్టు'' కార్యక్రమాన్ని ప్రారంభించాం. ఇటువంటి పరిస్థితుల్లో రాయలసీమకు నీరివ్వాలంటే హంద్రీ–నీవా నుంచి, గాలేరు–నగరి నుంచి నీరు తీసుకోవాలి. మా ప్రభుత్వం జూన్ 8వ తేదీన పదవీ ప్రమాణస్వీకారం చేస్తే కృష్ణా నదికి జూలై నెలలో వరద వచ్చింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ పనులు ఎందుకు చేయలేదని వారు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. వారికి పది సంవత్సరాలు పరిపాలించే చక్కటి అవకాశం ప్రజలు వారికిచ్చారు.

లక్షా 30వేల కోట్ల రూపాయల విలువ గల టెండర్లు లక్షా 91వేల కోట్లకు వారు పెంచి ఇపుడు వారు మాట్లాడుతుంటే బాధ వేస్తుంది. ఉమ్మడి రాష్ట్రంలో సుమారుగా రూ.1,33,730 కోట్లకు వాస్తవంగా పరిపాలనానుమతి ఇచ్చి దానిని రూ.1,90,000కోట్లకు పెంచారు. అంటే

పెంచిన విలువ రూ.56,867కోట్లు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌వరకు తీసుకొంటే ముందుగా రూ.63,616కోట్లకు పరిపాలనా అనుమతిచ్చి దానిని రూ.82,864కోట్లకు పెంచారు. అంటే సుమారు రూ.19,248 కోట్లకు పెంచారు. ఇవాల్టికి కూడా మొదటి ఈపీసీ విధానంలో చేపట్టిన పులిచింతల ప్రాజెక్టుకు కరెంట్ లేదు.

…

నేను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత చేపట్టిన మొట్టమొదటి కార్యక్రమం, ఎన్ని కేసులు అక్కడ లిటిగేషన్‌లో ఉన్నా కూడా ముందు కరెంటు పనులను పూర్తి చేయండని, వెంటనే టెండర్‌ను ఫైనలైజ్ చేయమని ముఖ్యమంత్రిగారు నాకు చెప్పారు. విజయవాడ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో పులిచింతల ప్రాజెక్టు సెట్టింగ్ వేసి నీళ్లను పంపు మోటర్‌ను పెట్టి విజయవాడ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో పులిచింతల ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. కరెంట్ పనులు పూర్తి కాలేదు అయినా ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటే, మీకు ఫ్లడ్ వస్తుంది, మీరు అక్కడ జనరేటర్లను పెట్టి అక్కడ ఎంత ఆపగలరో అన్ని టిఎంసీలను ఆపమని చెప్పారు. ఏదైతే ఈరోజు 13 టిఎంసీల వరకు, ప్రక్క రాష్ట్రాల్లో ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ వాళ్లకు నచ్చజెప్పి ఒక్క పశువుకుగానీ, ఒక్క మనిషికి గానీ ఇబ్బంది లేకుండా 13 టిఎంసీల నీటిని పులిచింతల ప్రాజెక్ట్‌లో నిలబెట్టి ఈ సంవత్సరం డెల్టాను కాపాడుకున్నాము. అదే కరెంటు పనులు కాలేదని నేను వాళ్లను తిడుతూ కూర్చొని ఉండి నేనేదో రాజకీయం చేస్తే ఆ 13 టిఎంసీల నీరు ఈరోజు నిలబడేవి కాదు. అంటే ముఖ్యమంత్రిగారి ఆలోచనా విధానం, ఈ విధంగా చేయండి మీరు, అట్లాగే  కృష్ణ ఫ్లడ్ వస్తుంది, ఉమా నీవు ఏమి చేస్తావో నాకు తెలియదు, సోమశిల కాలవ మీదకు, కండలేరు కాలవల మీదకు వెళ్లండి, పోతిరెడ్డిపాడు దగ్గర నిల్చోండి, లేకపోతే కడపలో ఎన్ని టిఎంసీలు పెడతారు, కర్నూల్లో ఎన్ని టిఎంసీలను పెడతారు, ఫ్లండ్ అంతా తీసుకెళ్లి ఆ రిజర్వాయర్లలో పెట్టమని ప్రతి రోజు ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేశారు. ఆ విధంగా రెవ్యూ చేయడం వలన నెల్లూరు జిల్లాలో పెన్నా బేసిన్‌లో నీళ్లు రాకపోయినా 8 లక్షల 30 వేల ఎకరాల్లో పంటలు పండించిన చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారిది. ఎందుకంటే నాకు కూడా కొత్తే, వారు 10 సంవత్సరాలపాటు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు, 9 సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా పని చేశారు కాబట్టి ప్రతి రోజు మోనిటర్ చేసి ఏ లెవల్ ఎక్కడ పెడుతున్నారు, ఏ నీళ్లు ఎక్కడకు వెళ్లుతున్నాయో మీరు గమనంలోకి తీసుకోండని చేప్పేవారు. ఈ నీళ్లు ఒక్క టిఎంసీ రావాలన్నా,  జూన్ 8వ తేదీన కృష్ణా డెల్టాలో నారుమళ్లు వేసుకోవాలంటే 3 టిఎంసీల మంచి నీళ్ల కోసం ప్రక్క రాష్ట్రాల వారిని మేము ప్రాధేయపడిన ఇబ్బందులను మీరు చూశారు. అంటే మంచినీళ్ల కోసం కూడా ఎన్నో ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

అదే విధంగా పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కూడా చాలా స్పష్టంగా, ఈరోజు తాడిపూడి చూశాము, పుష్కరం చూశాము, లేకపోతే హంద్రీనీవా, గాలేరు నగరి, చాగల్‌నాడు, ఇవన్నీ కూడా మినిమమ్ మూడు సంవత్సరాలు, నాలుగు సంవత్సరాలు, అయిదు సంవత్సరాలు, పది

సంవత్సరాలు అంటే ఒక ప్రాజెక్టును తీసుకున్న తర్వాత ఒరిజనల్ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్, ఎస్కలేషన్స్, తర్వాత ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైమ్ ఇవన్నీ కూడా చూసిన తర్వాత ఒక ఆలోచన చేశాము. ఎట్టి పరిస్థితుల్లో ప్రాజెక్ట్‌ను ఒక సంవత్సరం లోపు పూర్తి చేయాలి. సంవత్సరం లోపు పూర్తి చేయాలంటే ఇపిసి క్యాప్ క్రింద 4.9 పర్సెంట్, 4.99 పర్సెంట్, 4.92 పర్సెంట్ ఈ విధంగా ఈ చర్చంతా మరలా చెబుతాను. జీఓ నెం.13, జీఓ నెం.22 కడిగేస్తానన్నాడు. ఆ కడిగేసేటప్పుడు అన్నీ కడుగుతాను. కాబట్టి ఇప్పుడు ఆ చర్చలోకి నేను వెళ్లడం లేదు. ఇవాళ ఎట్టి పరిస్థితుల్లో ఈ సంవత్సరం ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి కృష్ణా ప్రకాశం బేరేజీకి నీళ్లు తీసుకొస్తే ఆ మేరకు ఆ నీళ్లను శ్రీశైలం దగ్గర నుండి రాయలసీమను కాపాడుకోవచ్చనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలోని తెలుగుదేశం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకుంటే, రాయలసీమ పేరు ఎందుకు పెట్టలేదు? అంటే ప్రక్క రాష్ట్రాల వారికి మీరు మేలుకొలుపు పలుకుతున్నారా? ఇవాళ ఇంత స్పష్టంగా 16.8 టిఎంసీలు హంద్రీనీవాలో ఆపమని, మోటర్లను కట్టేయమని, ప్రతి రోజు మా మీద అభియోగాలను మోపుతూ కంప్లైంట్స్ పెట్టారు. అయినా సరే ముఖ్యమంత్రి గారు ఆ లెవల్స్ పర్మిట్ చేసే వరకు ఒక్క రోజు కూడా ఆపొద్దని చెప్పి ఆయన చూపించిన చొరవ గానీ, ఆయన మాకు సపోర్ట్ చేసిన విధానం గానీ, ఇవాళ 5 టిఎంసీలు ఇటు కర్నూల్లో గానీ, 11.3 టిఎంసీలు ఏదైతే అనంతపురం, ఈ జిల్లాలను మేము కాపాడుకున్నాము.

అట్లాగే ఈరోజు చాలా స్పష్టంగా ఎక్సెస్ టెండర్లు కూడా, ఏదైతే అమౌంటు 5 పర్సెంటు దాటి 16.9 పర్సెంటేజ్ ఉందో రెండే రెండు టెండర్లు వచ్చాయి. ఎల్ అండ్ టి కంపెనీ ఒకటి, ఎంఐఎల్ కంపెనీ ఒకటి. ఎల్ అండ్ టి కంపెనీ 28.9కి అడిగింది, ఎంఐఎల్ 21.9కి అడిగింది. ఆ 21.9కి కూడా స్పష్టంగా ఎట్టి పరిస్థితుల్లో ఒక సంవత్సరం లోపు పూర్తి చేస్తేనే ఆ 16.9 పర్సెంటు పేమెంటు జరిగే విధంగా ఎట్టి పరిస్థితుల్లో సంవత్సరం లోపు పూర్తి చేసే విధంగా, మొబిలైజేషన్ అడ్వాన్స్ కూడా ఇవ్వము అని చాలా స్పష్టంగా కండీషన్స్‌లో పెట్టి ఆ విధంగా టెండర్లను పూర్తి చేసి సర్వే పనులను ప్రారంభించాము. పోలవరం రైట్ మెయిన్ కెనాల్ 30 పర్సెంట్ పనులను కూడా ఏదైతే పోలవరం డ్యామ్ క్రింద పనులను పూర్తి చేసే అదృష్టం కలిగింది. తప్పకుండా పోలవరం రైట్ మెయిన్ కెనాల్ పనులను పూర్తి చేస్తాం, పట్టిసీమ లిఫ్ట్ ద్వారా ఇటు నీళ్లు తీసుకొస్తాం, రాయలసీమ కరువు పీడిత ప్రాంతాలకు సాగు నీరు, తాగు నీరును అందించి అక్కడి ప్రాంతాన్ని కాపాడతాము.

అట్లాగే ఇందాక ఆల్‌మట్టి డ్యామ్ గురించి కూడా చాలా స్పష్టంగా చెప్పాను. ఏదైతే 524.8 మీటర్లకు పెంచడం వల్ల ఎంత ఇబ్బంది వచ్చిందో దానిని ఏ విధంగా బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్‌లో, మీరు అధికారంలో ఉండగా ఎంత నష్టం జరిగిందో కూడా చెప్పాను. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు, ఇవాళ ఏదైతే శాసనసభ్యులు గానీ, రాష్ట్ర రైతాంగం గానీ మా దృష్టికి తీసుకొస్తున్న సమస్యలన్నింటినీ కూడా ముఖ్యమంత్రిగారు స్పష్టంగా

మాకు చెప్పిందేమంటే రేపు రాబోయే రోజుల్లో ఈ నాలుగు నెలలు కూడా మీరు గానీ, మీ అధికారులు గానీ కాలువల మీద ఉండండి, పనులను పర్యవేక్షించండి, "నీరు చెట్టు" కార్యక్రమం క్రింద భూగర్భ జలాలను పెంచే విధంగా, చెరువులకు కాలువలను బాగు చేసుకొని భూగర్భ జలాలను పెంచండి, ప్లస్ నీరు చెట్టు క్రింద కార్యక్రమాలను పూర్తి చేయండి, ఎంత డబ్బైనా ఇస్తానని చెప్పారు. అట్లాగే బడ్జెట్ కేటాయింపులను గురించి కూడా వారు చెప్పారు. నాకు ఒకటే విశ్వాసం ఉంది. ఇవాళ ముఖ్యమంత్రిగారే స్వయంగా ఇరిగేషన్ డిపార్ట్‌మెంటును పర్యవేక్షించి ఎన్ని నిధులు తీసుకురావాలని ఆయన ఒక ఆలోచనను చేసుకున్నారు. ముఖ్యమంత్రిగారి సంకల్పం. మా సంకల్పం ఇటు హంద్రీనీవాను పూర్తి చేసి మదనపల్లి వరకు నీళ్లు తీసుకెళ్లాలి, గండికోటకు నీళ్లు తీసుకెళ్లాలి, తోటపల్లిని పూర్తి చేయాలి, ఏదైతే పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ఈ ఒక్క సంవత్సరంలో పూర్తి చేసి తద్వారా ఇటు కృష్ణాడెల్టాను కాపాడటం జరుగుతుంది. ఇంతకు ముందు గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాల్లో ఒకే ఒక్కటి చెప్పి ముగిస్తాను.

ఏదైతే గోదావరికి పొంగి, గోదావరికి వరద 30 రోజులో 40 రోజులో వస్తుందని చెప్పారు. గత 20 ఏళ్లు ధవళేశ్వరం బ్యారేజ్ తర్వాత 8500 క్యూసెక్కులు దాటి ఫ్లడ్‌ని లెక్కేశాము. 1988వ సంవత్సరంలో 185 రోజులు, 1989వ సంవత్సరంలో 203 రోజులు, 1990వ సంవత్సరంలో 278 రోజులు, 1991వ సంవత్సరంలో 323 రోజులు, 1992వ సంవత్సరంలో 203 రోజులు, 1994వ సంవత్సరంలో 167 రోజులు, 1995వ సంవత్సరంలో 240 రోజులు, 1996వ సంవత్సరంలో 180 రోజులు, 1997వ సంవత్సరంలో 186 రోజులు, 1998వ సంవత్సరంలో 208 రోజులు, 1999వ సంవత్సరంలో 195 రోజులు, 2000 సంవత్సరంలో 156 రోజులు, 2001వ సంవత్సరంలో 169 రోజులు, 2002వ సంవత్సరంలో 113 రోజులు, 2003వ సంవత్సరంలో 144 రోజులు, 2004వ సంవత్సరంలో 164 రోజులు, 2005వ సంవత్సరంలో 160 రోజులు, 2006వ సంవత్సరంలో 170 రోజులు, 2007వ సంవత్సరంలో 208 రోజులు, 2008వ సంవత్సరంలో 136 రోజులు, 2009వ సంవత్సరంలో 107 రోజులు, 2010వ సంవత్సరంలో 171 రోజులు, 2011వ సంవత్సరంలో122 రోజులు, 2012వ సంవత్సరంలో 131 రోజులు, 2013వ సంవత్సరంలో 185 రోజులు, 2014వ సంవత్సరంలో 137 రోజులు ఫ్లడ్ వచ్చింది. ఇంత స్పష్టంగా లెక్కలుంటే మున్నేరుకొచ్చినా, వైరాకి వచ్చినా, కట్టలేరుకు వచ్చినా, మేము తీసుకొచ్చే నీళ్లన్నీ కూడా 8500 క్యూసెక్కుల చొప్పున ఒక్కరోజు ఫ్లడ్‌ని ఎత్తి తీసుకొస్తున్నాం, అదే రైట్ మెయిన్ కెనాల్‌లో ప్రకాశం బ్యారేజ్ దగ్గర 3 టిఎంసీలు ఉంటాయి, 18 వేల క్యూసెక్కులు వెళ్లే కాలువలు ఉన్నాయి. ఎప్పటికప్పుడు వచ్చిన నీళ్లను 12 అడుగులు ప్రకాశం బ్యారేజ్ దగ్గర పెట్టుకొని కాలవల ద్వారా పంపిస్తాం. ఈ వాస్తవాలు తెలియకుండా ఇవాళ ప్రకాశం బ్యారేజ్ దగ్గరకు నీళ్లు ఎలా తీసుకెళతారు? లేకపోతే ధవళేశ్వరం 3 టిఎంసీలే ఉంటుంది కదా 10 లక్షల ఎకరాలకు నీళ్లు ఎలా ఇస్తారని అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. ఇవన్నీ తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ట్యూషన్లు పెట్టుకుంటారో, మా

దగ్గరకు వచ్చి నేర్చుకుంటారో, లేకపోతే ఇంకా తెలిసిన వాళ్లను పెట్టుకుంటారో కాస్త ఇవన్నీ తెలుసుకొని గౌరవ ప్రతిపక్ష నాయకులు, గౌరవ ప్రతిపక్ష సభ్యులు మాట్లాడితే బాగుంటుంది. తప్పకుండా పట్టిసీమను సంవత్సరంలోపు పూర్తి చేసి, రాయలసీమ హంద్రీనీవా, గాలేరునగరి వంటి చివరి ప్రాంతాలకు, కర్నూలు, కడప, చిత్తూరు అన్నింటికీ కూడా నీళ్లిచ్చి ఆ ప్రాంత ప్రజలను కాపాడతామని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

...

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, (గౌరవ సభాపతి స్థానం వైపు చూపిస్తూ) ఇది మీ టెండర్ డాక్యుమెంట్. దీంట్లో ఎక్కడైనా టెండర్ పిలిచేటప్పుడు "16.9% bonus" అనే పదం ఉందా? మొదటి అంశం క్రింద నేను అడుగుతున్నాను. చెప్పండి? ముందుగా అందుకు సంబంధించిన సమాధానం మీరు చెప్పండి. నేను కూర్చుంటాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం):అధ్యక్షా, ప్రతిపక్షనాయకుడి ధ్యాసంతా 16.9% bonus పైనో, పర్సంటేజ్‌లపైనో ఉంటుంది.

(అంతరాయం)

అధ్యక్షా, కమీషన్లు, కలెక్షన్లు తప్ప మరొకటి కాదు. ఎల్ అండ్ టి కంపెనీ 28.9% గా టెండర్ వేస్తుందని నేను కలగంటానా? అదే విధంగా ఎం.ఇ.ఎల్. కంపెనీ 21.9% గా టెండర్ వేస్తుందని ఏ ఇరిగేషన్ మినిస్టర్ కలగంటాడు? కమీషన్లు ఆశించారా అని వారు అనుకుంటారు. నేనేమైనా కమీషన్లకు ఆశపడతానా? పర్సంటేజ్‌లకు ఆశపడతానా? అన్ని విషయాలను చెబుతాను. టెండర్ డాక్యుమెంట్లోని 28 (1) (b) నందు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. "Tender with premium above 5 % excess over IBM also will be accepted subjected to the condition that payment will be restricted up to 5% excess for the work done till its completion and the payment of excess premium over and above 5% will be payable only. If the work is completed as per agreed milestones and within the original agreement period without any extension of time. Failure to complete the work on the above lines, then the payment will be restricted to 5% excess over IBM only and the tenderer is not entitled for payment of excess premium quoted by him over and above 5%".

జగన్మోహన్ రెడ్డి గారు, మీకు ఎంతసేపటికి కమీషన్లు, పర్సంటేజ్‌లే కనబడుతున్నాయి. చంద్రబాబునాయుడుగారికి మరియు మాకు గోదావరి నదిలో కలిసిపోయిన 3,000 క్యూసెక్కుల నీరే కనబడుతోంది. మా ధ్యాసేమో సముద్రంలోకి పోయే ఫ్లడ్ వాటర్‌ను ఎట్లా తెచ్చుకుని కరువుపీడిత ప్రాంతమైన రాయలసీమ ప్రాంతాన్ని కాపాడుకోవాలని, ఉత్తరాంధ్ర ప్రాంతమైన వెనుకబడిన ప్రాంతాన్ని ఎలా కాపాడుకోవాలని, డెల్టా ప్రాంతాన్ని ఎలా బతికించుకోవాలనేదే మా నాయకుడి ధ్యాస, మా ప్రభుత్వం ధ్యాస, మా ధ్యాస, నా సహచర

మంత్రులందరి ధ్యాస అది. మీ ధ్యాసేమిటంటే, మీ తండ్రిగారి హయాంలో జలయజ్ఞాన్ని ధన యజ్ఞంగా మార్చారు. వారిని ఏమైనా అందామంటే, సభలో వారు లేరు. రాజశేఖరరెడ్డి గారి వారసుడిగా ఇవాళ నీవేదైతే వారసత్వాన్ని అడుగుతున్నావో, అదే విధంగా రాజశేఖరరెడ్డి గారి జలయజ్ఞం ధనయజ్ఞం, అవినీతి డబ్బులు కూడా నీవే కట్టాలి, నీవే కట్టాలి, నీవే కట్టాలి. రాష్ట్ర ప్రజలకు కూడా నీవే సమాధానం చెప్పాలి.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా........

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా...........

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారు దయచేసి కూర్చోండి. Leader of the House మాట్లాడతారు. Please be seated. Yes. Leader of House gets priority, Please.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి: అధ్యక్షా, ఏమి అన్యాయం ఇది?

(ఆ సందర్భంగా ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి, జ్యోతుల నెహ్రూ, పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు గౌరవ సభాపతి పోడియం వద్దకు చేరి సభకు అంతరాయం కల్గించసాగారు)

(సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. Yes. Leader of the House gets priority. సభా నాయకుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. Leader of the House wants to speak, మైక్ ఇవ్వొద్దని మీరు ఎట్లా చెబుతారండి? అది కూడా తెలియకుంటే ఎట్లా? జగన్మోహన్ రెడ్డి గారూ తరువాత మాట్లాడండి. ముఖ్యమంత్రి గారిని మాట్లాడనీయండి. అది కూడా మీకు తెలియదా?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా, సబ్జెక్ట్ పైన క్లారిటీ ఇచ్చిన తరువాత మళ్లీ మాట్లాడమని చెప్పండి. అధ్యక్షా, ప్రతిపక్షపార్టీ నేతకు ఏమైనా డౌట్స్ ఉంటే, నేను క్లారిటీ ఇచ్చిన తరువాత అడగమనండి. ప్రొసీజర్ ఉంది. గౌరవ సభ్యులకు నేను అప్పీల్ చేస్తున్నాను. ముందు నేను క్లారిటీ ఇచ్చిన తరువాత ఏమైనా డౌట్స్ ఉంటే అడగమనండి. అన్నింటికీ సమాధానం చెబుతాం.

(ప్రతిపక్షసభ్యుల చేత సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్: సభా నాయకుడు మాట్లాడతాననూ అన్నప్పుడు తప్పకుండా అవకాశం ఇవ్వాలి. దయచేసి మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(సభకు అంతరాయం)

ఎప్పుడైనా సభా నాయకుడు మాట్లాడాలనుకుంటే తప్పకుండా అవకాశం ఇవ్వాలి. వారు క్లారిటీ ఇచ్చిన తరువాత మీకు అవకాశం వస్తుంది. అప్పుడు డౌట్స్ ఉంటే అడగండి. అంతేగానీ, ఈ విధంగా సభకు అంతరాయం కల్గించడం భావ్యం కాదు. What is this? What do you want? Hon'ble Chief Minister wants to speak.

(ఆ సందర్భంగా "we want justice, we want justice" అంటూ పోడియం వద్ద ప్రతిపక్షపార్టీ సభ్యులు నిల్చొని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

జగన్మోహన్ రెడ్డి గారూ మీ సభ్యులను వెనక్కు పిలుచుకోండి. గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు. వారు సభా నాయకుడు, ఎప్పుడైనా మాట్లాడొచ్చు. కావాలంటే రూల్స్ చదువుకోండి, సంప్రదాయాలను గౌరవించండి.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా.........

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా.........

మిస్టర్ స్పీకర్: మంత్రి గారు మాట్లాడండి.

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థికశాఖామంత్రి): అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెప్పారు. దానిపైన ప్రతిపక్షనాయకులు క్లారిఫికేషన్ అడిగారు. కొంతవరకు మంత్రిగారు క్లారిఫై చేశారు. అదే ఇష్యూను ఫర్దర్‌గా క్లారిఫై చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ముందుకువచ్చారు తప్ప మరొకటి కాదు. వారు మాట్లాడిన తరువాత మళ్లీ మీకు అవకాశం వస్తుంది. తప్పకుండా మీరు ఏమైనా అంశాలుంటే ప్రస్తావించండి. మళ్లీ మంత్రి గారు క్లారిఫై చేస్తారు. అంతేగానీ, ఈ విధమైనటువంటి పద్ధతి మంచిది కాదు. వాస్తవాన్ని తెలుసుకోండి. గవర్నమెంట్ క్లారిఫై చేస్తుంది. మంత్రి గారు క్లారిఫై చేస్తారు, ముఖ్యమంత్రి గారు కూడా క్లారిఫై చేస్తారు. మీరు అడిగిన అంశంలో గౌరవ ముఖ్యమంత్రి గారు క్లారిఫై చేస్తారు. మీకు అవకాశం ఇవ్వకపోతే ఏమైనా మాట్లాడండి. అవకాశం వచ్చినప్పుడు మీరు సద్వినియోగం చేసుకోండి. ఇది మంచి పద్ధతి కాదు. I appeal to the Opposition Leader to take back your members.

మిస్టర్ స్పీకర్: గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడాలనుకున్నప్పుడు తప్పకుండా అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది. వారు మాట్లాడిన తరువాత మీరు మాట్లాడవచ్చు. క్లారిఫికేషన్స్ అన్ని మీరు అడుగవచ్చు. మంత్రి గారు సమాధానం చెబుతారు. అయితే, గౌరవ ముఖ్యమంత్రి గారిని మొదట మాట్లాడనీయండి. తరువాత మీరు మాట్లాడండి. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(ఆ సందర్భంగా "we want justice, we want justice" అంటూ పోడియం వద్ద ప్రతిపక్షపార్టీ సభ్యులు నిల్చొని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

No, జగన్మోహన్ రెడ్డి గారు ఇది పద్ధతి కాదు. మీ సభ్యులను వెనక్కి పిలవండి. మీ సభ్యుల్లో చాలా మంది సీనియర్లున్నారు. అన్ని విషయాలు తెలిసిన వాళ్లున్నారు. మీ మాట కాదనలేక ఈ విధంగా పోడియం వద్దకు వచ్చి సభా సమయాన్ని వృథా చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. ప్రతిపక్షనాయకుడు ఏమి చెబితే అది చేయడం మీకు అలవాటైపోయింది. దయచేసి సభలో రూల్స్, సంప్రదాయలు కనుక్కోండి. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నప్పుడు ఎప్పుడైనా మైక్ ఆగిపోయిన సందర్భముందా? ముఖ్యమంత్రి గారిని కూడా మాట్లాడనీయరా, మీరు? ఏమి పద్ధతండీ ఇది? నేను ఇందాకే చెప్పాను. మీ మాటే నెగ్గాలి, ఇంకెవరు చెప్పినా వినరు. మీరు చెప్పినట్టుగానే సభలో జరగాలి. No, please go back to your seats.

శ్రీ కె. అచ్చెన్నాయుడు: అధ్యక్షా........

మిస్టర్ స్పీకర్: మీరు సంప్రదాయాలను, రూల్స్‌ను ఉల్లంఘిస్తున్నారు. దయచేసి మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. అచ్చెన్నాయుడు గారు మీరు మాట్లాడండి.

శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి): అధ్యక్షా, పట్టిసీమ ప్రాజెక్టు పైన ప్రతిపక్షనాయకుడు మాట్లాడారు. దానికి మంత్రి గారు స్పష్టంగా సమాధానం చెప్పారు. ఇంకా చాలా విషయాలను చెప్పాలని గౌరవ ముఖ్యమంత్రి గారు భావిస్తున్నారు. అందుకే ముందుకు వచ్చారు. కానీ, పట్టిసీమ ప్రాజెక్టుకు సంబంధించిన సబ్జెక్ట్ ప్రతిపక్షపార్టీ దగ్గర లేదు. పట్టిసీమ ప్రాజెక్టు విషయంలో ఏదో ప్రజానీకాన్ని కన్‌ఫ్యూజ్ చేసి తద్వారా రాష్ట్రంలో ఏదో జరగరానిది జరుగుతోందని చెప్పే ప్రయత్నం చేశారు. అందులో ఏమీ సబ్జెక్ట్ లేక, ఈరోజున మళ్లీ ముఖ్యమంత్రిగారు మాట్లాడితే వాళ్ల బండారమంతా బయటపడుతుందనే ఉద్దేశంతో మాట్లాడనీయకుండా అడ్డుకోవడం చాలా దారుణం. మీరు చూస్తున్నారు. ప్రతిపక్షం ఏది మాట్లాడినా మేం అందుకు సమాధానాలను చెబుతున్నాం. కానీ, మేం మాట్లాడేటప్పుడు వాళ్లకు నచ్చకపోతే, కావాలనే ఉద్దేశంతో ఈ రకంగా పోడియంలోకి వచ్చి హౌస్‌ను స్టాల్ చేయడం చాలా దారుణం. ఇటువంటి ప్రతిపక్షపార్టీని మేం ఎప్పుడు కూడా చూడలేదు. దీనిపైన

మీరు కూడా గట్టిగా ఉండాలి. మా యొక్క హక్కులను కూడా మీరు కాపాడవలసిన బాధ్యత ఉంది. ప్రతిరోజు మీరు చూస్తూనే ఉన్నారు. వారికి కావల్సినవన్నీ వాళ్లు మాట్లాడుతున్నారు. మేం ప్రభుత్వం తరఫున సమాధానం చెప్పేసరికి, వాళ్లకు నచ్చిన విషయాలుంటే మొత్తం సభ్యులందరూ పోడియం వద్దకు వచ్చి ఈ రకంగా ప్రవర్తించడం ఏ విధంగా కూడా భావ్యం కాదు. మీరు కూడా ఆలోచనచేసి, గౌరవ ముఖ్యమంత్రి గారిని మాట్లాడనీయండి. ఆయన మాట్లాడిన తరువాత మీకు ఇంకా ఏమైనా అనుమానాలుంటే, మీకు పట్టిసీమ ప్రాజెక్టు పైన ఏమైనా విషయాలుంటే మళ్లీ మీరు అడగండి. అందుకు సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారూ, మీ సభ్యులందరికీ కూడా ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారంటే ప్రభుత్వానికి అధినేతే కాదు, సభలో కూడా సభా నాయకుడు. వారు ఏ సబ్జెక్ట్‌పైనైనా, ఎప్పుడు మాట్లాడతానంటే అప్పుడు అవకాశం ఇవ్వాల్సిన అవసరముంది. మీకు తెలియదు. చెబితే వినరు. మీరు చెప్పిందే నెగ్గాలనుకుంటారు. వినాల్సిన బాధ్యత మీకు కూడా ఉంది. అది కాకుండా మేం చెప్పిందే జరగాలి, మా మాటే నెగ్గాలనడం కరెక్టు కాదు. అది హౌస్‌లో సాధ్యం కాదు. దయచేసి కూర్చోండి. మొదట గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు, ఆ తరువాత మీరు మాట్లాడండి. అవకాశం ఇస్తాను. Please go back to your seats. దయచేసి వెళ్లి మీ స్థానాల్లో కూర్చోండి.

.....

MR. SPEAKER : Leader of the House.

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం): అధ్యక్షా, రాష్ట్ర విభజన తరువాత మనకుండే ప్రధాన సమస్య సాగునీరు, తాగునీరు. దీనిపైన ఈరోజు 344వ నిబంధన కింద చర్చ చేపట్టడం జరిగింది. ఈరోజు చర్చ జరిగిన తరువాత రాష్ట్ర ప్రజానీకానికి కూడా ఈ విషయంపై స్పష్టత రావల్సిన అవసరం ఉంది. అందుకే తమ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను. వాస్తవాలన్నీ ప్రజల దృష్టికి పెడితే, వాళ్లు తగిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. ఇప్పుడే మంత్రిగారు చాలా వివరణాత్మకంగా సమాధానం చెప్పారు. సభలో కూడా చర్చ జరిగింది. ఈరోజు ఒక్క విషయం మనం గుర్తుంచుకోవాలి. సాగునీరు విషయం అనేది అందరూ సులభంగా మాట్లాడితే అర్థమయ్యే సమస్య కాదు. నీరు అనేది చాలా సున్నితమైన సమస్య. నీటికోసం గ్రామాలు గ్రామాలు మధ్య, జిల్లాలు జిల్లాలు మధ్య గొడవలు జరుగుతున్నాయి.

రాష్ట్రాల మధ్య, దేశాలు దేశాలు మధ్య గొడవలు జరిగే సమస్య ఉంది. ఇది ఒక సున్నితమైన సమస్య. ప్రతిఒక్కరికీ నీరంటే ఒక సెంటిమెంట్ సమస్య కూడా. అలాంటి సందర్భంలో ఇక్కడ కూర్చున్న మనం ఆలోచించుకోవాల్సిందేమనగా, ఇటువంటి సున్నితమైన

సమస్యను పరిష్కరించుకోవాలనుకున్నప్పుడు పూర్వాపరాలను కూడా అందరూ అర్థం చేసుకోవల్సిన అవసరం ఉంది. ఈ శాసనసభకు ఎన్నికైన సభ్యులలో కొత్తగా మొదటిసారి ఎన్నికైన సభ్యులు చాలా మంది ఉన్నారు. మీరు కూడా స్టడీ చేసుకుంటే...

(ఈ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ భూమా నాగిరెడ్డి గారిచే అంతరాయం. తమ స్థానం నుండి లేచారు. )

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్..

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం): వాళ్లకెందుకు బాధ.. అధ్యక్షా, నేను ఇక్కడ రాజకీయాలే తీయడం లేదు. నేను సబ్జెక్ట్ చెప్పినప్పుడు ప్రతి ఒక్కరికీ వినే ఓపిక ఉండాలి.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్..

( ఈ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యులుచే అంతరాయం. )

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం): ఈవైపు ఉన్న సభ్యులు కానీ, ఆవైపు ఉన్న సభ్యులు కానీ, ప్రతి ఒక్కరం కూడా మనందరం ప్రజలకు జవాబుదారీతనం. మాకు మైకు వచ్చింది కాబట్టి ఏవైనా మాట్లాడతాం. వాస్తవాలేమున్నా వక్రీకరిస్తాం అంటే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో ఉండరు. నిన్న కరెంట్ ఇష్యూ ఏదైతే పత్రికల్లో వచ్చిందో దానిపై నిన్న చెప్పాను. మీరందరూ అన్ని విషయాలు అర్థం చేసుకోగలిగితే, రాష్ట్రప్రజానీకం కూడా అర్థం చేసుకోగలిగితే, ఎవరు రైట్, ఎవరు రాంగ్ అనేది అర్థమవుతుంది. ఈరోజు మళ్లీ అదే పత్రికను చదివితే మళ్లా కొన్ని ఆర్టికల్స్ వచ్చాయి. నేను వాటన్నింటిలోకి వెళ్లడం లేదు. నాఉద్దేశ్యం రాష్ట్ర ప్రజానీకానికి అర్థం కావల్సిన అవసరం ఉంది.

పోలవరం విషయంలో తేదీ16-3-2015న పోలవరం అథారిటీ మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్‌లో చాలా స్పష్టంగా చర్చిస్తూ, ఏదైతే ఇప్పుడున్న ఏజెన్సీ ఉందో వాళ్లే ప్రాజెక్టును పూర్తి చేసేందుకు సుముఖంగా ఉండి ఏకగ్రీవంగా తీర్మానం చేసి, అదేమాదిరిగా ఈ ప్రాజెక్టుకు ఎంత డబ్బులు కావాల్సి ఉందో ఆ విషయాలను చెప్పి, దగ్గర దగ్గర రూ.10,450కోట్లు కావాలి. సంవత్సరాల వారీగా 2015-16కు రూ.2,054కోట్లు, 2016-17కు రూ.4,439 కోట్లు, 2017-18కు రూ.1,275 కోట్లు, 2018-19కు రూ.1,976కోట్లు మొత్తం రూ.10,451కోట్లు కావాలని రెకమండేషన్ చేశారు. ఈ అథారిటీ చూసి మామూలుగా ఎవరైతే పోలవరం సీఈఓ ఉన్నారో is the Government of India nominee వారు ఒక joint secretryని nominate చేస్తారు. ఈ మీటింగ్‌కు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తరఫున కొహిలీ, జాయింట్ సెక్రటరీ, ఫైనాన్షియల్ అడ్వయిజర్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వాటర్ రీసోర్స్ మినిస్ట్రీ. ప్రదీప్ కుమార్

స్పెషల్ ప్రాజెక్ట్స్, ఫైనల్‌గా వారు రికమండ్ చేసిందేమంటే Resolved to recommend the reimbursement of expenditure incurred towards the construction of the Polavaram Project by the A.P.Government during the year subsequent to Constitution Authority.

Authority Constitute చేసిన తరువాత కూడా మీరు ఈ డబ్బులు Government of India కు ఇవ్వండి. It was also agreed upon that pending conversion of the meeting of the governing body the matter may be placed before Secretary for his concern in his capacity as Chairman of the governing body. Governing body chairman concerned secretary of Water Resources Ministry. అతనే ఛైర్మన్ కాబట్టి డబ్బులు ఇవ్వమని చాలా స్పష్టంగా రాశారు. ఇదెవరు అధ్యక్షా, Government of India Nominees ఉన్నారు. మన వాళ్లు ఉన్నారు. అదే విధంగా యాక్ట్ ఉంది. The Gazettee of India. దీనికోసం పోలవరం యాక్ట్ ఎలా తయారు చేశారో అందులో రాశారు. Powers and functions and duties of the Authorities. అందులో The authority shall execute the project preferably through the concerned State Department and or any other expert agency. అంటే ఏమిటి అధ్యక్షా, Authority Constitute చేసినప్పుడే Concern State Government Departments తో Execute చేయమని Authorityలో పెట్టారు. Authority కూర్చున్నారు. Authority కూర్చొని ఇప్పటికి ఖర్చయిన డబ్బులు ఇవ్వండి, భవిష్యత్‌లో కావల్సింది ఇంత అని రెకమండ్ చేశారు. నేను అడుగుతున్నాను అధ్యక్షా, ఏదంటే అది రాస్తే మనకు చెల్లిపోతుందని అనుకుంటే, దానికి సమాధానం నేను మీకు చెప్పవలసిన అవసరం లేదు కానీ, మీద్వారా, ఈ సభ ద్వారా ప్రజలకు కూడా చెప్పాలి.

(ఈ దశలో ప్రతిపక్ష సభ్యులచే మాకూ చెప్పాలి అంటూ అంతరాయం)

మీకు కూడా చెబుతున్నాను. మీకు పంపిస్తాను చదువుకోండి, చదువుకొని ఏం చెయ్యాలో మీరు కూడా ఆలోచించండి. మీరు చేసే వాదన ఏదైతే ఉందో ఆ వాదన ఎంతవరకు సబబు? ఎంతవరకు కరెక్ట్‌గా ఉంది మనం ఏం మాట్లాడుతున్నాం, ప్రజలేమనుకుంటున్నారు మీరు కూడా స్టడీ చేసుకోండి. నేను 9సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నాను. 10సంవత్సరాల కాలం ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నాను. విషయాలపై అవగాహన ఉంచుకొని మాట్లాడుతున్నాను. మరొక విషయాన్ని కూడా మీరు గుర్తుంచుకోవాలి. ఈ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులలో అత్యధికంగా ప్రయత్నం చేశాం. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి ఎన్‌టీ రామారావు గారు ముఖ్యమంత్రి అయ్యే వరకు కృష్ణా వాటర్ ఏదైతే సర్‌ప్లస్ వాటర్‌గా ఉందో దీనిని వాడుకోవచ్చని ఆలోచించకుండా ఇష్టానుసారంగా ముందుకు పోతే మొదటిసారి ఎన్‌టీ రామారావు గారు ముఖ్యమంత్రి అయిన తరువాతనే కృష్ణా జలాలు వాడుకునే హక్కు మనకుంది కాబట్టి ఆ హక్కును వినియోగించుకునేందుకు తెలుగు గంగ ప్రాజెక్టును తీసుకు వచ్చిన ఘనత ఎన్‌టి రామారావు గారిది. ( అధికారపక్ష సభ్యులచే చప్పట్లు. పతిపక్ష సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్...

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం) : అన్ని విషయాలు చెబుతున్నాను. మా నాయకుడు ఏం చేశారు? నేనేం చేశాను అన్ని విషయాలు చెబుతున్నాను వినండి. మీద్వారా ప్రజలలోకి కూడా వెళ్లవలసి ఉంది అందుకే చెబుతున్నాను. ఆ తరువాత ఎన్నో ప్రాజెక్టులు కట్టుకున్నాం. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత United Front ఏర్పాటైనప్పుడు ఆనాటి ప్రధాని దేవగౌడ సాక్షిగా ఆల్మట్టి డ్యాం ఎత్తును పెంచుతామన్నారు. పెంచడానికి వీలు లేదని నేను గట్టిగా ఆయనతో వాదన పెట్టుకుంటే ఆనాడు United Front లో ఉండే పెద్దమనుష్యులందరు, ముఖ్యమంత్రులందరూ కూడా నేను చెప్పిన వాదనలు విన్న తరువాత అందరూ కూడా ఇది కరెక్ట్ కాదు అని ఒక కమిటీ వేశాం. ఆ కమిటీని పరిశీలిస్తే ఆరోజు ముఖ్యమంత్రులతో ఒక Expert Committee constituted by the Chief Ministers of Assam, Bihar, Tamil Nadu, West Bengal. నలుగురు ముఖ్యమంత్రులతో ఒక Experts Committee constitute చేస్తే వాళ్లు ఒక రిపోర్ట్ ఇచ్చారు. వాళ్లు ఇంజనీర్స్‌ను పంపించారు. ఫైనల్‌గా వారు ఇచ్చిన రిపోర్టు Surplus quantity to be used by the Andhra Pradesh; thus a quantity about 47 TMC; 29 TMC under Telugu Ganga, 18 TMC under SLBC is proposed to be utilized out of the surplus in the Krishna System. The contention of Andhra Pradesh is that under Clause V (c) of the Award of Tribunal Andhra Pradesh is at liberty to use the remaining water without acquiring perspective right. Andhra Pradesh also feels that no restriction has been placed by the tribunal on construction of new works to utilize the remaining waters and that there is no restriction on Andhra Pradesh for the diversion of Krishna water outside the basin under Telugu Ganga Project.

ఇవన్నీ కూడా కోట్ చేస్తే అధ్యక్షా, Andhra Pradesh utilizing the surplus water of Krishna under the project mentioned above without acquiring any perspective rights appear to be in order. However, this issue of Andhra Pradesh using the surplus water may come up when the riparian states Maharashtra, Karnataka, Andhra Pradesh start discussion after 31st May 2000, on sharing the surplus waters of river Krishna. అంటే బచావత్ అవార్డు 2000 వ సంవత్సరం వరకూ ఉంటుంది. బచావత్ అవార్డు అయిన తర్వాత కొత్త ట్రైబ్యునల్ వస్తుంది. ఆ ట్రైబ్యునల్‌లో చర్చించేవరకూ ఈ నీళ్లను పూర్తిగా వాడుకునే హక్కు ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే ఉందని నలుగురు ముఖ్యమంత్రులతో వేసిన కమిటీ రిపోర్టు ఇచ్చారు. వాళ్లు ఇచ్చిన రిపోర్టులో కర్నాటకకు ఒక డైరక్షన్ ఇచ్చారు. వాళ్లు ఇదేవిధంగా ఒక రికమెండేషన్ ఇచ్చారు. Now, we have to examine what should be the FRL Almatti Dam to enter to the needs presently envisaged by Karnataka utilization of 173 TMC at upper Krishna. The Indian Institute of Science at Bangalore as arrived at 518.7 Mtrs as the FRL required for this purpose. However, allowing for probable loss in storage capacity due to siltation etc., the FRL or top of shutters may be fixed for the present at 519.6 Mtrs and the gates manufactured and erected accordingly. Almatti with FRL at 519.6 Mtrs will provide storage of 123 TMC which along with the storage of 37.8 TMC at Narayanapur will be quite adequate to take care of the annual requirement of 173 TMC presently envisaged under upper Krishna Project. ఎట్టి పరిస్థితిలో ఆల్మట్టి డ్యామ్ 519.6 మీటర్లకే confine చేయాలని వాళ్లు చాలా స్పష్టంగా రిపోర్ట్‌లో చెప్పారు. ఆ రిపోర్ట్ ప్రకారం వాళ్లు సుప్రీం కోర్టుకు వెళ్లారు. సుప్రీం కోర్టులో ఏమిచ్చారన్నది

ఇప్పుడు మీకు చదివి వినిపిస్తాను. రాష్ట్రానికి ఇవన్నీ తెలియాలి. సుప్రీం కోర్టులో చాలా స్పష్టంగా ఏం చెప్పారంటే, The Hon'ble Supreme Court pronounced the Judgment on 15.04.2000 in OS1 1997 Karnataka and OS2 1997 A.P. According to the Judgement OS1 1997 of Karnataka is dismissed as Scheme B is not a decision of the tribunal. బి అంటే సర్‌ప్లస్ నీటిని వాడుకోవడం. It is not any Tribunal. There is no bar for raising the height of Almatti upto 519.60 Mtrs subject to getting clearance from the appropriate authorities of the Central Government and any other Statutory Authority required under law. The question of further raising the height of Almatti upto 524.256 Mtrs at Almatti and the question of reallocation of water in the river Krishna basin if new data are produced by the State on the basis of improved methodology of gazing would be appropriately gone into the tribunal to be appointed by the Central Government on being approached by any of the three states. అంటే ఈ మూడు రాష్ట్రాలు కూడా ఎప్పుడైనా సరే అప్రోచ్ కావొచ్చు. 2000 వ సంవత్సరంలో అయిపోతుంది. అంతవరకూ 519.06 మీటర్లు కరెక్టుగా ఉంటుంది. మీకేదైనా అవసరమయితే అప్రోచ్ కావొచ్చునని చాలా స్పష్టంగా ఇచ్చారు.

ఫైనల్‌గా ఏమన్నారంటే, Hon'ble Supreme Court in its Judgement held that the allocation made by KWDT1 was unblocked and permitted the State of Karnataka to construct Almatti Dam upto height of 519.6 Mtrs to utilize 173 TMC. అంటే దీని ఉద్దేశం ఏమంటే, చాలా స్పష్టంగా కర్ణాటక రాష్ట్రం కావాలనే ఎత్తు పెంచాలని చూసినప్పుడు అప్పట్లో తెలుగుదేశం ప్రభుత్వం United Front లో ఉన్నప్పుడు కూడా రాష్ట్ర హక్కులు కాపాడటానికి అన్ని విధాలా ప్రయత్నం చేశాం. మా అధికారమెంత ఉందో పరపతిని అంతా ఉపయోగించుకొని దేశంలో ఉండే ముఖ్యమంత్రులును, మన వాళ్లని కాదు అధ్యక్షా, West Bengal ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసుగారిని, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధిగారిని, బిహారు ముఖ్యమంత్రి శ్రీ లాలూ ప్రసాద్‌యాదవ్‌గారిని, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ పి. మహంతాగారిని వీళ్లందరితో కమిటీ వేసి రిపోర్ట్ తెప్పించాము. దానివల్ల ఆరోజు ఆల్మట్టి ఎత్తును పెంచకుండా కాపాడాము.

అదేవిధంగా కొత్త ట్రైబ్యునల్ వచ్చింది. ఇది Krishna Water Dispute Tribunal. ఇంతకుముందే మంత్రిగారు చెప్పారు. (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మీరేం చేసారంటే శ్రీ సుదర్శన్‌రెడ్డి అన్న అడ్వకేట్ జనరల్‌ని పెట్టారు. ఆయన incompetent. ఎన్నోసార్లు పోరాడాం. మీకు చరిత్ర తెలియదు. ఈరోజు మీరిక్కడ సభలో మాట్లాడారు. ఆయనేం చేశారంటే, ఆయనను ట్రైబ్యునల్‌వాళ్లు అడిగారు. మీరీ మాదిరిగా సర్‌ప్లస్ వాటర్‌పైన కడుతున్నారు, దానికి మీరేమంటారని అడిగినప్పుడు పాత రిపోర్టులన్నీ చూపించాలి. ఆరోజు 5గురు ముఖ్యమంత్రులు ఇచ్చిన రిపోర్టును చూపించి ఉండాలి. ఏమీ చూపించలేదు. ఆయనేం

చేశాడంటే ఒక లెటరు ఇచ్చారు. ఆ లెటర్ ఏమిటంటే, This is the letter. ఆరోజు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) వీళ్లు చెప్పే మీ నాయకుని ఆధ్వర్యంలో నేను రాష్ట్రంలో నీళ్లు కాపాడాలని రాసిన లెటర్ చూస్తే, Before the Krishna Water Tribunal, New Delhi, dated 02.03.2006. Hon'ble Chairman and his companion Hon'ble members of the Krishna Water Tribunal, New Delhi. It is submitted that the following five projects has been planned by the State of Andhra Pradesh against the availability of surplus water of river Krishna. Velugonda, Handri-Niva Sujala Sravanti, Galeru-Nagari Sujala Sravanti, Kalwakurthy lift irrigation, Nettampadu lift irrigation. The State of Andhra Pradesh shall not claim any right to such surplus water by reason only of the use or the proposed use thereof in the said projects including any right to the continued use of such water because communities have grown relying on such use. All such water shall be available for equitable allocation to the parties by this Hon'ble tribunal to such a manner as this tribunal deems fit. అంటే ఈ 5 ప్రాజెక్టులకు సర్ప్లస్ వాటర్..

(ప్రతిపక్షనాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

ఇప్పుడు కాదు, నేను చెప్పినవన్నీ విన్న తర్వాత అడగొచ్చు. This is not the time. మీరు అర్థం చేసుకోవడానికి చాలా సమయం పడుతుంది. I will give the opportunity. అప్పుడు తీసుకోమనండి. నేను చెప్పేదేమంటే, ఎవరైనా సరే, సబ్జెక్ట్ స్టడీ చేయాలి. ఏదో ఊహించుకొని అరాకొరా మాట్లాడేసి సెల్ఫ్‌గోల్ వేసుకోవడం కాదు. ఈ లెటరు రాసినప్పుడు, 2006వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగా ఎవరున్నారు? ఎవరండీ ఆరోజు ముఖ్యమంత్రి? కృష్ణా మిగులు జలాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే చెందుతాయని ఎన్.టి.రామారావుగారు మొత్తం ప్రపంచమంతా చాటి చెప్పారు. ఎందుకని అంటే మనకు వరద వస్తే ముంపు వస్తుంది. కరవు వస్తే నీళ్లు రావు. అలాంటప్పుడు 75 శాతం dependability తీసుకున్నప్పుడు, మూడు రాష్ట్రాల మధ్య నీళ్లు ఇచ్చినప్పుడు.. ఏవైనా కష్టాలూ, నష్టాలూ వచ్చినప్పుడు మనం కూడా భరిస్తున్నాం కాబట్టి, ఆరోజు బచావత్ అవార్డ్‌లో మిగులు జలాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వాడుకోవచ్చు అని చాలా స్పష్టంగా చెబితే (శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారినుద్దేశించి) వీళ్ల తండ్రి ఆరోజు అధికారంలో ఉండి ఆ మిగులు జలాలు మాకు అవసరం లేదు అని రాసిచ్చారంటే ఎంత దుర్మార్గం అధ్యక్షా, అది మేం అడుగుతున్నాం. (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు)

అధ్యక్షా, దానిని బేస్ చేసుకుని ఈ Krishna Water Dispute Tribunal - Karnataka shall not utilize more than 194 TMC in a 65% dependable water year and not more than 303 TMC in average year from upper

Krishna Water Project. It includes allocation of 130 TMC for UP Stage III with reservoir level of Almatti Dam at 524.256 Mtrs.

…

524.256 మీటర్ల ఎత్తు పెంచవచ్చని మీరు ఇచ్చిన లెటర్ ఆధారంగా వాళ్ళకు నీళ్ళు ఇచ్చారు. మనకు నీళ్ళు ఎగ్గొట్టే పరిస్థితి వచ్చింది. దానిపైన మళ్ళీ ప్రభుత్వాలు సుప్రీం కోర్టుకు కూడా వెళ్ళడం జరిగింది. అంటే, మీ చేతగాని తనం వల్ల రాష్ట్ర హక్కుల్ని తాకట్టు పెట్టే పరిస్థితికి వచ్చారు. మీరు ఆరోజు కూడా ఒకటే ఆలోచించారు. కాంట్రాక్టర్ల ప్రయోజనాలను చూసుకున్నారు తప్ప, రాష్ట్ర ప్రయోజనాలు మీరు చూడలేదు. మీ స్వార్థ ప్రయోజనాలు చూసుకున్నారు.

గోదావరి వాటర్. బాబ్లీ ప్రాజెక్టు కడితే, ఇష్టానుసారంగా ఆనాటి ప్రభుత్వాలు కళ్ళు మూసుకుంటే మేము మహారాష్ట్రకు వెళ్ళాం. ఆల్మట్టి డ్యామ్ కడితే ఉత్తర తెలంగాణ ఎడారిగా మారిపోతుంది. అందరూ కూడా చాలా ఉదాసీనంగా తీసుకుంటే, నేను అక్కడికి వెళ్ళి.. ఇక్కడుండే శాసనసభ్యులు కూడా అక్కడున్నారు. మేము లాఠీ దెబ్బలు తిన్నాం. అయినా ఫరవాలేదు, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని నా జీవితంలో మొట్టమొదటిసారిగా జైలుకు వెళ్ళాను. అదీ మా కమిట్‌మెంట్. అందుకని, ఈరోజు గుర్తుపెట్టుకోవాల్సింది.. ఈ ప్రాజెక్టు గురించి, ఆల్మట్టి గానీ, కృష్ణా జలాలు గానీ, ఇంకోపక్కన గోదావరి జలాలు గానీ కాపాడింది ఒక్క తెలుగుదేశం పార్టీనే. తెలుగు వారికి హక్కుందని చాటి చెప్పిన ఏకైక ప్రభుత్వం, ఒక్క తెలుగు దేశం ప్రభుత్వం. (ప్రతిపక్ష సభ్యురాలు శ్రీమతి ఆర్.కే.రోజా తమ స్థానంలో కూర్చుని 'ఎన్టీఆర్, ఎన్టీఆర్' అన్నారు) మేము గర్వపడుతున్నాం.

మీ రాజకీయాల కోసం, మీ స్వార్థ ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టారు తప్ప, ఎప్పుడూ రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలని మీరు కాపాడలేకపోయారు. అయితే, ఈరోజు ఇక్కడ మీరు గుర్తుపెట్టుకోవాల్సింది ఒకటుంది. పట్టిసీమ. పట్టిసీమ అనే విషయం కూడా ఎందుకు వచ్చిందనే విషయం కూడా మనం గుర్తుపెట్టుకోవాలి. నేను అన్నీ చెప్పిన తరువాత, ప్రజలకు మీరు ఏ సమాధానం చెప్తారో, మీరే ఆలోచించుకుందురు గాని. నాకేం బాధ లేదు. టెండర్లు... ఇప్పుడు ఒక మాట మాట్లాడారు... ఎక్కడ పెట్టారు? అని అడిగారు. మినిస్టర్ గారు చదివి వినిపించారు. పట్టిసీమ టెండర్లు పిలిచినప్పుడు, టెండర్ డాక్యుమెంట్స్‌లో చాలా స్పష్టంగా కండిషన్స్‌లో పెట్టాం. కండిషన్ 1(బి)లో చూసినట్లైతే... "Tender with a premium above five percent excess or over IBM also will be accepted, subject to the condition that payment will be restricted upto five percent excess, for the work done, till its completion and the payment of excess premium over and above five percent will be payable, only if the work is completed as per agreed milestones and within the original agreement period, without any EOT, failure to complete the work on the above line, then the payment will be restricted to five percent excess over IBM only and the tender is not entitled for payment of excess premium quoted by him, over and above five percent.".

అంటే ఏమిటి? 5 శాతం పైన ఎవరైనా కోట్ చేసినా, దానిని కూడా అలౌ చేస్తాం. అయితే, ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రాం పెట్టాం. సంవత్సరం లోపల పూర్తిచేయాలి. సంవత్సరంపైన ఒక్కరోజు ఎక్సీడ్ అయినా, మీకు ఈ డబ్బులు ఇచ్చే పరిస్థితి ఉండదు. ఎక్సెస్ 17 శాతంలో ఒక్కపైసా కూడా ఇవ్వము అని టెండర్ కండిషన్స్‌లో పెట్టి, టెండర్లు పిలిచాం. ఈ మాత్రం మీరు అర్థం చేసుకోలేకపోతే, ఒకవైపు మీ దగ్గర మనుషులున్నారు, మీరు గొప్ప నాయకులు, కాంట్రాక్టర్లు అంతా మీ దగ్గరనే ఉన్నారు. ఎందుకు చేయలేదు? నేను ఒక్క సంవత్సరంలో పూర్తి చేయాలనుకున్నాను. పట్టిసీమ పూర్తి చేయడంలో ఒక ఆలోచన ఉంది.

(ప్రతిపక్ష సభ్యురాలు శ్రీమతి ఆర్.కే.రోజా గారు 'లోకేష్' అన్నారు)

ఇప్పుడే మా మంత్రిగారు చెప్పారు. నేను చాలా సార్లు ఈ విషయమై చర్చకు కూర్చున్నాను. కొత్తగా రాష్ట్రం ఏర్పడిన తరువాత, ఈ సంవత్సరం ఈ రాష్ట్రంలో ఒకసారి చూస్తే... పోలవరం ప్రాజెక్టు, దాని పూర్వాపరాలు కూడా చెప్తాను. ఒక విషయం కూడా నేను మీకు చెప్పాలి. రాష్ట్ర విభజన సమయంలో పోలవరం ప్రాజెక్టుని నేషనల్ ప్రాజెక్టు చేశారు. అప్పటికే రెండు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. ఒకపక్క ఒరిస్సా, మరొకపక్క చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి.

రాష్ట్ర విభజన జరిగిన తరువాత ముంపు ప్రాంతంలో ఉండే 7 మండలాలు తెలంగాణకు వస్తాయి. రాష్ట్ర విభజన జరిగిన తరువాత, కేంద్రంలో కొత్త గవర్నమెంట్ వచ్చిన తరువాత, నేను ప్రధానమంత్రి గారికి ఒకటే చెప్పాను. అదేమాదిరిగా అక్కడుండే బిజెపి నాయకులు శ్రీ రాజ్‌నాథ్‌సింగ్ గారికి ఒకే మాట చెప్పాను. రాబోయే రోజుల్లో, తెలంగాణ ప్రభుత్వం ఈ 7 మండలాలు మాకు కావాలి, లేకపోతే మా పర్మిషన్ కావాలి అని అంటే, పోలవరం ప్రాజెక్టు జరగదు. కాబట్టి, ఎట్టి పరిస్థితుల్లో కూడా మీరు ఈ ప్రాజెక్టు క్లియర్ చేయాల్సిన అవసరముంది. ఎలాంటి అడ్డంకులు ఉండడానికి వీలు లేదు. ఈ 7 మండలాలు కూడా ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయి. రాష్ట్ర విభజనలో తెలంగాణ ప్రక్క పెట్టారు. ఇది కరెక్టు కాదు. ఈ 7 మండలాలూ మాకు ఇవ్వాలని కోరాను. మీరు ఒకవేళ ప్రమాణస్వీకారం చేసిన తరువాత, పార్లమెంటు పెడితే, అప్పుడు ఆర్డినెన్స్ రాదు, దీనివల్ల ఇబ్బందులు వస్తాయి, మొట్టమొదటగా దీనిని క్లియర్ చేయమని అంటే, ప్రధానమంత్రి అయిన తరువాత, పార్లమెంటు సమావేశాలు కూడా కండక్ట్ చేయకుండా, మొదటి కేబినెట్‌లోనే ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చి, (కొందరు ప్రతిపక్ష సభ్యులు 'అబ్బో' అన్నారు) ఆర్డినెన్సు పాస్ అయిన తరువాతనే, పార్లమెంట్ సమావేశం ఏర్పాటు చేయించాం. అదీ తెలుగుదేశం పార్టీ పట్టుదల. ఆరోజు గానీ ఆర్డినెన్స్ రాకపోయి ఉంటే, పోలవరం ప్రాజెక్టు వచ్చే పరిస్థితే ఉండేది కాదు. చాలా ఇబ్బందులు ఉండేవి.

నిన్న కూడా తెలంగాణ ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారు. వీళ్ళు కూడా అదేమాట మాట్లాడుతున్నారు. పట్టిసీమలో... కిందన ఎక్కడో నీళ్ళు పోతాయి. దీనికి తెలంగాణ పర్మిషన్ తీసుకోవాలా? ఆ అవసరమేముంది ఇక్కడ? అంటే సముద్రంలోకి పోయే నీళ్ళు కూడా నేను వాడుకోవాలంటే, నా అనుమతి లేకుండా చేయడానికి వీల్లేదని ఆయన (కె.సి.ఆర్.-తెలంగాణ ముఖ్యమంత్రి) అంటే, ఆయనకు వంత పాడే పరిస్థితిలో మీరున్నారంటే... ఏమి చెప్పాలి? అధ్యక్షా... ఎక్కడికి పోతున్నాం...? (అధికారపక్ష సభ్యులు సిగ్గు, సిగ్గు, షేమ్ షేమ్ అన్నారు) మీరు సబ్జెక్ట్‌ని రాజకీయం చేయండి. చాలా అవకాశాలు మీకున్నాయి. ప్రజల జీవన్మరణ సమస్యను రాజకీయం చేసుకుని లబ్ది పొందాలనుకోవడం చాలా దారుణం. ఆ విషయమే నేను చెప్తున్నాను. ఇది విన్న తరువాత మీరు ప్రజల దగ్గరకు వెళ్ళండి, మీ వర్షన్ మీరు చెప్పండి, నా వర్షన్ కూడా చెప్తాను. ప్రజలు ఏది అనుకుంటే దానికి ఒప్పుకుంటాను.

(ప్రతిపక్ష సభ్యురాలు శ్రీమతి ఆర్.కే.రోజా ప్రయత్నపూర్వకంగా నవ్వారు)

ఇంకా చాలా విషయాలున్నాయి. మీరు డైజెస్ట్ చేసుకోవలసినవి. అందుకే నేను ఒక మాట వాడాను. ఇక్కడుండే వాళ్ళు చాలా మంది కొత్తగా వచ్చారు కాబట్టి, ఇరిగేషన్ కొంచెం కాంప్లికేటెడ్ సబ్జెక్ట్ కాబట్టి, కొంచెం టైమ్ పడుతుంది. అయితే అసాధ్యమేమీ కాదు. మీరు మనసుపెడితే మీకు కూడా అర్థమవుతుంది.

అధ్యక్షా, దక్షిణ భారతదేశంలో ఈరోజు నీళ్ళు ఎక్కడైనా ఉన్నాయంటే, ఒక్క గోదావరిలోనే. ఆ గోదావరి నది కూడా పైనుండి రకరకాల ప్రాంతాల్లో, రకరకాల పేర్లతో వచ్చి, కడాన(చివరకు) ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి, మాగ్జిమమ్ వాటర్ సముద్రంలోకి పోయే పరిస్థితి ఉంది. ఈరోజు తెలంగాణలో ప్రాజెక్టులు కట్టుకోవాలంటే, ఇచ్చంపల్లి ప్రాజెక్టు, దేవాదుల ప్రాజెక్టు, ఈ ప్రాజెక్టుకు నేనే ఫౌండేషన్ వేయించాను. అదేమాదిరిగా, చేవెళ్ళ-ప్రాణహిత, దుమ్ముగూడెం ప్రాజక్టులు. మన ప్రతిపక్ష నాయకుడు దుమ్ముగూడెం ప్రాజెక్టు కావాలని లెటర్ వ్రాశారు గానీ, పట్టిసీమ మాత్రం వద్దంటున్నారు. ఎందుకంటున్నారో నాకైతే అర్థం కాలేదు. అధ్యక్షా, ఇక్కడొక విషయం ఉంది. ఈరోజున యావరేజ్‌న గత 20 సంవత్సరాల నీళ్ళు తీసుకుంటే, 3000 వేల టీ.ఎమ్.సీ.ల నీళ్ళు యావరేజ్‌న సముద్రంలోకి పోతున్నాయి. ఈరోజున మనకు వచ్చిన అవకాశం చూసినట్లైతే, గోదావరి వాటర్‌ను కృష్ణా డెల్టాకు తీసుకురాగలిగితే, గోదావరి వాటర్ నేరుగా కృష్ణా బేసిన్‌కు గానీ, ఇతర రిజర్వాయర్‌కు గానీ తీసుకురాగలిగితే, చాలా ఉపయోగపడే అవకాశం ఉంది. కృష్ణా నది గురించి చాలా మంది మాట్లాడుతున్నారు. నీళ్ళు పెద్ద ఎత్తున ఉన్నాయనుకుంటున్నారు. ఒకప్పుడు పెద్ద ఎత్తున వరద నీరు మనకు వచ్చేది. కృష్ణా నది ఎగువ ప్రాంతమంతా ఇప్పుడు ప్రాజెక్టులు కట్టారు. ఇప్పుడు వరద రావడమే

గగనమయింది. ఈరోజు మామూలుగా బ్రిజేష్ కుమార్ మిశ్రా ట్రైబ్యునల్ ఏదైతే 75 శాతం ఇచ్చారో, దానిలో 65 శాతం డిపెండబిలిటీ తీసుకున్నారు. దానిపైన అలొకేషన్ కూడా చేశారు. ఈ రెండింటి వల్ల ఇంకా మనకు వచ్చే నీళ్ళు తగ్గిపోయే పరిస్థితి వస్తుంది. ప్రతీ సంవత్సరం కృష్ణా డెల్టాకు సకాలంలో నీళ్ళు రావడం లేదు. దానివల్ల లేటుగా పంటలు వేస్తున్నాము. లేటుగా పంటలు వేయడం వల్ల, పూర్తిగా తుపానుల వల్ల పంటలు దెబ్బతినే పరిస్థితి వచ్చింది.

మేమొక వంద, నూటయాభై గంటలు ఆలోచించాము. ఇరిగేషన్ డిపార్టుమెంట్ అంతా కూర్చున్నారు. మంత్రిగారు కూడా కూర్చున్నారు. నాకుండే అనుభవంతో మూడు, నాలుగు సెషన్స్ చేసిన తరువాత, మంత్రిగారు కూడా కొత్తగా వచ్చారు, కాబట్టి ఆయనను కూడా గైడ్ చేయాలన్న ఉద్దేశంతో, నేను కూర్చున్నప్పుడు మొత్తం ఎగ్జామిన్ చేశాం. బ్రెయిన్ స్టార్మింగ్ సెషన్ చేశాం. ఇది చేసిన తరువాత మాకు వచ్చిన ఆలోచన.. ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో తీసుకోవాలి. నేను ఈరోజున మాట్లాడడం కాదు. గడచిన 10 సంవత్సరాలుగా నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా మాట్లాడాను.

ఇంకొక విషయం కూడా చూస్తే... గతంలో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చూస్తే.. టెండర్లు వారి ఇష్టప్రకారం, ఎవరు పడితే వాళ్ళు వేస్తున్నారన్న ఉద్దేశంతో ఒక పద్ధతి ప్రకారం టెండర్లు వేయించాలని, ఆరోజు ముందుకు పోయాము. మేము పోలీస్‌స్టేషన్‌లో కూడా టెండర్లు వేసే కార్యక్రమం పెట్టాం.

...

కొంతమంది ***టెండర్లను క్యాప్చర్ చేస్తుంటే, వారి ఆటలు సాగడానికి వీలులేదని ఎస్పి దగ్గర టెండర్లను వేయించాను. అలాగే సుబ్బరామిరెడ్డి, సీఈని క్వాలిటీ కంట్రోల్‌లో ఉంచి మొత్తం కంట్రోల్ చేశాం. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎకరాకు రూ.1,13,000 ఖర్చు అయితే అదే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రాజెక్టులు చూస్తే ఎకరాకు రూ.3,52,000 ఖర్చుపెట్టారు. ప్రజాధనం ఏ విధంగా దుర్వినియోగమయిందో తెలుస్తుంది. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కావడానికి నాలుగున్నర లేదా ఐదు సంవత్సరాల కాలం పడుతుంది.

చిత్తూరు జిల్లా శాసనసభ్యులు ఈ సభలో ఉన్నారు. మదనపల్లి, పుంగనూరు, కుప్పం, పలమనేరు, రాయచోటి ప్రాంతాలలో 1,200 నుంచి 1,500 అడుగులు గ్రౌండ్ వాటర్ క్రిందకు వెళ్ళిపోయింది. నాలుగు లేదా ఐదు రోజులకొకసారి వాటర్ ఇచ్చే పరిస్థితులున్నాయి. ఎక్కడి నుంచి నీరు తెస్తారో నాకు తెలియదు, ఎంత నిధులైనా కేటాయిస్తాం, ట్యాంకర్లను పెట్టండి, బోర్లు వేయండి అని పురపాలకశాఖా మంత్రి నారాయణ గారికి చెబితే కనీసం రెండు రోజులకొకసారి నీరు ఇవ్వండంటే మూడు రోజులకొకసారి నీరు ఇస్తున్నారు. రెండు రోజులకు

*** Expunged as ordered by the Chair

ఒకసారి ఇవ్వలేకపోతున్నారు. కాలువలు త్రవ్వమని ప్రతిపక్షం వారు అంటున్నారు. నీరు లేకుండా కాలువలు ఎలా త్రవ్వగలం. గత ప్రభుత్వాలు ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వకుండా కాలువలు కట్టారు. ఇవన్నీ చూసిన తరువాత పట్టిసీమ ప్రాజెక్ట్ రావాలని భావించాను. పోలవరం ప్రాజెక్ట్‌కు కుడి కాలువ ఉంది. 70, 75 శాతం పూర్తయ్యింది. పట్టిసీమ నుంచి నీరు తీసుకొని వచ్చి కుడి కాలువకు వేస్తే కృష్ణాడెల్టాకు నీరు వస్తుంది. శ్రీశైలం ఎగువ నుంచి నీటిని మళ్ళించుకుంటే రాయలసీమ జిల్లాలైన కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం మరియు నెల్లూరు జిల్లాలకు నీరు ఇచ్చే అవకాశం వస్తుంది. హంద్రీ-నీవా, గాలేరు-నగరి పూర్తి చేయగలిగితే వెంటనే నీరు ఇవ్వవచ్చనే ఉద్దేశంతో 'పట్టిసీమ' ప్రాజెక్ట్‌ను చేపడుదామని మా డిపార్ట్‌మెంట్‌కు చెబితే, వారు దానిపై అధ్యయనం చేసి, ఈ ప్రాజెక్ట్ చేస్తే బాగుంటుందని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా కట్టే ప్రాజెక్టులు గాని, పాత ప్రాజెక్టులు గాని 1500 టీంఎంసీల నీటిని నిలువ చేసుకొనే రిజర్వాయర్లు ఉన్నాయి. 1500 టీంఎంసీల నీటిని నిలువ చేసుకుంటే 1:2 అంటే రిజర్వాయర్‌లో నీరు వస్తుంది, వాటిని పంట పొలాలకు ఇచ్చి, మరలా నింపుకోవడం జరుగుతుంది. అనగా 1.5 శాతం నీటిని ఎక్కువగా ఉపయోగించుకోవచ్చును. 2,250 టీంఎంసీల నీటిని ఉపయోగించుకొనే అవకాశం వస్తుంది. ఇలా చేస్తే ఆంధ్రప్రదేశ్‌లో 'కరవు' అనే మాట ఉండదు. అందుకే ఆంధ్రప్రదేశ్‌ను కరవురహిత రాష్ట్రంగా తయారుచేస్తామని చాలా స్పష్టంగా హామి ఇచ్చాం.

మనకు ఉండే ఏకైక నీటి వనరు గోదావరి. గోదావరి నుంచి నీరు తీసుకొని వచ్చి సంవత్సరంలో కృష్ణాడెల్టాకు ఇవ్వాలని ప్రతిపాదించాం. పట్టిసీమ ప్రాజెక్ట్‌కు టెండర్లను ఎక్కువగా పిలిచారని కొంతమంది సభ్యులు మాట్లాడుతున్నారు. టెండర్‌లో ఆ నిబంధన పెట్టాం. ఇంతకుముందు ప్రాజెక్టులను గమనిస్తే NSP APWSIP Rehabilitation and Modernization of Nagarjunasagar Jawahar Canal from 0 k.m. to 15.589 k.m. - 24 శాతం ఇచ్చారు. ఇంకొకటి Rehabilitation and modernization of Julakallu branch canal and Bellamkonda branch canal - 25 శాతం ఇచ్చారు.

పట్టిసీమ ప్రాజెక్ట్ చేపడితే వ్యర్థమవుతుందని కొంతమంది సభ్యులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. ముందు జాగ్రత్త చర్యలు అన్నీ తీసుకున్న తరువాతే మా ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ చేపట్టడానికి పూనుకుంది. దానికి గాను 30 మొబైల్ పంప్స్ పెట్టాం. వాటిని వేరే ప్రాంతాలకు తీసుకొని వెళ్ళి, ఎక్కడైతే మిగులు నీరు ఉంటుందో ఆ నీటిని రిజర్వాయర్లలో పంప్ చేసే విధానాన్ని పెట్టుకున్నాం. ఇది కరవుపీడిత రాష్ట్రంగా తయారుచేయడానికి దోహదపడుతుంది. ఈ విషయాలు ప్రతిపక్షం వారు గుర్తుపెట్టుకోవల్సిన అవసరముంది.

ఈ ప్రాజెక్ట్ ఎట్టి పరిస్థితులలో సంవత్సర కాలంలో పూర్తి కావాలి. సంవత్సరంలో పూర్తి కాకపోతే 16.9 శాతం నిధులు రాకుండాపోయే పరిస్థితి వస్తుంది. ల్యాండ్ కూడా అప్పజెప్పాం. ప్రభుత్వం తరుపున అన్ని కండిషన్లూ నెరవేర్చాం. అవసరమైతే ప్రాజెక్ట్ దగ్గర పడుకుంటాను. ఈ ప్రాజెక్ట్ ఎట్టి పరిస్థితులలో సంవత్సరంలో పూర్తి కావాలి.

మొబిలైజేషన్ అడ్వాన్స్ క్రింద ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. గత ప్రభుత్వంలో ప్రాజెక్ట్ పేరు పెట్టి మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఇచ్చి, ప్రాజెక్టులు పూర్తి చేయకుండా, ఆ మొబిలైజేషన్ అడ్వాన్స్‌లతో వేరే వ్యాపారాలు చేసుకున్నారు. మా ప్రభుత్వంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తేనే, పని చేసిన వాటికే డబ్బులిస్తాం. కోట్ చేసిన దానిలో 16.9 శాతం ఎక్కువగా ఉంటే దానికి డబ్బులు ఇవ్వం. చివరగా ప్రాజెక్ట్ పూర్తి చేయకపోతే పూర్తిగా డబ్బులు పోయే పరిస్థితి వస్తుందని తెలియజేస్తున్నాను.

మా దివంగతనేత రాజశేఖర్ రెడ్డి గారు ఈ ప్రాజెక్టును ఎప్పుడో ప్రారంభించారని కొంతమంది సభ్యులు అంటున్నారు. ఆ వివరాలు నాతో ఉన్నాయి, నేను తెలియజేస్తున్నాను. 10-12-2005న ప్రారంభించారు. అందులో కొన్ని లోటుపాట్లు ఉన్నాయి. అప్పట్లో 2, 3 కోట్లు ఖర్చుపెట్టారు. పోలవరం రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్, పుష్కర, తాటిపూడి ప్యారలల్ కెనాల్స్ ఇష్టానుసారంగా కట్టారు. అప్పట్లో నేను చాలా విమర్శించాను. ఈ కాలువలు కేవలం కాంట్రాక్టర్ల కోసం చేస్తున్నారని నేను విమర్శించాను. ఆ రోజు పట్టిసీమ దగ్గర ఒక లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టి కాలువ తవ్వి ఉంటే గత 9 సంవత్సరాల కాలంలో రాయలసీమలో కరవు లేకుండా ఉండేది. ఈ ఆలోచన ఎందుకు రాలేదని అడుగుతున్నాను. ఎందుకు రాలేదంటే, మీ ధ్యాసంతా కాలువలపై, టెండర్లపై, డబ్బులపై ఉండేది. రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్ రెండు కెనాల్స్ తవ్వారు. దానికి గాను రైతులు భూములు కోల్పోయారు. కనీసం రైట్ కెనాల్ పూర్తి చేసి, పట్టిసీమ కట్టి మొత్తం నీరు తీసుకొని వచ్చి ఉంటే 9 సంవత్సరాలలో రాయలసీమలో ఈ సమస్య ఉండేదా అని అడుగుతున్నాను. ఎన్ని వేల కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు పెట్టారు. దీనికి సమాధానం చెప్పాల్సిందిగా ప్రతిపక్షం వారిని అడుగుతున్నాను. దీనికి మీ (ప్రతిపక్షం వారినుద్దేశించి) దగ్గర సమాధానం లేదు. పట్టిసీమ ప్రాజెక్టు గురించి మీకు ఆలోచన రాలేదు, కానీ ఆ ఆలోచన నాకు వచ్చింది. (అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు) దానికి మీకు (ప్రతిపక్షం వారినుద్దేశించి) కంపరం పుట్టింది.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

ఎందుకు అలా భయపడిపోతున్నారు. పట్టిసీమ ప్రాజెక్ట్‌ను ఖచ్చితంగా పూర్తి చేసి రాయలసీమకు నీరు ఇస్తాం. గోదావరి, కృష్ణా నదులకు వరదలు ఒకేసారి వస్తాయని ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతున్నారు. కనీసం స్టడీ చేయాలి. 30 పంప్స్ పెట్టామని చెప్పాం. ఒక్కొక్క

పంపు 240 క్యూసెక్స్ ఆఫ్ వాటర్ తీసుకొనే అవకాశముంటుంది. 8,500 కూసెక్స్ కంటే ఎక్కువగా వచ్చే రోజులు 100, 140, 320 రోజులు. ఫ్లడ్ అంటే వరదలే కాదు, 8,500 క్యూసెక్స్ నీరు వస్తే, గోదావరి డెల్టా లెఫ్ట్, సెంట్రల్, రైట్ కెనాల్స్‌కు సరిపోతాయి. దాని కంటే ఎక్కువగా ఉంటే ఆ నీరు సముద్రంలోకి వెళుతాయి. ఎటువంటి పరిస్థితులలో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు అన్యాయం చేసేది లేదు. ఆ జిల్లాలు తెలుగుదేశం పార్టీని గౌరవించిన జిల్లాలు. (అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు) ఆ జిల్లాల ఎమ్మెల్యేలు ఎంత ఉదారంగా, ఎంత హుందాగా ప్రవర్తించారు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభకు అంతరాయం కల్గించసాగారు)

నీరు తక్కువగా వస్తే ఇవ్వమని, ఉపయోగించి మిగులు నీరు సముద్రంలోకి పోతుంటే రాయలసీమ ప్రాంత నీటి ఎద్దడి తీర్చడానికి మేము సుముఖంగా ఉన్నామని ఏకగ్రీవంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఎమ్మెల్యేలు ఒక్క మాటలో చెప్పారు. దానికి నేనెంతో గర్వపడుతున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు)

...

మీలో క్లారిటీ ఉందా. మీ రైతు ప్రెసిడెంట్ పోతారు. ఇక్కడ ఈ ప్రాజెక్టు కడితే తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమగోదావరి జిల్లాకు ఏదో అయిపోతుంది అంటాడు. ఒక ఎం.ఎల్.ఏ మాట్లాడతాడు రాయలసీమకు నీరు కావాలంటాడు, ఇంకొక ఎం.ఎల్.ఏ మాట్లాడతాడు మాకు నీరు అంతా పోతోంది మేము పట్టిసీమను వ్యతిరేకిస్తామని మాట్లాడతాడు. నేను ఎక్కడనుంచి నీటిని తీసుకువచ్చానండి? పోలవరం వస్తే 80 టి.ఎం.సీల నీరు తీసుకుంటాం. సముద్రంలోకి పోయే నీటిని నేను తీసుకుంటానని చెబితే మీరు ఒక్కొక్కరు ఒక్కో మాట మాట్లాడుతున్నారంటే మీకు ప్రాజెక్టు రాకూడదు, మీకు రాజకీయం కావాలి తప్ప ఈ ప్రాంతం అభివృద్ధి అయితే మీ మాట వినరని భయం. పాలేగాళ్ల వ్యవస్థ పెట్టుకోవాలి. అక్కడంతా అవసరమైతే బాంబులు ఇవ్వాలి. మన కింద ఉండాలి. ఎప్పుడూ మన పైన ఆధారపడాలి. వాళ్ల పొలంలోకి నీరు ఇస్తే, పంటలు బాగా పండించుకుంటే మీ మాట వినరు. అక్కడి నుంచి మీకు మీ పెత్తనం పోతుందన్న భయం తప్ప ఇంకొకటి కాదు. దీనికిన్ని అడ్డదార్లన్నీ పెడుతున్నారు. ఈ రోజు మీరు చెప్పింది చూడండి. వరద ఒకటేసారి వస్తుందని మాట్లాడుతున్నారు. జూన్, జూలై నెలలో వరదలు గోదావరికి వస్తాయి. ఆల్మట్టిలో కట్టి, మహారాష్ట్రలో కట్టి, నారాయణపూర్‌లో కట్టి జూరాలకి వచ్చి అక్కడి నుంచి మీకు అన్ని ప్రాజెక్టులు నిండాలంటే సెప్టెంబరు, అక్టోబరు నెలలకు ముందు తప్ప వరద వచ్చే సమస్యే లేదు. అది కూడా వరద వస్తే. ఆ వరద కానీ రాకపోతే అదికూడా వచ్చే పరిస్థితి లేదు. రెండవది వివిధ సమయాలలో వరదలు వస్తున్నాయి. ఒకటి జూలై నెలలో గోదావరికి వస్తాయి. అప్పటినుంచి మనం ఆపరేట్ చేసుకోవచ్చు. ఇక్కడ

వస్తే సెప్టెంబరు నెలలో వస్తుంది. కొంతమందికి అవగాహన లేదు. అవగాహన లేకపోతే నేను బాధపడను, కానీ స్టడీ చేస్తే I will be very happy. ఎక్కడ పెడతారు నీరు అంటారు. ఎక్కడపెడతారు అంటే నాకైతే అర్థం కాలేదు. ఏమి చెప్పాము మేము. సబ్జెక్ట్ మీరు స్టడీ చేశారా? స్టడీ చేస్తే మీకు ఆ ఇబ్బంది రాదు. ఎక్కడ పెడతారంటే నేను ఏమి చెప్పాను. నీటిని కృష్ణా డెల్టాకు తీసుకువస్తాం, ప్రకాశం బ్యారేజీకి వస్తాయి. ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టాకు వెళ్తాయి. ఒక సీజన్‌లో వాడుకుంటే 80 నుంచి 120 టి.ఎం.సీల నీటిని వాడుకునే అవకాశం ఉంది. 80 టి.ఎం.సీల నీటిని అక్కడ వాడుకుంటే ఆ 80 టి.ఎం.సీల నీరు పైన శ్రీశైలం నుంచి రాయలసీమకు ఇస్తామని చెప్పాం. ఇప్పుడు మనం మొత్తంమీద చూస్తే శ్రీశైలం 263, నాగార్జునసాగర్ 408, అన్నీ కలిపితే 912. ఇటీవల పులిచింతలకు 45 టి.ఎం.సీల నీరు వచ్చింది. ఈ రోజు ఇంకొక పక్కన చూస్తే కందలేరు, సోమశిల అదేవిధంగా కనిగిరి ఈ నాలుగు రిజర్వాయర్లను కలిపితే 154 టి.ఎం.సీల నీటిని ఒక్క నెల్లూరు జిల్లాలో పెట్టుకునే అవకాశం ఉంది. కర్నూలులో 39, కడపలో 63, అనంతపురంలో 17, చిత్తూరులో కూడా కొద్దిగా చెరువులను నింపితే ఒక 2-3 టి.ఎం.సిలు, దగ్గర దగ్గర 273 టి.ఎం.సీల నీటిని రాయలసీమలో నిల్వచేసుకునే అవకాశం వస్తుంది.

(అధికార పక్షసభ్యులు బల్లలు చరిచారు)

మీకు ఇన్ని రిజర్వాయర్లు ఉంటే ఈ రిజర్వాయర్లకు మొన్న మేము అంతా కూడా నిప్పువాగు కూడా సరిగా చెయ్యకపోతే నా నోటీసుకు వస్తే మా మంత్రిగారిని, సెక్రటరీని పిలిపించి ఒక వారంలోపల పనిచేస్తే 20-22 టి.ఎం.సీల నీటిని సోమశిల, కండలేరు తీసుకువెళితే ఈ సంవత్సరం అక్కడ బ్రహ్మాండంగా పంటలు పండించాం. ఈ రోజు ఇక్కడ నెల్లూరు జిల్లాకు సంబంధించిన సభ్యులు ఉన్నారు. రెండవ పంటకు కూడా నీటిని అడిగే పరిస్థితికి వచ్చారంటే మొదటిసారిగా వారిలో ఆశను కల్పించాం. చివరి భూములకు నీటిని ఇప్పించాం. దీని వల్ల లాభం జరిగింది. రాబోయే రోజులలో సోమశిల, కండలేరు నీరు వస్తే సముద్రంలోకి పోయే 154 టి.ఎం.సీల నీటిని మనం కాపాడుకోగలిగితే ఆ జిల్లా ఎంత బాగుపడుతుంది. అదీ తెలుగుదేశం పార్టీకి ఉండే దూరదృష్టి.

(అధికార పక్షసభ్యులు బల్లలు చరిచారు)

అది మీరు ఆలోచించే విధానం. There is a difference. అదేమాదిరిగా దీంట్లో ఎవరికీ అనుమానం అవసరం లేదు. ఒకటి వరదలు వివిధ సమయాలలో వస్తాయి. రెండవది ఎంత వరద వచ్చినా ఆ నీటిని నిలబెట్టుకునే సామర్థ్యం ఆంధ్రప్రదేశ్‌కి ఉంది. 1500 టి.ఎం.సీల నీటిని నిలబెట్టుకోగలిగితే రెండు, మూడు సంవత్సరాలు వర్షం రాకపోయినా తట్టుకునే సామర్థ్యం ఒక ఆంధ్రప్రదేశ్‌కి ఉంది. అదే విషయాన్ని ఆలోచించి ముదుకుపోయే పరిస్థితికి

వచ్చాం. రెండవది మనవాళ్లు ఇంకొకమాట చెప్పారు. ఈరోజు గోదావరి ట్రైబ్యునల్ ఏమిటి నీరు వెళ్లిపోతోందని మాట్లాడుతున్నారు. అంటే మీకు తెలుసా, గోదావరి ట్రైబ్యునల్ ఎందుకు రాశారో స్టడీ చేశారా, గోదావరి ట్రైబ్యునల్ ప్రకారం ఆ రోజు ఆలోచించింది ఒకవేళ గోదావరి, ఇప్పటిది కాదు ఈ ప్రాజెక్టు చాలా రోజుల నుంచి ఉంది. ఇందిరా ప్రియదర్శిని ప్రాజెక్టు కింద ఈ ప్రాజెక్టును చూస్తే. ఈ ప్రాజెక్టు 1942వ సంవత్సరం నుంచి ఉంది. The Polavaram multipurpose project is under contemplation from 1942. ఏదో ఒకరు, ఇద్దరు వచ్చినప్పటిది కాదు. ఆ రోజు ఒక ట్రైబ్యునల్‌లో కూడా పెట్టారు. ఒకవేళ పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఒక 80 టి.ఎం.సీల నీటిని కృష్ణా డెల్టాకు తీసుకువెళ్లే అవకాశం ఉంది. కృష్ణాడెల్టాకు ఈ నీటిని తీసుకువెళ్లినపుడు 45 టి.ఎం.సీల నీటిని ఆంధ్రప్రదేశ్ వాడుకోవచ్చు. 35 టి.ఎం.సీలలో 21 టి.ఎం.సీల నీటిని కర్ణాటకకు, 14 టి.ఎం.సీల నీటిని మహారాష్ట్రకు ఇవ్వాలి. ఇది అవార్డ్. అధ్యక్షా ఏమిపెట్టారంటే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అయినరోజున వారు ఆ నీటిని వాడుకునే అవకాశం ఉంది. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ 2005లో ఇచ్చారు. అంటే ఈ రోజు పట్టిసీమ కడితే వాళ్లు నీటిని అదనంగా తీసుకునే అవకాశం కాదు, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చిన రోజునే వాళ్లు నీటిని వాడుకునే అవకాశం ఉందని ట్రైబ్యునల్ చెప్పింది. మీరు దానినైనా చదువుకోవాలి. మీరు దానిని చదవకుండా బురద జల్లే కార్యక్రమం చేశారు. పర్వాలేదు. పట్టిసీమలో మనం వాడే నీరు అదనంగా వాడడంలేదు. సముద్రంలోకి వృథాగా పోయే నీటిని మనం వాడుతున్నాం. పోలవరం వస్తే అదే కాలవలో 80 టి.ఎం.సీల గ్రావెటీని మనం తీసుకుపోతాం. అదే పంపులని మనం ఎక్కడ కావాలంటే అక్కడ ఉపయోగించుకుని మనకి మిగులు జలాలు ఎక్కడ ఉంటే ఆ నీటిని మనం లిఫ్ట్ చేసి రిజర్వాయర్‌ని నింపుకునే పరిస్థితి వస్తుంది. ఈ రోజు నేను మిమ్మల్ని అడుగుతున్నాను. మానాన్న ఇవన్నీ చేశారని ప్రతిపక్షనాయకుడు అంటున్నారు. చాలా సంతోషం. 2005లో పని ప్రారంభించారు. 28-8-2009వ తేదీన టెండర్లు, స్పిల్‌వే రద్దు చేశారు. మధుకాన్, సినై కంపెనీలు ఇస్తే మీరు ప్రాజెక్టులు పూర్తి చెయ్యాలనుకోలేదు. ఎట్టి పరిస్థితులలో ప్రాజెక్టులు పూర్తి కావడం కంటే దానిమీద డబ్బుల ధ్యాస తప్ప, అవినీతితో ఏలారు కాబట్టి, ఆ రోజు మీరు టెండర్లు రద్దు చేశారు. ఎందుకు రద్దు చేశారండి, కారణం ఏమిటో చెప్పగలుగుతారా? రాష్ట్రానికి ఆ దెబ్బ. మళ్లీ టెండర్లను 2-3-2013వ తేదీన పిలవడం జరిగింది. అంటే నాలుగు సంవత్సరాల తరువాత 2009లో రద్దు చేస్తే 2013లో పిలిస్తే ఇష్టానుసారంగా కాలవలు తవ్వి ప్రజాధనం దుర్వినియోగం చేసి డబ్బులు మాత్రం మీరు తీసుకుని తరువాత మీ ఇష్టప్రకారం మాట్లాడితే ఎక్కడికి పోతున్నామని అడుగుతున్నా? మేము దీనిపైన చాలాసార్లు పోరాడాం. కానీ ఏమాత్రం పట్టించుకోలేదు. ఈ రోజు వీళ్లు మాట్లాడుతున్నారు. మీరు జీ.వోలో రాయలసీమకు ఏమి ఇచ్చారండి? నీరు ఇచ్చామని అడుగుతున్నారు. మీ తండ్రి 10-12-2005లో ప్రాజెక్టులు ప్రారంభించాడు. ఆ రోజు నీరు ఎందుకు ఇవ్వలేదు? రాయలసీమకు జీ.వో ఎందుకు ఇవ్వలేదు? ఆ రోజు మీ తండ్రి ఇవ్వకపోతే మీకు లెక్కలేదు. ఈ రోజు మేము ఇవ్వలేదంటే మీరు తప్పుపట్టే పరిస్థితికి వచ్చారు. అంటే మీకు చిత్తశుద్ధి

లేదు. మీకు సమస్య అర్థంకాదు. మీకు కావలసింది టెంపరరీగా మీకు ప్రాధాన్యతలు లేవు. మీ ఇష్టానుసారంగా ఏదో ఒకటి చేసుకోవాలి. డబ్బులు సంపాదించుకోవాలని తప్ప ఇంకోటి చెయ్యలేదు. ఇప్పుడు నేను వచ్చి ఫోకస్ చేస్తే ఎందుకిచ్చారని... మాకేం కొత్త కాదు... ఇంతకు ముందు ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు "తెలుగు గంగ " ప్రాజెక్టుని ప్రారంభిస్తే ఆ రోజు ఆయనని ఎదిరించారు. ఆయన ఎక్కడ ఉంటే అక్కడ అడ్డం పడ్డారు. మీరు చేసిన పని ఏమిటి? ఎన్.టి.రామారావుగారు రాయలసీమకు నీరు ఇస్తామన్నారు. మీరు అడిగింది ఏమిటి? మాకు అస్యూర్డ్ వాటర్ కావాలి, నికర జలాలు కావాలని అడిగారు. జీ.వో. ఇమ్మన్నారు. ఎన్.టి.రామారావుగారు ఒకటే మాట చెప్పారు. నేను నీటిని ఇస్తున్నానని చెబితే కాదని అడ్డం పడ్డారు. నేను మిమ్మల్ని అడుగుతున్నా, మీ తండ్రి ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నాడు. నికర జలాలు ఇస్తామని ఎందుకు జీ.వో ఇవ్వలేదు? ఆరోజు ముఖ్యమంత్రి అయిన మీ నాన్నగారు అసమర్థుడా, పనికిరాని వ్యక్తా, చేతకానివాడా? మీరు చెప్పండి పోనీ. అంటే ఇష్టానుసారంగా మాట్లాడడం. ఏది దొరికితే అది మాట్లాడడం. ఈ రోజు మనకి కొన్ని సమస్యలు ఉన్నపుడు హంద్రీనీవా ప్రాజెక్టుని ఆరోజు వదిలేసుంటే, ప్రాధాన్యతల ప్రకారం ఇతర ప్రాజెక్టుల పనులు పూర్తి చేసి ఉంటే ఈ రోజు సమస్య వచ్చేది కాదు. రాష్ట్రానికి ఆదాయం వస్తే ఇష్టానుసారంగా దుర్వినియోగం చేశారు తప్ప ఇంకోటి కానే కాదు. ఇంకొక పక్క ఈ రోజు నేను చాలా స్పష్టంగా చెప్పాను.

...

ఈ ప్రాజెక్టులు రద్దు చేయడం వల్ల మళ్లీ ఈ ప్రాజెక్టులను ఐదు సంవత్సరాలలో పిలిచే పరిస్థితి వచ్చింది. ఇటీవల గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎక్కడికక్కడ వాటర్ లింకేజ్, రివర్ లింకేజ్ క్రింద ముందుకు వచ్చారు. ఇది కొత్త ప్రాజెక్టు కాదు. ప్రధానమంత్రిగారు తిరుపతి మీటింగ్‌లో చెప్పారు. ఈ దేశం బాగుపడాలంటే నదుల అనుసంధానం చెయ్యాలని ఆయన కూడా మాట్లాడారు. ఇంతకుముందు దీని కోసం మేము కృషి చేశాం. ఆనాటి ప్రధానమంత్రి వాజ్‌పేయిగారు ఒక టాస్క్ ఫోర్స్ వేశారు. ఇప్పటి రైల్వే మంత్రి సురేష్ ప్రభుని ఆ రోజు టాస్క్ ఫోర్స్ చైర్మన్‌గా వేసి దేశంలో ఉండే నదులన్నిటినీ అనుసంధానం చేద్దామని ఒక ఎక్సర్‌సైజ్ చేశాం. ఈ రోజు సుప్రీంకోర్టు ఒక డైరక్షన్ ఇచ్చింది. ఆ డైరక్షన్ ప్రకారం అనుసంధానాన్ని ముందుకు తీసుకుపోవాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒక మీటింగ్ పెట్టారు. నేను కూడా ఆ మీటింగ్‌కి వెళ్లాను. ఆ మీటింగ్‌కి వెళ్లినప్పుడు, ఈ రోజు మీరు చూస్తే మూడు లింక్స్ తీసుకున్నారు. పోలవరం–విజయవాడ, కృష్ణ, శ్రీశైలం–పెన్నా లింక్, నాగార్జునసాగర్–సోమశిల లింక్ ఈ మూడు లింక్‌లు వస్తే ఆటోమెటిక్‌గా మనకు కూడా నీరు వచ్చే అవకాశం ఉంది. మీరు మూడు నదుల అనుసంధానం, గంగా నుంచి కావేరి వరకు ఈ రోజు మాకు అవకాశం ఉంది. ఈ రోజు అన్ని రాష్ట్రాలు ఒప్పుకోకపోయిన పోలవరం ప్రాజెక్టు పూర్తి అయితే గోదావరి, పెన్నా, కృష్ణా, వంశధార నదులను అనుసంధానం చేసే అవకాశం ఉంది. ఈ అవకాశాన్ని మేము ఉపయోగించుకుంటామని నేను ఆ మీటింగ్‌లో స్పష్టంగా చెప్పాను. దానికి వాళ్లు అప్రిషియేట్ చేశారు. ఈ నదుల అనుసంధానం ఇంట్రా–రివర్–లింకేజ్ వల్ల ఆంధ్రప్రదేశ్‌లో కరవు అనే మాట

ఉండదు. అందుకే నీరు–చెట్టు కార్యక్రమం పెట్టాము. ఒకటి భూగర్భ జలాలను పెంచుకోవడం, వాటర్ మేనేజ్‌మెంట్ సమర్ధవంతంగా చేయడం, నదుల అనుసంధానం చేయడం, ఇంకొక ప్రక్క నదులు అనుసంధానం చేయగలిగితే మనకు ఏ ఇబ్బంది  ఉండదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ప్రభుత్వానికి ఒక ప్రాధాన్యత, చాలా స్పష్టత, అనుభవం కూడా ఉంది. ప్రెజంటేషన్ చేయడానికి మీకు అనుభవం లేదు. ఇంకా చాలా స్టడీ చేస్తే మీకు కూడా అనుభవం వస్తుంది.  మీకు అనుభవం లేకుండా ఇలాంటి తప్పటడుగులు వేస్తుంటే ప్రజల ముందు మీరే అపహాస్యం పాలవుతారు తప్ప మాకు ఏమి ఇబ్బంది ఉండదు. ఆ విషయం కూడా మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరముంది. అందుకని పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేస్తాం. ఎవరు ఎన్ని చెప్పినా పోలవరం నూటికి నూరు శాతం పూర్తవుతుంది.

(అధికార పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు)

కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తున్నాము. ఎట్టి పరిస్థితులలో పోలవరం పూర్తి అయితే మన రాష్ట్రానికి కొంతవరకు నీటి వనరులు ఉపయోగపడే పరిస్థితి వస్తుంది. ఇందులో ఎవరికీ అనుమానం అవసరం లేదు. పోలవరం పూర్తి చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని చాలా స్పష్టంగా ప్రజలందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది చేస్తాము.

రెండవది, ఈ రోజు ఈ ప్రాజెక్టు  పూర్తి అయితే కృష్ణా డెల్టాకి చాలా లాభం వస్తుంది. కృష్ణా డెల్టాలో మీరు చూస్తే మామూలుగా సకాలంలో పంట వేయకుండా తుపానులో పంట వచ్చే పరిస్థితి వస్తుంది.  భవిష్యత్తులో జూన్, జూలై  పంటలు వేసుకోగలిగితే తుపానులు వచ్చే లోపల పంట పూర్తిగా చేతికి వచ్చే పరిస్థితి వస్తుంది. ఆవిధంగా కృష్ణా డెల్టాకి లాభం ఉంటుంది. అక్కడ మిగిలిన నీరు రాయలసీమలో కరవు పీడిత ప్రాంతాలకు ఉపయోగంగా ఉంటుంది. అందుకని పట్టిసీమ, హంద్రీనీవా, గాలేరు–నగరి, తోటపల్లి, వెలిగొండ, వంశధార ఈ ఆరు ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాము. మిగిలిన అన్ని ప్రాజెక్టులు చేస్తాము కానీ, మొదటి ప్రాధాన్యతలో ఇది చేస్తాము. పోలవరం రైట్ బ్యాంక్ కెనాల్ కాకుండా లెఫ్ట్ కెనాల్ కూడా విశాఖపట్నం ఇంకా అవసరమయితే విజయనగరానికి తీసుకువెళ్లి ఎక్కడా నీటి ఎద్దడి లేకుండా పూర్తిగా ఆదుకొని బాధ్యత తీసుకుంటాం.

(అధికార పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు)

అధ్యక్షా, ఈ రోజు ఇవన్నీ మనం గుర్తు పెట్టుకోవలసిన విషయాలు. ఒక 30లక్షల ఎకరాలు అదనంగా సాగులోనికి వస్తాయి. దానికి కూడా ఒక టార్గెట్ పెట్టుకున్నాం. 2015–16 సంవత్సరంలో  5లక్షల ఎకరాలు సాగుకి అదనంగా తీసుకురావడం, 2016–17 సంవత్సరంలో 7.50లక్షల ఎకరాలు సాగుకి అదనంగా తీసుకురావడం, 2017–18 సంవత్సరంలో  7 లక్షల

ఎకరాలు సాగుకి అదనంగా తీసుకురావడం, 2018-19లో 7.50 లక్షల ఎకరాలు సాగులోకి అదనంగా తీసుకురావడం, దగ్గర దగ్గర మొత్తంగా 30లక్షల ఎకరాలకు రాబోయే 5 సంవత్సరాలలో నీరు ఇవ్వడం తెలుగు దేశం పార్టీ సంకల్పం. దీనికోసం ప్రాధాన్యతలను నిర్ణయించుకున్నాం. ఈ ప్రాధాన్యతల ప్రకారం ఇవన్నీ తీసుకుంటామని మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఆ రోజు తెలుగుగంగ విషయానికి వస్తే 5టి.ఎం.సీ.ల నీరు తమిళనాడుకి ఇవ్వాలంటే, ఎన్.టి.రామారావు గారు అదీ మామూలుగా కాలువలలో కాదు, పైపులలో నీరు తీసుకుపోతే రాయలసీమకు ఉపయోగపడదు. అందుకని, ఓపెన్ కెనాల్‌లో తీసుకుపోవాలని ఆనాటి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంజీఆర్‌ని, మహారాష్ట్ర ముఖ్యమంత్రిని, కర్నాటక ముఖ్యమంత్రిని, కేంద్రంలో ఇందిరాగాంధీగారిని ఒప్పించి ఆ రోజు ఆ ప్రాజెక్టును సాధించిన ఘనత ఎన్.టి.రామారావు గారికే దక్కింది.

(అధికార పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు)

ఈ రాష్ట్రంలో నదుల అనుసంధానం చేస్తాం. ఇవన్నీ కూడా సముద్రంలోకి పోయే నీరు. కొంత లిఫ్ట్‌లు పెట్టుకొగలిగితే ఈ నీరు అవసరమైతే పెన్నా నదికి తీసుకువచ్చే అవకాశం ఉంది. సోమశిల మరియు కండలేరుకు, కృష్ణా డెల్టాకి తీసుకువచ్చే అవకాశం ఉంది. ఈ రోజు మీరు చెప్పినట్లు ఈ నీరు వేరే రాష్ట్రాలకు 80టిఎంసీలు ఇవ్వాల్సివచ్చినా చట్ట ప్రకారం మనం ఇచ్చినా కానీ అల్టిమేట్‌గా చాలా ఉపయోగపడుతుంది. నేను ఎక్కువ మాట్లాడాలని అనుకున్నాను కానీ, రాజకీయాల జోలికి వెళ్లడం లేదు. తెలుగుదేశం పార్టీ దృఢ సంకల్పంతో ఉన్నాం, ఎట్టి పరిస్థితులలోనూ నదుల అనుసంధానం చేస్తాం.

(అధికార పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు)

ఇంట్రా రివర్స్ లింకేజ్ చేస్తాం. నీరు-చెట్టు కార్యక్రమంలో పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు నీరు ఇచ్చే బాధ్యత తీసుకుంటాము. ఎవరు అడ్డం వచ్చినా సరే ఒక సంవత్సరం లోపల పూర్తి చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని, హంద్రీనీవా, గాలేరు-నగరి, తోటపల్లి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. అది మా దృఢ సంకల్పం. ఒక మంచి సంకల్పం కోసం ఎన్ని అడ్డంకులు వచ్చినా సరే, ఎవరి మాట లెక్కచేయకుండా చేస్తామని మరొకసారి తెలియచేస్తూ రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకొని నిండు మనస్సుతో ఆశీర్వదిస్తారని భావిస్తున్నాను. ఇదే సభలో మీరు ఏమి మాట్లాడారో ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలనీ ఈ వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులకు విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు)

శ్రీ వైఎస్. జగన్మోహన రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, గొప్ప టాలెంట్, ముఖ్యమంత్రిగారు ఒక గంట పది నిమిషాలు మాట్లాడారు. కళ్లు ఆర్పకుండా అబద్ధాలు ఆడగలిగాడు. గొప్ప టాలెంట్.

(అధికార పార్టీ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు)

అధ్యక్షా, మొదటి క్లారిఫికేషన్ ఈ టెండరు డాక్యుమెంట్‌లో (టెండరు డాక్యుమెంట్ కాపీలను చూపిస్తూ) 16.9శాతం మీరు బోనసు ఇస్తామని ఎక్కడైనా మెన్షన్ చేశారా అని అడిగితే చాలా క్లియర్‌గా చెప్పారు. రకరకాలుగా తిప్పుకుంటూ వచ్చారు. ఎక్కడా కూడా 16.9శాతం సంవత్సరంలో పూర్తి చేస్తే మేము బోనస్ ఇస్తామనే మాట ఎక్కడా మెన్షన్ చేయ్యలేదు. టెండరు వేసిన తరువాత వాళ్లు 21.9శాతం excess వేసిన తరువాత 5శాతం వరకు అంగీకరించి మిగిలిన 16.9శాతం బోనస్ క్రింద చూపించారు. అందులో ఆశ్చర్యం ఏమిటంటే టెండరు పిలిచింది ఒక సంవత్సరంలో పూర్తి చేయడానికి, అదే ఒక సంవత్సరంలో పని పూర్తయిపోయిన తరువాత 16.9శాతం బోనస్ ఇస్తామని చెప్పడం నిజంగా ఎక్కడా కూడా నేను ఇన్ని తెలివితేటలు చూడలేదు.

(అధికార పార్టీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

.....

అధ్యక్షా, ఫ్లడ్ గురించి చెప్పారు. నిజంగా వారు చెబుతున్నట్లు గోదావరి నదికి ఆరు నెళ్లకో, తొమ్మిది నెళ్లకొకసారి వరదలొచ్చి పొంగుతుందా అని పక్కనే వున్న మా అన్న జ్యోతుల నెహ్రుగారిని అడిగాను. ఆయన కట్టాలని నిర్ణయం తీసుకున్నాడు కాబట్టి ఎండా కాలంలో కూడా వరదలొస్తాయని చెప్పినా చెబుతాడని మా అన్న చెప్పాడు.

ఆల్‌మట్టి గురించి చెప్పారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ల గురించి చెప్పారు. నేను ఒకటే అడుగుతున్నాను. ఆల్‌మట్టి ప్రాజెక్టు ఇక్కడ చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, అక్కడ దేవేగౌడగారు ప్రధానమంత్రిగా వున్నప్పుడు, ఆయన కేబినెట్‌లో నలుగురు తెలుగుదేశం వాళ్లు మంత్రులుగా వుండగానే ఎఐడిపి ఫండ్స్ దాదాపు రూ.300 కోట్లు ఇచ్చారు. మామూలుగా కాంట్రవర్సియల్ ప్రాజెక్ట్స్‌కి ఎఐడిపి ఫండ్స్ ఇవ్వరు. కానీ 1997ని ఒకసారి గుర్తుకు తెచ్చుకొండి. ఎఐడిపి ఫండ్స్ దిల్లీ నుండి తీసుకుపోయి ఆల్‌మట్టికి డైవర్ట్ చేసి ఆల్‌మట్టి ప్రాజెక్టు కట్టారు. మీకు తెలియకపోతే తెలుసుకోండి. మీ హయాంలోనే ఆ ప్రాజెక్టు పూర్తయిందన్న వాస్తవం మీరు గ్రహించండి. 2004లో బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ఏర్పాటయ్యే

నాటికే ఆ ప్రాజెక్టు పూర్తయ్యిందన్న విషయం, అందుకే వాళ్లకు నికర జలాలు కేటాయించారన్న విషయం కూడా మీరు గుర్తు పెట్టుకోండి.

నికర జలాల కేటాయింపు గురించి మాట్లాడారు. బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ఆ రోజున 2004లో తెలుగు గంగ ప్రాజెక్టు ఆపరేషన్‌లో వుంది కాబట్టే నికర జలాలు కేటాయించడం జరిగింది. అదే 2004దాకా తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబు నాయుడు గారు గాలేరు-నగరి, హంద్రీనీవా- సుజల స్రవంతి, వెలిగొండ ప్రాజెక్టులను గనుక పూర్తి చేసివున్నట్లయితే........ పూర్తి చేయడం మాట దేవుడెరుగు. కనీసం పావలా భాగమన్నా పూర్తి చేసివున్నట్లయితే ఆ ప్రాజెక్టులకు కూడా కనీస నికర జలాల కేటాయింపు జరిగుండేది.

అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారు రాసిన లెటర్ గురించి చెప్పారు. 2004లో బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ఫార్మ్ అయినప్పుడు ఆ ట్రైబ్యునల్ ద్వారా ఈ ప్రాజెక్టులను ఆపాలని 1997లో మీరు అధికారంలో వున్నప్పుడు కర్నాటక గవర్నమెంట్ సుప్రీమ్‌కోర్టులో ఓఎస్ వన్ కేసు వేస్తే, ఆ కేసుమీద మీరు రిప్లై ఇస్తే ఓఎస్ వన్, ఓఎస్‌టు కలిపి రెండింటి మీద 2000 సంవత్సరంలోనే సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంటు వచ్చింది. ఆ జడ్జిమెంటును కోట్ చేస్తూ కర్నాటక ప్రభుత్వం వారు ప్రాజెక్టులను ఆపమంటూ 2004లో ఆ ట్రైబ్యునల్ ముందు వాదన చేసినప్పుడు రాజశేఖర రెడ్డి గారు ఇచ్చిన లెటర్ ఏదో విచిత్రమైనది కాదు.

అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారిచ్చిన లెటర్ ఇటీజ్ వోన్లీ ఎ కోట్ బచావత్ ట్రిబ్యునల్ అవార్డ్. Clause 5(c) లో ఏదైతే కోట్ చేయబడిందో ఎగ్జాక్ట్‌గా ఇదీ Clause 5(c) అని లెటర్ రూపంలో ఇచ్చారు. బ్రిజేశ్‌కుమార్ బచావత్ ట్రైబ్యునల్ అవార్డ్ Clause 5(c) లో ఏం చెప్పిందో చదువుతాను కావాలంటే ఆ లెటర్‌తో కంపేర్‌చేసి చూసుకోండి... చదువుతాను వినండి. మీరు గుర్తు పెట్టుకోవలసిందేమిటంటే బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ తీర్పుల గురించి నేనేదో గుర్తు చేస్తేనే వాళ్లకు తెలుస్తుందని, నేనేదో చెబితేనే వాళ్లకు తెలుస్తుందని దయచేసి అనుకోకండి. వాళ్లందరికీ మీకన్నా, నాకన్నా ఎక్కువ తెలివితేటలున్నాయి. ఏదైతే రాజశేఖరరెడ్డిగారు లెటర్ ఇచ్చారని మీరు చెబుతున్నారో బచావత్ ట్రైబ్యునల్ అవార్డ్ Clause 5(c) చదువుతాను వినండి. The State of Andhra Pradesh will be at liberty to use in any water year the remaining water that may be flowing in the River Krishna. But., thereby, it shall not acquire any right what so ever to use in any water year nor be deemed to have been allocated in any water year, water of the river Krishna in excess of the quantities specified hereunder..........

స్పెసిఫైడ్ హియరండర్ అంటే ఏంటో తెలుసా అధ్యక్షా, స్కీమ్ ఎ ప్రకారం 2060 టిఎమ్‌సి. ఈ 2060 టిఎమ్‌సిలో బచావత్ ట్రైబ్యునల్ అవార్డు ప్రకారం మన వాటాగా 800 టిఎమ్‌సీల పైచిలుకు, కర్నాటకకు 700 టిఎమ్‌సిల పైచిలుకు, మహారాష్ట్రకు 500 టిఎమ్‌సిల

పైచిలుకు. ఇది రాజశేఖరరెడ్డిగారు, జగన్మోహన్ రెడ్డి చెప్పింది కాదు. బచావత్ ట్రిబ్యునల్ అవార్డు చెప్పింది. ఎగ్జాక్ట్‌గా రాజశేఖరరెడ్డిగారు ఇదే లెటర్ రూపంలో ఇచ్చారు. ఇంకా ఆశ్చర్యమేమంటే కర్నాటక రాష్ట్రం 1997లో కేసు ఫైల్ చేస్తే మీరు సుప్రీమ్‌కోర్టుకు పోయినప్పుడు మీ వాదనలో మీరు చెప్పింది ఇదే. ఇదే చదువుతాను వినండి... It has been further averred that in view of Clause 5 C of the final order which has been notified in the Official Gazette. The State of Andhra Pradesh is entitled to use any water which may be flowing in to the River Krishna. మీరు కూడా ఇదే చెప్పారు. చదవండి కావాలంటే. అదేరకంగా 2000 సంవత్సరంలో సుప్రీమ్‌కోర్టు ఒక జడ్జిమెంటు ఇచ్చింది. అంతకుముందు కర్నాటక వాళ్లు ఓఎస్ వన్ వేస్తే దానిపై మీరు రిప్లై ఇచ్చిన తరువాత సుప్రీమ్‌కోర్టు ఆ జడ్జిమెంట్ ఇచ్చింది. ఆ జడ్జిమెంట్ కాపీ గురించి నేను ఇంతకుముందే చదివాను. ఒకే *** వందసార్లు చెబితే అదే నిజమవుతుందన్న ధోరణిలో ముఖ్యమంత్రిగారు మళ్లీ మళ్లీ అదే చెబుతున్నారు. సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంట్ చదువుతున్నాను వినండి. (అధికార పక్షం వైపు నుంచి అభ్యంతరాలు )

గంటా పది నిమిషాలు చంద్రబాబునాయుడుగారు మాట్లాడారు. జడ్జిమెంట్ చదువుతాను వినండి...

అధ్యక్షా, 2000 సంవత్సరంలో వచ్చిన సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంట్.....It is true that while granting such liberty, the Tribunal, Bachawat Award has not indicated as to the manner of its user but the same must be read in to the movement. The other part of the order is read namely such user will neither confer a right nor can be deemed to have been allocated in favour of the said lowest riparian state. This being the nature of direction of the Tribunal, it is appropriate for the Central Government to exercise the discretion while granting any scheme or project of the lowest riparian state and bearing in mind what is really meant by the liberty granted so that the lowest riparian state should not be allowed to proceed ahead with large scale water projects for utilization of the surplus water in excess of the allotted quantity over which the state has no right. అంటే బచావత్ ట్రిబ్యునల్ ఏదైతే 2060 టిఎమ్‌సీలను మనకు, కర్నాటకకు, మహారాష్ట్రకు కేటాయించారో వాటికన్నా ఎక్కువ వుపయోగించుకునే విధంగా ప్రాజెక్టులు కట్టడానికి వీలు లేదని సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంటులో చెప్పింది. 2004లో కర్నాటక ప్రభుత్వం ఇదే జడ్జిమెంటును తీసుకుపోయి బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు ఆ ప్రాజెక్టులను ఆపమని చెబితే అప్పుడు ఆ దివంగత నేత మీరు ఏదైతే లెటర్ రాశారని అంటున్నారో బచావత్ ట్రిబ్యునల్ అవార్డులోని Clause 5(c) లో పేర్కొన్న దానిని ఒక లెటర్ రూపంలో ఇచ్చారు.

*** Expunged as ordered by the Chair

MR. SPEAKER: Yes, is it over?

Y.S.Jagan Mohan Reddy(Pulivendula): I will not take much time. I would take five minutes at best. అధ్యక్షా, అదేరకంగా చంద్రబాబునాయుడుగారు ప్రాజెక్టుల పేర్లూ, రిజర్వాయర్ల పేర్లూ చెప్పారు. మంచిదే అధ్యక్షా. ఆ రకంగానైనా ఆయనకు ప్రాజెక్టుల పేర్లూ, ఆ ప్రాజెక్టులెక్కడున్నాయో తెలుసు. రిజర్వాయర్ల కెపాసిటీలూ తెలుసు. మరీ సంతోషం. చంద్రబాబునాయుడుగారు ప్రాజెక్టుల గురించి మాట్లాడారు. ఇదే చంద్రబాబునాయుడుగారు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఏయే ప్రాజెక్టుకు ఎంతెంత కేటాయింపులు చేశారో నేను ఒకసారి చదువుతాను.. అధ్యక్షా, పులిచింతల ప్రాజెక్టుకు తొమ్మిది సంవత్సరాల కాలంలో రూ. 24 కోట్లు ఖర్చు చేస్తే అదే పులిచింతల ప్రాజెక్టు ఇవాళ గట్టిగా నిలబడింది.

(మైకు ఆగిపోయింది.)

…

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్‌రెడ్డిగారూ............

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

Jagan Mohan Reddy garu, please listen. The issue is pertaining to Pattiseema and Polavaram.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

దానిమీద క్లారిఫికేషన్ అడగండి.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి తిరిగి అంతరాయం)

మీరు 344వ నిబంధనపై ప్రస్తుత అంశం గురించి మాట్లాడండి. వివరణలు అడగండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి: అధ్యక్షా, పులిచింతల ప్రాజెక్టుకు......

మిస్టర్ స్పీకర్: మరలా అదే మాట్లాడతారు. కేవలం కేటాయింపుల గురించి మాట్లాడండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి: అధ్యక్షా, ఎక్కువ సమయం తీసుకోను. పులిచింతల ప్రాజెక్టుకు సంబంధించి తొమ్మిది సంవత్సరాలలో..............

MR.SPEAKER: Please Jagan garu,

(వైఎస్సార్‌సీపీ ఉపనేత శ్రీ జ్యోతుల నెహ్రూ పోడియం వద్దకు వచ్చి అంతరాయం కలిగించసాగారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, పులిచింతల ప్రాజెక్టుకు చంద్రబాబునాయుడుగారు రూ.24 కోట్లు ఖర్చు చేస్తే దివంగత నేత, ఆ తరవాత ప్రభుత్వాలు...........

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం)ః అధ్యక్షా, తెలిసినవారికి చెప్పవచ్చు, తెలియనివారికి చెప్పవచ్చు. తెలిసీ తెలియకుండా జగన్మోహన్‌రెడ్డిగారు మాట్లాడుతున్నారు. ఆల్మట్టి ఎత్తు గత ప్రభుత్వాల నిర్వాకంవల్ల 524.2మీ.కు పెరిగింది. చంద్రబాబునాయుడుగారు 519మీ.కు తగ్గించేందుకు అప్పుడు నలుగైదుగురు ముఖ్యమంత్రులతో వత్తిడి చేయించారు. కానీ గత ప్రభుత్వాలు బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ ముందు సరైన వాదనలు వినిపించకుండా ఆల్మట్టి ఎత్తును 524.24 మీ.లకు పెంచేందుకు దోహదపడ్డారు. దానివలన ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు 16 నుంచి 17 అడుగులు పెరుగుతోంది.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

రాబోయే రోజుల్లో కృష్ణా డెల్టా గానీ, నాగార్జునసాగర్ ఆయకట్టు గానీ, రాయలసీమ ప్రాజెక్టులకు చాలా ఇబ్బంది కలుగుతుంది.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

తప్పకుండా పోలవరం ప్రాజెక్టును, పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని, తోటపల్లి ప్రాజెక్టును పూర్తి చేస్తాం. కరవుపీడిత ప్రాంతమైన రాయలసీమకు నీరిస్తామని తెలియజేస్తున్నాను. వంశధార, నాగావళి పెండింగ్ ప్రాజెక్టులను కూడా పూర్తిచేస్తామని తెలియజేస్తున్నాను. జగన్మోహన్‌రెడ్డిగారు సబ్జెక్ట్ తెలుసుకోవాలి. తెలియకపోతే తెలియజెప్పించుకోవాలి. ఈ ప్రాజెక్టులపై వారికి స్పష్టమైన అవగాహన లేక సబ్జెక్ట్ తెలియక కేవలం సత్యదూరమైన మాటలు మాట్లాడుతూ పట్టిసీమ, పోలవరం ప్రాజెక్టులకు అడ్డం పడుతున్నారు. ఎట్టి పరిస్థితులలోనూ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం.

MR. SPEAKER **:** I have an announcement to make.

**ANNOUNCEMENT**

I am to announce to the House that I have received the following communication from Sri ESL Narasimhan, Governor of Andhra Pradesh, dated 16.03.2015.

“ Respected Dr. Kodela Siva Prasada Rao garu, please refer to your G.O. letter dated 11.03.2015. I acknowledge the receipt of the Motion of Thanks by the Andhra Pradesh Legislative Assembly, With regards, yours sincerely, ESL Narasimhan.

The House is adjourned to meet tomorrow at 9.00 A.M.

**(Then the House adjourned at 2.53 P.M. to meet again at 9.00 A.M. on Thursday, the 19th March, 2015)**